RNI.No.TELTEL/2000/00272

**ASHISH MEDIA SERVICES (AMS)**
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :88 || హైదరాబాద్ || గురువారం, మే 02, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



## మాలో తెలంగాణ పౌరుషం ఉంది

**మోదీ హయాంలో దళితులు, బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదు**

**ఈ దేశాన్ని అదానీ, అంబానీ, కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నారు**

**కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. బీసీ జనగణన చేసి, వారికి న్యాయం చేస్తామని చెప్పారు**

### పోలీసు నోటీసులకు సీఎం రేవంత్ రిప్లై

- "కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఫేక్ వీడియో షేర్ చేయడానికి నాకు సంబంధం లేదు
- ఐఎన్‌సి తెలంగాణ ట్విటర్ ఖాతాకి నేను ఓనర్ కాదు
- ఆ ఖాతాను నేను నిర్వహించడం లేదు
- నేను కేవలం రెండు ట్విటర్ ఖాతాలను (సీఎంఓ తెలంగాణా, నా వ్యక్తిగత ఖాతా) మాత్రమే వినియోగిస్తున్నాను

**జగిత్యాల:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ దేశాన్ని అదానీ, అంబానీ, కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నారని ఆరోపించారు సీఎం రేవంత్ రెడ్డి. మోదీ హయాంలో దళితులు, బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. బీసీ జనగణన చేసి, వారికి న్యాయం చేస్తామని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. అందుకే 400 సీట్లు కావాలని బీజేపీ అడుగుతోందని దుయ్యబట్టారు. ల కోరుట్లలో కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. బీజేపీని ప్రశ్నిస్తే మోదీ, అమిత్ షా తనపై కేసు పెట్టారన్నారు. ఢిల్లీ పోలీసులను ఉపయోగించి మనల్ని భయపెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. కేసులకు రేవంత్ రెడ్డి భయపడడని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటే రిజర్వేషన్లను రుద్దు చేయడమేనా అని ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లు ఇవ్వరు, నిధులు ఇవ్వని వారు నేడు ఓట్లు ఎలా అడుగుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కార్మికుల త్యాగాలు, పోరాటాల వలనే తెలంగాణ ఏర్పడింది. పార్లమెంటు ఎన్నికలు ప్రత్యేక పరిస్థితులలో జరుగుతున్నాయి. రాజ్యాంగంలో రిజర్వేషన్‌లు ఎత్తేసే కుట్ర జరుగుతుంది. 400 సీట్లు గెలిచి అదానీ, అంబానీలకు దోచిపెట్టాలని చూస్తున్నారు. కుల గణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేశాం. నేను బిజెపి ని ప్రశ్నిస్తే ఢిల్లీలో కేసు పెట్టారు. పదేళ్లు కేసీఆర్ భయపెట్టాలని చూశాడు. కేసులు




## నిప్పుల వాన!

- మేలో సాధారణం కంటే ఎక్కువగానే ఉష్ణోగ్రతలు
- భానుడి చండ్ర నిప్పులకు సైతం బద్దలవుతున్నా గత రికార్డులు
- 1921 తర్వాత అంటే 103 ఏళ్ల తర్వాత ఏప్రిల్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు (44 డిగ్రీలు) నమోదు
- మే నెలలోనూ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగానే నమోదయ్యే అవకాశం
- గతంలో ఎన్నడూ లేనివిధంగా వేడిగాలులతో పాటు ఉష్ణోగ్రతలు

**FormatC-1**

*(for candidate to publish in News papers, TV)*

Declaration about criminal cases

*(As per the judgment dated 25[1]h September, 2018,of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (PublicInterest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and address of candidate: **BUYYAKHARI RAVINDER, H. NO: 8-121/4 VENKATESWARA COLONY, KESHAMPET, FAROOQNAGAR Mdl, RANGAREDDY DIST, TELANGANA - 509408**

Nameof political party: **SOCIAL JUSTICE PARTY OF INDIA**
*(Independent candidates should write "Independent" here)*

Name of Election: **HOUSE OF PEOPLE - 2024**

*Name of Constituency: **11- MAHABUBNAGAR**

**BUYYAKHARI RAVINDER** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)**Pending criminalcases

| SI.No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s)of/1.ctsconcerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | RANGAREDDY | 8145/2022 1/2/2021 | pending | Ipc 376, 420, 493, 3(1)(w) (ii), 3 (2)(v) sc st POA 2015 |
| | | | | |
| | | | | |

**(B)**Detailsaboutcasesofconvictionforcriminaloffences

| SI.no. | NameofCourt& date(s) of order(s) | Descriptionof.offence(s)& punishment imposed | **Maximum Punishment Imposed** |
|---|---|---|---|
| N A | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| | | | |
| | | | |

*In thecaseof election toCouncil ofStatesorelection to Legislative Councilby MLAs,mention the election concernedin place of name of constituency.



### కార్మికులకు కనీస వేతనం రూ.400

- బీజేపీ 400 సీట్లకు ధీటుగా కాంగ్రెస్ జాతీయ కనీస వేతనం రూ.400
- రోజుకు రూ.400 చొప్పున జాతీయ కనీస వేతనం కల్పించడం తమ వాగ్దానం
- 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయ్ పాత్ర (మేనిఫెస్టో) కార్మికులకు కచ్చితమైన హామీలను ఇచ్చింది
- అంబేడ్కర్ రాజ్యాంగాన్ని మారుస్తామని 1950 నుంచి ఆర్ఎస్ఎస్ చెబుతూనే ఉంది
- అసంఘటిత రంగ కార్మికులకు జీవిత బీమా, ప్రమాద బీమా కల్పిస్తాం
- కార్మికులకు రోజుకు రూ.400 చొప్పున జాతీయ కనీస వేతనాన్ని అమలు చేస్తుందని భరోసా

## కేసీఆర్‌కు ఈసీ షాక్

- 48 గంటల పాటు ఆయన ప్రచారంపై నిషేధం విధించింది
- ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర విమర్శలు
- ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు
- కాంగ్రెస్ నేతలపై అనుచిత వ్యాఖ్యల మీద ఈసీ సీరియస్
- బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం



**హైదరాబాద్**

పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన ప్రచారంపై నిషేధం విధించింది. 48 గంటల పాటు ఆయన ప్రచారంపై నిషేధం విధించింది. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ విమర్శలపై కొందరు ఈసీని ఆశ్రయించగా.. ఎన్నికల సంఘం తీవ్ర నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంల పాటు నిషేధం విధించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన ప్రచారంపై నిషేధం విధించినట్లు ఈసీ పేర్కొంది. కొన్నిరోజుల క్రితం ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ఈసీ సీరియస్ అయింది. దీంతో ఈ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత.. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలని భావిస్తున్న గులాబీ దళపతి కేసీఆర్.. తన వాగ్ధాటితో గాఢతను పెంచారు. ప్రత్యర్థులపై తనదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 5వ తేదీన సిరిసిల్లలో ప్రచారంలో పాల్గొన్న కేసీఆర్.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఆ పార్టీ నేతలనుద్దేశించి

**FormatC-2**

*(For political party to publish inwebsite, news papers, TV)*

Declaration about criminal antecedents of candidates setup by the party

*(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name of Political Party: **SOCIAL JUSTICE PARTY OF INDIA**

*Name of Election: **HOUSE OF PEOPLE - 2024**

Name of State/UT: **TELANGANA**

| **1.** | **2** | **3** | **4** | | 5. | | |
|---|---|---|---|---|---|---|---|
| SI. No. | Name of constituency | Nameof candidate | **(A)**Pending criminal cases | | **(8)** Details about cases of conviction for criminal offences | | |
| | | | Name Of Court, case No.& status Of the case(s) | Sections The Acts concerned Brief Description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | **Maximum Punishment Imposed.** |
| 1 | **11-MAHABUBNAGAR** | **BUYYAKHARI RAVINDER** | RANGAREDDY 8145/2022 1/2/2021 | Ipc 376, 420, 493, 3(1)(w) (ii), 3 (2)(v) sc st POA 2015 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | 14-BHONGIR | TARIGOPPULA MAHENDER | RANGAREDDY FIR 42/2024 | Family case | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In thecaseof election toCouncil of Statesorelection to Legislative Council by MLAs,mention the election concerned in place of name of constituency.

## రైతుబంధు సొమ్ము వెనక్కి

**రైతులకు వేసిన డబ్బు మళ్లీ సర్కార్ ఖాతాలోకే**

**రాష్ట్రవ్యాప్తంగా రైతుల గగ్గోలు**

**బ్యాంకు వివరాలు సరిగా లేకపోవడమే కారణం**

**సమాచారం తెలిసినా పట్టించుకోని యంత్రాంగం**



**హైదరాబాద్**

అధికార యంత్రాంగ నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది. రైతుబంధు సొమ్ము సక్రమంగా రైతుల ఖాతాల్లో వేయకపోవడంతో అవి తిరిగి ప్రభుత్వ ఖాతాల్లోకే వచ్చిపడుతున్నాయి. ఇటీవల యాసంగి సీజన్‌కు సంబంధించి వేసిన రైతుబంధు సొమ్ము వేలాదిమంది రైతులకు వెళ్లకుండానే వెనక్కి రావడంపై వారు భగ్గుమంటున్నారు. వ్యవసాయశాఖ లెక్కల ప్రకారమే 19 వేల మంది రైతుల ఖాతాల్లోకి వెళ్లాల్సిన రైతుబంధు సొమ్ము బ్యాంకుల వరకు వెళ్లి తిరిగి వెనక్కి వచ్చింది. అనేకమంది రైతులకు ఇంకా



### మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించబోమని ప్రకటించండి

- ప్రధాని నరేంద్ర మోదీ సవాల్
- ఆ పార్టీ యువరాజు కానీ ప్రకటించే సాహసం చేస్తారా అని తాను సవాల్ చేస్తున్నా..
- బీజేపీ ఉన్నంతకాలం రిజర్వేషన్లను కాపాడతాం
- గుజరాతీలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ విద్వేషం విరజిమ్ముతోంది
- మోదీ, ఓబీసీలను కాంగ్రెస్ అవమానిస్తోంది
- తమకు పార్లమెంట్‌లో ఇప్పటికే 360 స్థానాలు ఉన్నాయన్న విషయం మరువరాదు

# సంపాదకీయం

## గాజాకు మద్దతుగా విద్యార్థుల నిరసన!

గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు వ్యతిరేకంగా అనేక చోట్ల ముఖ్యంగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో వెల్లడైన విద్యార్థుల నిరసన ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. దాని ప్రభావం ఇతర దేశాల మీద కూడా పడుతుండటంతో మొగ్గలోనే తుంచి వేయాలన్నట్లుగా అణచి వేసేందుకు దమనకాండ జరుపుతున్నారు. జనాన్ని తప్పుదారి పట్టించేందుకు వక్రీకరణలతో ప్రచారం చేస్తున్నారు.విద్యార్థులు, వారికి మద్దతు ఇస్తున్న అకడమీషియన్లు ముందుకు తెస్తున్న డిమాండ్లేమిటి? మొత్తంగా చూసినపుడు గాజా మీద ఇజ్రాయిల్ మారణకాండను తక్షణమే నిలిపివేయాలన్నది ప్రాథమిక అంశం. ఇజ్రాయిల్‌తో సంబంధం ఉన్న లేదా ప్రస్తుత దాడులతో లబ్ధి పొందుతున్న ఆయుధ సంస్థలలో వున్న వందల కోట్ల డాలర్ల పెట్టుబడులను విశ్వవిద్యాలయాలు ఉపసంహరించాలి. ఇజ్రాయిల్‌తో ఉన్న అకడమిక్ సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలి. గాజాలో దాడుల నిలిపివేతతో సహా మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమాలకు విశ్వవిద్యాలయాలు మద్దతు ఇవ్వాలి. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న విద్యార్థులపై దమనకాండ నిలిపివేయాలి.విద్యార్థుల ఆందోళన ఒక్క అమెరికాకే పరిమితం కాలేదు. ఐరోపాకూ విస్తరించాయి. లండన్ విశ్వవిద్యాలయ కాలేజీ విద్యార్థులు ప్రదర్శన చేశారు. గాజా మారణకాండ నిలిపివేయాలని, ఇజ్రాయిల్ నేరాలకు నిధులు ఇవ్వరాదంటూ బ్రిటన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్రెంచి రాజధాని పారిస్‌లోని ప్రఖ్యాత పో యూనివర్సిటీలో పాలస్తీనా అనుకూల విద్యార్థుల ప్రదర్శనకు పోటీగా ఇజ్రాయిల్ అనుకూలురు రావటంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. పాలస్తీనా అనుకూలురు క్యాంపస్‌లోని భవనాన్ని ఆక్రమించి జెండాలను ఎగురవేశారు. విశ్వవిద్యాలయ పాలకవర్గం ఇజ్రాయిల్ దుశ్చర్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. అన్ని విశ్వవిద్యాలయాలకూ ఆందోళన విస్తరించనున్నదని చెప్పారు. టర్కీ, ఆస్ట్రేలియాలో కూడా నిరసన వెల్లడైంది. కెనడాలోని మాంట్రియల్, కాంకోర్డియా విశ్వవిద్యాలయాల విద్యార్థులు కూడా ఆందోళనకు దిగారు. పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతూ మెక్‌గిల్ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు 5,964 (మొత్తంలో 80 శాతం) మంది ఆమోదించిన విధానాన్ని విశ్వవిద్యాలయం గౌరవించాలని డిమాండ్ చేస్తూ ధర్నా ప్రారంభించారు. ఇజ్రాయిల్ కంపెనీలలో ఉన్న పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని, సంబంధాలను తెంచుకోవాలనేది కూడా ఆమోదించిన విధానంలో ఉందని వారు గుర్తు చేశారు. విద్యార్థుల అభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్‌పై విచారణ ముగిసేవరకు పాలస్తీనాకు అనుకూలంగా ఎలాంటి వివాదాస్పద విధానాన్ని ఆమోదించకూడదని విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాన్ని క్విబెక్ ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీన్ని అవకాశంగా తీసుకొని విశ్వవిద్యాలయం విద్యార్థులను బెదిరిస్తున్నది. ఇజ్రాయిల్‌కు యుద్ధ విమానాలను సరఫరా చేసిన లాక్‌హీడ్ మార్టిన్, సాఫ్రాన్ అనే ఒక ఫ్రెంచి కంపెనీలో రెండు కోట్ల డాలర్లకు పైగా ఉన్న మెక్ గిల్ విశ్వవిద్యాలయ పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. ఓటింగ్‌ను గౌరవించేంత వరకు ధర్నా కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. లండన్‌లో వివిధ తరగతులకు చెందిన వారు రెండు లక్షల మంది ప్రదర్శన చేశారు. పాలస్తీనాకు సంఘీభావంగా జరుగుతున్నవాటిలో ఇది పన్నెండవది.అమెరికా విశ్వవిద్యాలయాల్లో యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్నదని ఆరోపించిన అధికార యంత్రాంగం ఆ సాకుతో విద్యార్థులను అణచేందుకు పూనుకుంది. పలు చోట్ల వందలాది మందిని అరెస్టు చేసింది. అనుమతి లేకుండా ప్రాంగణాలలో ప్రవేశించారంటూ తప్పుడు కేసులు బనాయించారు. గుడారాలను తొలగించి ధ్వంసం చేశారు. ఈ చర్యలకు నిరసనగా బోస్టన్ తదితర చోట్ల అనేక మంది విద్యార్థులకు మద్దతుగా నినాదాలు చేశారు. తమ కాలేజీతో సంబంధం లేని వారు విద్యార్థుల్లో చొరబడి యూదు వ్యతిరేకతను రెచ్చగొట్టారని, యూదులను చంపాలని ప్రేరేపించారని దీన్ని సహించేది లేదంటూ కాలేజీ యాజమాన్యం ప్రకటన చేసింది. అలాంటిదేమీ లేదని విద్యార్థులు ఖండించారు. ఇజ్రాయిల్ అనుకూల ప్రదర్శకులే రెచ్చగొడుతూ మాట్లాడారని పేర్కొన్నారు. మసాచుసెట్స్ సాంకేతిక సంస్థ కూడా అలాంటి ఆరోపణలే చేసింది. తొలుత కొలంబియా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిరసన ప్రారంభించారు. తరువాత దేశమంతటా వ్యాపించింది. దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పట్టాల ప్రదాన కార్యక్రమాన్ని అడ్డుకుంది. సినీదర్శకుడు జాన్ ఎం చు ప్రధాన వక్తగా చేయాల్సిన ప్రసంగాన్ని రద్దు చేశారు. పాలస్తీనియన్లకు బహిరంగంగా మద్దతు తెలపటమే అతను చేసిన తప్పిదం.ఇజ్రాయిల్ దురాగతాలకు వ్యతిరేకత వెల్లడిస్తున్న విద్యార్థుల నిరసనలను అణచివేస్తున్న తీరు అమెరికా చెప్పే మానవ హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య కబుర్ల వంచను వెల్లడిస్తున్నది. విద్యార్థుల మీదనే కాదు. కొన్ని చోట్ల రోడ్ల మీద ఉన్న ఇతర పౌరులను కూడా అమెరికా పోలీసులు వదల్లేదు. అట్లాంటా ఎమోరీ విశ్వవిద్యాలయంలో టాసర్ (విద్యుత్) తుపాకులు, భాష్ప వాయు ప్రయోగం కూడా చేశారు. కొన్ని చోట్ల రబ్బరు బుల్లెట్లను కాల్చారు, అశ్విక దళాన్ని మోహరించారు. మరికొన్ని చోట్ల విద్యా సంస్థల పరిసర భవనాలపై తుపాకులతో కాపాలా ఉన్న భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. పలు చోట్ల మిలిటరీ దుస్తులతో ఉన్న దళాల కవాతు జరిపి భయపెట్టాలని చూశారు. టెక్సాస్ విశ్వవిద్యాలయాన్ని పోలీసులు అదుపులోకి తీసుకోవటంతో తాము తరగతులను నిర్వహించేది లేదని, ఇతర విద్యా సంబంధ పని కూడా చేసేది లేదని అక్కడి సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవైపు ఎన్నికలు, మరోవైపు ఇజ్రాయిల్‌కు మద్దతుగా మరింతగా ముందుకెళితే నిరసనలు హింసాత్మకంగా మారితే తన పరిస్థితి ఏమిటన్న ఆందోళనలో జో బైడెన్ ఉన్నట్లుగా చెబుతున్నారు. న్యూయార్క్ విశ్వవిద్యాలయ గౌల్డ్ ప్లాజా భవనాన్ని ఆక్రమించి ధర్నాకు దిగిన వారు ఖాళీ చేయకపోతే శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అధికారులు చేసిన బెదిరింపులను ఖాతరు చేయలేదు. ఇలా అనేక చోట్ల జరిగింది. గాజా పౌరులు ఎదుర్కొంటున్న ముప్పు కంటే తామెదుర్కొంటున్నది చాలా స్వల్పమని విద్యార్థులు బదులు చెబుతున్నారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా వెయ్యి మంది బోధనా సిబ్బంది విశ్వవిద్యాలయ అధ్యక్షుడికి ఒక లేఖ రాశారు. సమాజంలో ఆర్థిక పరమైన అంశాలతో జరిగే ఆందోళనలకు విద్యార్థులు మినహాయింపు కాదు. గత కొద్ది రోజులుగా అమెరికా, ఐరోపాల్లో జరుగుతున్న ఆందోళనల వెనుక ఆర్థిక డిమాండ్లు లేవు. గాజాలో మారణకాండ సాగిస్తున్న యూదు దురహంకార ఇజ్రాయిల్, దానికి సంపూర్ణ వత్తాసు పలుకుతున్న తమ పాలక వర్గాలకు వ్యతిరేకంగా చైతన్యయుతంగా సాగిస్తున్న ఉద్యమం ఇది. గతంలో వియత్నాంలో అమెరికా సాగించిన దురాక్రమణ మీద పెద్ద ఎత్తున విద్యార్థులు వెల్లడించిన తరువాత ఒక అంతర్జాతీయ సమస్య మీద మరోసారి ఈ పరిణామం సంభవించింది. ఇది కేవలం ఇజ్రాయిల్ తీరునే కాదు దానికి మద్దతుగా ఉన్న అమెరికా మధ్యప్రాచ్య వైఖరిని కూడా వ్యతిరేకించటమే.

# పత్రికా స్వేచ్ఛయే ప్రగతికి సోపానం..!



ప్రపంచవ్యాప్తంగా ఐరాస సారథ్యంలో ప్రతి ఏటా 03 మే రోజున 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం' నిర్వహించుట ఆనవాతీగా వస్తున్నది. 1991లో యునెస్కో నిర్వహించిన పత్రికా స్వేచ్ఛ సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం ఐరాస జనరల్ అసెంబ్లీ 1993లో 03 మే రోజున ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం జరుపుకోవాలని నిర్ణయించారు. 30వ దినోత్సవాన్ని సభ్యదేశాల 03 మే 2023న ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం-2024 నినాదంగా 'పర్యావరణ పరిరక్షణ పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛ ప్రాధాన్యం' అనే అంశాన్ని తీసుకున్నారు. పత్రికలు ప్రజా గొంతుకలుగా ఎనలేని సేవలను అందిస్తున్నాయి.

ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధి:

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రభుత్వ పథకాల విశ్లేషణలు/విమర్శలు, అనుకూల ప్రతికూలతలు, అవినీతిపరుల/ స్కామ్ బండారాల్ని బయట పెట్టడం, మానవ హక్కుల పరిరక్షణ సేవలు, విజ్ఞాన/వినోద/క్రీడ/రాజకీయ సమాచార వితరణలు, ప్రజా సమస్యలకు గళం కలపడం లాంటి అంశాల్లో పత్రికలు అద్వితీయ సేవలు అనుదినం అందిస్తున్నాయి. కరోనా పలు వేవ్‌ల విజృంభన అకాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడంతో జీవన చక్రం సజావుగా సాగేలా చూడడం, ప్రజలకు నిరంతరం అత్యవసర సేవలను అందించడం లాంటి సేవలను పత్రికలు బాధ్యతగా అందించడం చూసాం.

విలేకరుల విధి నిర్వహణ ప్రాణాంతకంగా మారుతోందా%!

పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన మౌలిక సూత్రాలు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ చర్యలు, పత్రికల స్వతంత్రతను కాపాడటం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన జర్నలిస్టులకు నివాళులు అర్పించడం లాంటి చర్యలను ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం వేదికలను వాడుకుంటారు. 'కరోనా-పాండెమిక్' సంక్షోభంలో 'ఇన్ఫో-డెమిక్' తరహాలో పత్రికలు ప్రజలను చైతన్య పరచడం, కరోనా క్రమశిక్షణలను వివరించడం చూసాం. నేటి కొన్ని పత్రికలు తమ తమ స్వంత ఎజెండాలు/అనుబంధాలతో ప్రజలకు నమ్మదగిన సమాచారాన్ని అందించడంలో విఫలం అవుతున్నాయనే విమర్శలను మూట కట్టుకుంటున్నాయి. జర్నలిస్టుల విధి నిర్వహణ పలు సందర్భాల్లో ప్రమాదకరంగా, ప్రాణాంతకంగా కూడా మారిన ఉదాహరణలు ఎన్నో చూశాం. ప్రపంచవ్యాప్తంగా అధిక దేశాల్లో పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లుతున్నట్లు తేలింది.

పత్రికల గొంతు నొక్కడం ప్రజాస్వామ్యానికే విరుద్ధం:

ప్రస్తుత ప్రభుత్వాలు పత్రికా వ్యతిరేక విధానాలతో కొందరిని జాతి-వ్యతిరేక జర్నలిస్టులుగా ముద్ర వేసి బెదిరింపులు, పత్రికల గొంతులను నొక్కడం, పత్రికారంగంపై ఆదిపత్య ధోరిణి పెరిగాయనే వార్తలు వింటున్నాం. ప్రభుత్వ ధోరిణిని విమర్శించే పత్రికా యాజమాన్యాలు, విలేకరులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టుల విధులకు ఆటంకంగా నిలుస్తూ, ప్రభుత్వంపై విమర్శనాత్మక వ్యాసాలను రచించే వారిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతూ, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తోందని పలు నివేదికలు తెలియజేస్తున్నాయి. పత్రికా విలేకరుల కదలికలపై నిఘా పెట్టడం, పోలీసుల బెదిరింపులు, రాజకీయ నాయకులు నిఘా పెట్టడం, హింసా ప్రవృత్తిని కనబర్చడం, నేర గ్రూపుల హింసలు, అవినీతి అధికారులు/రాజకీయ నాయకుల బెదిరింపులు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నాయని తెలిపింది. హిందుత్వ భావనలతో పత్రికా స్వేచ్ఛకు అడ్డుతగులుతూ, కొందరు విలేకరుల ప్రాణాలు తీసే స్థాయికి హింసా ధోరిణి పెరిగిందని నివేదికలు వివరిస్తున్నాయి. కరోనా నిబంధనల పేరుతో గత సంవత్సర కాలంగా పత్రిక విలేకరులపై దాడులు పెరిగాయని, కాశ్మీర్‌లో పోలీసులు, మిలిటరీ, పారామిలటరీ దాడులతో పత్రికా స్వేచ్ఛ పతన స్థాయిలోకి పడిపోయిందని వింటున్నాం.

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక:

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక-2023లో ఉన్న 180 దేశాల్లోని 52 దేశాలు మాత్రమే ప్రత్రికా స్వేచ్ఛను పూర్తిగా అనుభవిస్తున్నాయని నివేదిక తెలియజేసింది. సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం 31 దేశాల్లో పత్రికా గొంతు పూర్తిగా (వెరీ బ్యాడ్) నొక్కడం జరుగుతోందని, భారత్ లాంటి 97 దేశాల్లో పాక్షికంగా (బ్యాడ్) విఘాతం కలుగుతోందని వర్గీకరించింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో 1వ స్థానంలో నార్వే, 2వ స్థానంలో ఐర్లాండ్, 3వ స్థానంలో డెన్మార్క్, 4వ స్థానంలో స్వీడెన్, 5వ స్థానంలో ఫిన్‌లాండ్ దేశాలు సగర్వంగా నిలిచాయి. భారతదేశం 161వ స్థానంలో నిలువగా పొరుగు దేశాలు నేపాల్ 76వ స్థానం, పాకిస్థాన్ 150, బంగ్లాదేశ్ 163వ స్థానాల్లో ఉండడం జరిగింది. పత్రికా స్వేచ్ఛ జాబితాలో చివరన నార్త్ కొరియా(180 స్థానం), చైనా(179), వియత్నాం(178), ఇరాన్(177) దేశాలు పత్రికల గొంతును నొక్కడంలో ముందున్నాయి.

పత్రికా స్వేచ్ఛతో అవినీతి అదుపు:

పత్రికా స్వేచ్ఛకు విలువ ఉన్నపుడే ప్రభుత్వ పథకాల్లోనే కాకుండా ఇతర వ్యవస్థలో జరుగుతున్న లోపాలు బయట పడతాయని గమనించాలి. పత్రికా స్వేచ్ఛకు పట్టం కట్టిన దేశాల్లో అవినీతి అంతం కావడం, సుపరిపాలన సాధ్యపడడం, ప్రజానీకానికి మేలు జరగడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయని గుర్తుంచుకోవాలి. పత్రికల గొంతును నులిమితే అన్యాయానికి పట్టాభిషేకం చేసినట్లే అని గమనించాలి. పత్రికలే ప్రజల గొంతులు, సమాచార మాధ్యమాలే అన్యాయ అంత సంకేతాలని అందరం నమ్ముదాం. పత్రికా స్వేచ్ఛను పెంచి పోషిద్దాం.

# సమాజ సేవలో మమేకమైన పద్మజా నాయుడు

పద్మజా నాయుడు (నవంబర్ 17, 1900 %-% మే 2, 1975) స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, సుదీర్ఘ కాలం పాటు గవర్నర్‌గా పని చేసిన మహిళ. ఆమె హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంయుక్త వ్యవస్థాపకురాలు. పురుషుల ఆధిపత్య ప్రజా రంగంలో, సామాజిక సేవకురాలిగా, రాజకీయ నాయకురాలిగా, పాలకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.పద్మజా నాయుడు 1900 నవంబర్ 17న హైదరాబాద్‌లో జన్మించారు. ఆమె (బెంగాలీ) తల్లి ప్రఖ్యాత కవి, భారత స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు. ఆమె (తెలుగు) తండ్రి ముత్యాల గోవిందరాజులు నాయుడు వైద్యుడు. ఆమెకు జైసూర్య, లీలమణి, ఆదిత్య, రణధీర అనే నలుగురు తోబుట్టువులు.పద్మజా నాయుడు పెద్దగా చదువు కోలేదు. చిన్ననాడు చేరిన మహబూబియా బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగేళ్ళు మాత్రమే చదివారు. బాల్యంలో తరుచుగా అనారోగ్యానికి గురికావడంతో ఆమె చదువు సరిగా సాగలేక పోయింది. ఆమె నేర్చుకున్న విద్య, సంస్కారం అంతా తన తల్లి నివాసమైన గోల్డెన్ థ్రెషోల్డ్‌కు వచ్చి పోయే వారి మధ్యే సాగి పోయింది.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వర్క్ శాఖను ఏర్పాటు చేసి ఆమె పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రజారోగ్య పరిరక్షణకై ఆమె ఎంతో మంది ముస్లిం స్త్రీలను సభ్యులుగా చేర్చుకొని ప్లేగు రిలీఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. పౌరుల స్వేచ్ఛ కొరకు, జాగిర్దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా స్థాపించ బడిన స్వదేశీ లీగ్ అనే సంస్థకు అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలోనే, ఆమె తన సంపాదకత్వంలో 'వన్ వరల్డ్' అనే పత్రికను నడిపారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితులైన కొందరు ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్స్ అసోసియేషన్ స్థాపించగా, సంస్థకు పద్మజా నాయుడు సహకారాన్ని అందించారు. 1935లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు, రైతుల దుర్భర పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి



ఏర్పడిన హైదరాబాద్ సహాయక సంఘానికి ఆమె అధ్యక్షురాలుగా వ్యవహరించారు. అనేక ప్రాంతాలు పర్యటించి, భాధితులకు తక్షణ సహాయం అందేలా ఏర్పాట్లు చేశారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. అప్పటికి మహిళలకు ప్రత్యేకమైన జైళ్ళు లేకపోవడం, పలుకుబడి కలిగిన కుటుంబానికి చెందిన వారు కావడం మూలాన ఆమెను హయత్ నగర్ లోని బేగం గారి దేవిడిలో సకల సౌకర్యాలు కలిగిన రాజభవనంలో నిర్బంధించారు. దానికి ఆమె సంతోషించక తనతో పాటు అరెస్ట్ అయిన తక్కిన మహిళలకు ఎందుకు ఆ వసతులు కల్పించలేదని ప్రశ్నించారు. చైనా యుద్ధ సమయంలో ఆమె తనకున్న విలువైన బంగారు ఆభరణాలను నేషనల్ డిఫెన్స్ ఫౌండేషన్ కు సమర్పించారు. భారతదేశం నుండి " క్రమబద్ధమైన బ్రిటీష్ ఉపసంహరణ" కోరుతూ మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఖాదీ గురించి గాంధీ సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసేందుకు, విదేశీ వస్తువులను బహిష్కరించడానికి కృషి సల్పారు.పద్మజా నాయుడు భారత రాజ్యంగ సభకు 1950 లో ఎన్నికై రెండేళ్ళు ఆ పదవిలో కొనసాగారు. ఆ తరువాత ఆమె 1956 నుండి 1967 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా తల్లితో పాటు పనిచేసిన పద్మజ, 21 యేళ్ల వయసులోనే హైదరాబాదులో భారత జాతీయ కాంగ్రెస్ సహ వ్యవస్థాపకురాలు అయ్యారు. స్వాతంత్ర్యానంతరం పద్మజా నాయుడు పార్లమెంటుకు ఎన్నికైనారు. కానీ అనారోగ్యం వల్ల రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పని చేశారు. అర్ధ శతాబ్దానికి పైగా ఉన్న ఆమె ప్రజా జీవితంలో, స్వచ్ఛంద సేవలో ఔత్సాహికురాలై, ఆమె మానవ సంక్షేమ నిర్దేశిత, అంతర్జాతీయ మానవతా సంస్థ రెడ్‌క్రాస్ సొసైటీ తో సంబంధం కలిగి ఉండేది. బంగ్లాదేశ్ శరణార్థుల సహాయచర్య లప్పుడు భారత రెడ్ క్రాస్ సంస్థ ఛైర్ పర్సన్‌గాను పని చేసి, ప్రముఖ పాత్ర పోషించారు. పద్మజా నాయుడుకు భారత్ సేవక్ సమాజ్, అఖిల భారత హస్తకళల బోర్డు, నెహ్రూ స్మారక నిధి వంటి సంస్థలతో అనుబంధం ఉండేది. పద్మజ తన కవితా సంకలనం "ది ఫెదర్ ఆఫ్ డాన్" పేరుతో 1961లో ప్రచురించారు. 1975లో పద్మజా నాయుడు స్మృత్యర్థం డార్జిలింగులోని జంతు ప్రదర్శన శాలను పద్మజా నాయుడు హిమాలయ జంతు ప్రదర్శన శాలగా మార్చగా, నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేశారు. పద్మజా నాయుడు తన తల్లి (సరోజిని నాయుడు) నివాసం ది గోల్డెన్ థ్రెషోల్డ్‌ను 1970 లలో హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి (యుఒహెచ్) అప్పగించారు.

భారతజాతికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆమెకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. పద్మజా నాయుడు 1975 మే 2 న పరమపదించారు.

# ప్రపంచాన్ని ఎరుపెక్కించిన 'మే డే' పోరాటం

కార్మికుల, శ్రమజీవుల హక్కులు, సౌకర్యాల సాధనకు ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు జరిగినప్పటికీ వాటి జ్ఞాపకాలను, చరిత్ర మరువక ముందే ఈ దేశ పాలకులు కార్మిక హక్కులను తొలగించి సంపదను, వనరులను, ప్రభుత్వరంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడం కోసం కార్మిక వర్గాన్ని అణగదొక్కుతూ దేశంలో కార్మికుల ఉనికి లేకుండా చేస్తున్నారు. సాధించుకున్న చట్టాలను , సదుపాయాలను తొలగిస్తున్నారు. పరిశ్రమలను సంపన్న వర్గాలకు, విదేశీ గుత్తేదారులకు కట్టబెడుతున్నారు.మూగబోతున్న గొంతులే ధిక్కార రణ ఘోషగా మారి మా కాలం తప్పక వస్తుందని చికాగో కాల్పుల ఘటనపై ఉరితీయ బడుతున్న సమయంలో కార్మిక నేత ఆగస్టు స్పైస్ అన్న మాటలు ప్రపంచంలో కార్మికోద్యమ ప్రళయాన్నే సృష్టించాయి. 1887 నవంబర్ 10న చికాగో పోరాటానికి బాధ్యులుగా, దోషులుగా చేస్తూ కార్మిక నేత ఆగస్టు స్పైస్ తో పాటు అతని సహచరులైన ఆర్బార్ పర్సన్, ఎడల్ఫ్ ఫిషర్, జార్జ్ ఏంజిల్‌లను 8 గం. పని దినం కోసం పోరాడిన పాపానికి ఉరి తీయబడ్డారు. వెట్టిచాకిరి, తరాల దోపిడీకి వ్యతిరేకంగా, పని గంటల కాలాన్ని తగ్గింపు కొరకై జరిపిన మహత్తర పోరాట ఫలితమే మే డే దినోత్సవంగా జరుపుకుంటున్నాం.అమెరికాతో పాటు అనేక దేశాల్లో 14 నుండి 16 గం. పాటు అవిశ్రాంతంగా ఎలాంటి సౌకర్యాలు లేకుండా కార్మికులు పరిశ్రమలలో శ్రమిస్తుండే కాలమది. కార్మికులు తమ హక్కులు, కోర్కెల కోసం నినదించడం మొదలుపెట్టారు. నిరంతర శ్రమకు అడ్డుకట్ట వేస్తూ రోజులో 8 గం. పని దినాన్ని అమలు చేయాలని ఆందోళనలు మొదలుపెట్టారు. అప్పటికే పని గంటల తగ్గింపు కోసం యూరపు, లాటిన్‌అమెరికా, జర్మనీ వంటి దేశాలలో నిరసనలు జరుగుతున్నాయి. అమెరికాలో 8 గం. పని దినం కోసం క్రమంగా ఆందోళనలు ఊపందుకుంటున్నాయి. రెండు దశాబ్దాలుగా నిరసనలు, ఆందోళనలు క్రమంగా విస్తరిస్తున్నాయి. 1866లో బాల్టిమోర్‌లో జరిగిన లేబర్ సదస్సులో ఈ అంశంపై తొలిసారిగా తీర్మానం చేసి ఉద్యమించాలని నిర్ణయించారు.పలు కార్యక్రమాల ద్వారా యాజమాన్యాల దృష్టికి ఈ సమస్య ను తీసుకెళ్లడం మొదలుపెట్టారు.చికాగోలో 1884 నుంచి మరింత బలంగా పని గంటల డిమాండ్‌ను వినిపించడానికి పలు కార్యక్రమాలను చేపట్టారు. ఆందోళన కార్యక్రమాలు విస్తృతపర్చుతూ వచ్చా రు. 1886 మే 1 నుండి 8 గం. పని దినాన్ని అమలులోకి తేవాలని కార్మిక నాయకులు పరిశ్రమ ల యాజమాన్యాలను డిమాండ్ చేశారు. ఇందు కోసం ఏప్రిల్ 25 వరకు 19 సార్లు వివిధ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. పోరాటం ఊపందుకున్నది. మే 3న అమెరికాలోని మిచిగన్ ఎవెన్యూలో ప్రదర్శన తలపెట్టారు. ఈ ప్రదర్శన కోసం పెద్ద ఎత్తున జనం అక్కడికి చేరుకున్నారు. ప్రదర్శన కోసం వచ్చిన వారిని పోలీసులు బెదిరింపులకు దిగి రెచ్చగొట్టడమే కాకుండా కాల్పులకు దిగారు. పోలీసులు అకారణంగా జరిపిన కాల్పుల్లో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. మిచిగన్ ఎవెన్యూలో పోలీసులు జరిపిన కాల్పుల ఘటనకు నిరసనగా మే 4న ముందస్తు అనుమతితో చికాగోలోని హేమార్కెట్ స్క్వేర్ వద్ద బహిరంగ సభ నిర్వహించ తలపెట్టారు. సాయంత్రం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వేలాది మంది కార్మికులు తరలివచ్చారు. వర్షం వచ్చే సూచనలు కనిపిస్తుండడంతో జనం క్రమంగా తగ్గుతున్నారు.కొందరు మధ్యలోనే వెళ్లిపోయారు. నాయకుల చివరి ప్రసంగాలు జరిగే సమయానికి జనం పలుచబడ్డారు. సభా ప్రాంగణంలో వందల సంఖ్యలోనే మిగిలారు. పోలీసులు సుమారుగా 175 మంది వరకు అక్కడ ఉన్నారు. ఇంతలో సభా స్థలంలోకి ఎక్కడి నుంచి వచ్చిందో ఒక బాంబును ఎవరో విసిరారు. అది పోలీసులకు తగిలింది. అంతా గందరగోళం చెలరేగింది. పోలీసులు రెచ్చిపోయి సభపైకి తుపాకులు ఎక్కుపెట్టి కాల్పులు జరిపారు.నలుగురు కార్మికులు పోలీసుల కాల్పుల్లో నేలకొలిగారు. అక్కడి నేల ప్రదేశమంతా రక్తసిక్తమైంది. ఆ నెత్తురులో తడిసిన గుడ్డనే పైకెత్తి జెండగా ఎగురవేయగా రక్తంలో తడిసిన జెండా అరుణ పతాకమై ఎరుపెక్కింది. మే డే జెండాగా ప్రపంచానికి ఎర్రజెండానే ఆవిష్కృతమైంది. ఈ ఘటనకు ఎనిమిది మంది కార్మిక నాయకులను దోషులను చేస్తూ పోలీస్‌లు అరెస్టులు చేసి జైలుకు తరలించారు.ఉరి తీయబడ్డ పైనలుగురు నాయకులతో పాటు ఇంకా శామ్యూల్ ఫీల్డెన్, మైక్ ఛ్యాపబ్, ఆస్కారనిట్, లూయిస్ లింగ్ అనే నలుగురు కార్మిక నాయకులకు యావజ్జీవ శిక్షవిధించారు. 118 మంది సాక్షులను ప్రవేశపెట్టి నామమాత్రపు విచారణలు జరిపి ఎనిమిది మంది నాయకులపై ఈ విధంగా శిక్షలు అమలు చేశారు. కార్మికుల పోరాటం, నాయకుల త్యాగాలు వృథా పోలేదు. 8 గం. పని దినంతో పాటు పలు హక్కులు, సౌకర్యాలు అమలులోకి వచ్చాయి. కార్మికులు రక్తతర్పణ చేసిన చికాగోలో హేమార్కెట్ స్క్వేర్ ప్రాంతాన్ని 106ఏళ్ల తర్వాత 1992లో చారిత్రాత్మక ప్రదేశంగా ప్రకటించి స్మారక నిర్మాణాలు చేశారు. 2004లో ఒక మాన్యుమెంట్‌ను నిర్మించారు.

ఉరి తీయబడ్డ అమరుల స్మారక చిహ్నంగా ఫారెస్ట్ పార్క్ స్మృతివనాన్ని 1997లో ఏర్పాటు చేశారు. 1889లో పారిస్ మొదటి సోషలిస్టు ఇంటర్నేషనల్‌లో మే డేను ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరిపారు.

# సినీ వినీలాకాశంలో ధ్రువతార

సత్యజిత్ రాయ్... సినిమాల గురించి ఏ కొంచెం అవగాహన ఉన్నా, ఈ పేరు సుపరిచితమే. ప్రపంచం లోని సినీ దర్శకులలో అగ్రశ్రేణికి చెందిన ప్రతిభాశాలి సత్యజిత్ రాయ్. దర్శకత్వం మటుకే కాక, కథారచన, స్క్రీన్ ప్లే, ఎడిటింగ్, సినిమాటోగ్రఫీ, సంగీత దర్శకత్వం, కళా దర్శకత్వం ఇలా సినిమాలకు సంబంధించిన శాఖలలోనే కాకుండా చిత్రకళ లోనూ, సాహిత్యం లోనూ సాటి లేని మేటిగా తనదైన ప్రత్యేకత చాటుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి. సత్యజిత్ రాయ్ (మే 2 1921-ఏప్రిల్ 23 1992) భారత దేశంలోని బెంగాల్ రాష్ట్రానికి చెందిన సినీ దర్శకుడు, రచయిత. అయన ప్రపంచ సినిమాలో 20వ శతాబ్దపు ఉత్తమ దర్శకుల్లో ఒకడుగా పేరు గడించారు. కలకత్తాలో బెంగాలీ కళాకారుల కుటుంబములో జన్మించి ప్రెసిడెన్సీ కాలేజ్‌లో ఎకనామిక్స్ చదువుకున్న సత్యజిత్ 1940-41లో తమ కుటుంబానికి మిత్రుడైన రవీంద్ర నాథ ఠాకూర్ బతికుండగానే శాంతినికేతన్ వెళ్ళి చిత్రకళ అభ్యసించారు. సినిమాలూ, గ్రామఫోన్ రికార్డ్ల మోజుతో 1942లో కలకత్తాకు తిరిగి వచ్చారు. 1943 నుంచి సుమారు పన్నెండేళ్ళపాటు ఒక బ్రిటిష్ అడ్వర్టైజింగ్ కంపెనీలో పని చేశాక సినీ రంగంలో కాలు మోపారు. 1955లో పథేర్ పాంచాలీ సినిమాకు దర్శకత్వం వహించిన తరవాత దర్శకుడుగా దేశవిదేశాల్లో పేరు సంపాదించు కున్నారు. అంతకు ముందే కలకత్తా ఫిల్మ్ సొసైటీని స్థాపించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. 1949లో కలకత్తాకు వచ్చిన ప్రసిద్ధ ఫ్రెంచ్ దర్శకుడు ఝూఁ రెన్వార్ వెంట తిరిగి సమకాలీన సినిమా గురించి అవగాహన చేసుకున్నారు. సంవత్సరానికి ఒక సినిమా చొప్పున అతను దర్శకత్వం వహించిన సినిమాలన్నీ ప్రపంచ ప్రసిద్ధిని పొందాయి. కొన్ని బెంగాలీ సాహిత్యం నుంచి తీసుకున్న కథలైతే కొన్ని స్వయంగా రాసుకున్నవి. సీరియస్ కళాఖండాలే కాక పిల్లల కోసం సాహసాలూ, హాస్యంతో కూడిన సినిమాలూ తీశారు. సున్నితమైన హాస్యం, వ్యంగ్యం, వాస్తవిక జీవిత చిత్రణ, అపూర్వం అనిపించే సినీ పరిభాషా, కళా నైపుణ్యం అడుగడుగునా ఆయన సినిమాల్లో కనిపిస్తాయి. ప్రపంచంలోని ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లన్నీ ప్రత్యేకంగా అధ్యయనం చేసే దర్శకుల్లో రాయ్ ఒకరు. రవీంద్రుడి 'చారులత' మొదలుకొని పిల్లల సినిమా 'గోపీ గాయేన్' వంటి జానపద చిత్రాలూ, హిందీలో ప్రేంచంద్ కథ ఆధారంగా 'శత్‌రంజ్ కే ఖిలాడీ', రవీంద్రనాథ ఠాకూర్ మీద అద్భుతమైన డాక్యుమెంటరీ ఒకటీ ఇలా ప్రతీ ఒక్కటీ కళాఖండం అనిపించేట్టుగా నిర్మించారు. ఆయనకు దర్శకత్వమే కాక, సినిమా తీయడంలోని ఇతర విభాగాల పట్ల కూడా మంచి పట్టు ఉండేది. తమ సినిమాలో చాలా వాటికి స్క్రీన్ ప్లే, కేస్టింగ్, సంగీతము, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వము, కూర్పు, పబ్లిసిటీ డిజైన్ చేసుకోవడము - వంటివి కూడా ఆయనే చూసుకునేవారు. రాయ్ సినిమాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు కలిపి మొత్తము ముప్పై ఏడు చిత్రాలకు దర్శకత్వము వహించాడు. ఆయన మొదటి సినిమా పథేర్ పాంచాలీ, కేన్స్ చలనచిత్రోత్సవములో 11 అంతర్జాతీయ బహుమతులు గెలుచుకుంది.కంప్యూటర్ ఫాంట్‌లు వ్యాప్తిలోకి రాకముందే రాయ్ బెంగాలీ అక్షరమాలలో కొత్త శైలులని ప్రవేశపెట్టారు. బెంగాలీలో అనేక కథలూ, వ్యాసాలూ, నవలలూ కూడా రాశారు. సైన్స్ ఫిక్షన్, డిటెక్టివ్ సాహిత్యం మొదలైన ప్రత్యేక విషయాల గురించి కథలు రాసి, ఫేలూ దా మొదలైన పాత్రలతో జైసల్మేర్ కోట నేపథ్యంతో 'షోనార్ కెల్లా' వగైరా సినిమాలు కూడా తీశారు. బెంగాలీ సంస్కారాన్నీ, భారతీయతనూ ఒంట పట్టించుకుని ప్రపంచ స్థాయికి ఎదిగిన సత్యజిత్ రాయ్ ఏ ప్రక్రియను చేపట్టినా ప్రతిభా వంతంగా నిర్వహించ గలిగారు. తన చిన్నతనంలోనే ఆర్థర్ కోనన్ డాయిల్ డిటెక్టివ్ కథలనూ, ఎచ్.జి.వెల్స్ తదితరుల సైన్స్ ఫిక్షన్ సాహిత్యాన్నీ అభిమానించే వారు. సత్యజిత్ రాయ్ పిల్లల కోసం "ఫేలూదా" అన్న డిటెక్టివ్ ని సృష్టించారు.

# పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు



కమలాపూర్ మే 1 (వుదయం ప్రతినిధి) మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి కావేరి అంజన్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు పదవ తరగతి పాసైన విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి పెట్టి మీకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకొని మీ అభిప్రాయాలను తల్లిదండ్రులతో పంచుకోవాలని వారి సహకారంతో ఉన్నతమైన స్థాయిలో ఉండడానికి అడుగులు వేయాలని చెప్పారు పది తర్వాత పడే ప్రతి అడుగు మీ జీవిత భవిష్యత్తును నిర్ణయిస్తుందని విద్యార్థులకు సూచించారు మీ తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలంగా మీరు మంచి ప్రభుత్వ కొలువులు సాధించి వారి కళలను సహకారం చేయాలని కోరారు ఇప్పుడు మీది టీనేజ్ వయసు అని ఈ వయసులో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా చదువుపై మాత్రమే శ్రద్ధ చూపాలని చదువు మాత్రమే ఈ సమాజంలో మనం అనుకున్న గమ్యానికి చేర్చుతుందని మీ యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితిని మిమ్మల్ని ఈ సమాజంలో గొప్ప వారీగా చదువు మాత్రమే నిలబెట్టగలుగుతుందని సూచించారు

# నేడే మేడే కమలాపూర్ మండలంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం



కమలాపూర్ మే 1 (వుదయం ప్రతినిధి) :ఘనంగా కార్మిక దినోత్సవ మేడే వేడుకలు కమలాపూర్ మండల కేంద్రం లో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులు జరుపుకున్నారు మే డే సందర్భంగా జెండ ఆవిష్కరించారు గ్రామపంచాయతీ సీనియర్ సిబ్బంది రాజలింగు జెండా ఆవిష్కరించారు మండల అధ్యక్షులు మాట్ల భాస్కర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు కరోనా సమయములో ప్రాణాలను పనంగా పెట్టి ప్రజలకు సేవ చేసిన విషయం గుర్తుచేసారు గ్రామపంచాయతీ కార్మికులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా వుంది సమస్యలు పరిష్కారం కాక పంచాయతీ కార్మికుల బతుకులు దయనీయంగా మారుతున్నాయని సమ్మె రోజుల్లో చేసిన పనికి జీతాలు ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించలేదని ఇప్పటికైనా కార్మికులను గుర్తించి గ్రామపంచాయతీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మరియు ఉద్యోగ భద్రత కల్పించాలి ఇన్ని రోజులు ప్రజల ఆరోగ్యలను కాపాడుతూ గ్రామాన్ని శుభ్రం చేస్తూ అధికారులు వచ్చిన ప్రజాప్రతినిదులు వచ్చినా మరియు ఏ చిన్న పార్టీ పండగలు అయినా బతుకమ్మ దసరా అయినా గ్రామాన్ని పరిశుద్ధ పరంగా ఉంచి ప్రజల కు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తుందని తెలిపారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జిపి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామని సిపిఐ మండల కార్యదర్శి నకిర్తే ఓదెలు అన్నారు ఈ కార్యక్రమంలో ధర్ముల రామ్మూర్తి మాట్ల రమేష్ జేరిపోతుల లచ్చయ్య మంద అశోక్ వైనాల సాంబయ్య భవన నిర్మాణ కార్మికులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది మండల కార్మికులు పాల్గొనడం జరిగింది

# పదవ తరగతి పరీక్షలలో మండల టాపరుగా మామిడి ఇందు



నడి కూడ ,మే 01(వుదయం ప్రతినిధి): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నడి కూడ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మామిడి ఇందు9.5 జిపిఏ సాధించి మండల టాపర్ గానిలిచింది అలాగే రాయపర్తి ఉన్నత పాఠశాలలో చదువుతున్న అక్షయ 9జిపిఏ, కంటాత్మకూర్ఉన్నత పాఠశాలలో చదువుతున్న వర్షిత కుమార్ 9 జిపిఏసాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు, రాయపర్తి ఉన్నత పాఠశాలలో చదువుతున్న నందు 8.8 జిపిఏసాధించి తృతీయ స్థానం పొందారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు ,వేణుగోపాల స్వామి ,శోభారాణి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు

# మొట్ల తిమ్మాపూరం లో మూఢనమ్మకాలు, ఎన్నికలపై పోలీసుల కళాజాత.

-సీఐ రవి కుమార్.



బయ్యారం ,మే 01(వుదయం ప్రతినిధి): గార్ల -బయారం సర్కిల్ సీఐ ఆధ్వర్యంలో మొట్ల తిమ్మాపూరం గ్రామంలో పోలీస్ కళబృందం వారిచే మూఢనమ్మకాలు,బాల్య వివాహాలు,గుడుంబా తయారీ నివారణపై పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరి ఓటు విలువ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం సీఐ మాట్లాడుతూ గ్రామాలలో మూఢనమ్మకాలు నమ్మవద్దని గుడుంబా రహిత గ్రామంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ సమాజంలో ఓటు విలువ తెలుసుకొని ఓటు నీ ఎలాంటి ప్రలోబలకు లొంగ కుండా ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మౌలానా,జిల్లా పోలీస్ కళా బృందం, బయ్యారం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు

## మున్సిపాలిటీ కార్మికులను పర్మినెంట్ చేయాలని

## ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తగరం మధురాజ్





మంచిర్యాల మే 01వు దయం : చెన్నూరు పట్టణంలోని మేడే వేడుకలు నిర్వహించారు ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తగరం మధురాజ్ కార్మికులను పూలమాలల శాలువ సన్మానించు సీట్లు పంచిపెట్టారు ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తగరం మధురాజ్ మాట్లాడుతూ మన దేశంలో కార్మికులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి కార్మికుడికి పింఛన్ ఇవ్వాలని మున్సిపాలిటీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన లేకుంటే ఈ దేశంలో కార్మిక చట్టాలే లేవు ఆయన చేసిన కృషి త్యాగాలను మేడే సందర్భంగా దేశ కార్మిక లోకం గుర్తు చేసుకోవాలి పని గంటలు నుండి ఎనిమిది గంటలకు తగ్గించాలని 1942 నవంబర్ 27న ఢిల్లీలోనే తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగవ భారత కార్మిక సదస్సులో అంబేద్కర్ తొలిసారి ప్రతిపాదించారు 1945 నవంబర్ 27 28 తేదీలో జరిగిన ఏడవ సదస్సు కర్మాగారంలో చట్టం ప్రసూతి ప్రయోజనాల చట్టం 1943 నాటి చట్టంలో సవరణలు తీసుకొచ్చేందుకు వివిధ స్థాయిలో అంబేద్కర్ చర్యలు చేపట్టారు పరిశ్రమలలో రోజుకు 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించారు బ్రిటన్ తరహాలో వారానికి 48 గంటల పని పని విధానాన్ని తీసుకొచ్చారు కార్మికులకు ప్రయోజన చేకూర్చేలా వచ్చిన నిబంధనలు మారిన వచ్చిన చట్టాలు ఇవి 8 కి తగ్గింపు లింగ బేధం లేకుండా సమాన పనికి సమాన వేతనం చెల్లింపు చట్టం కనీస వేతనాల చట్టం ఉద్యోగుల వేతన సవరణ చట్టం భారత కర్మాగార చట్టం భారత కార్మిక సంఘ చట్టం కార్మికుల పరిహార చట్టం కార్మికుల రక్షణ చట్టం ప్రసూతి ప్రయోజన చట్టం కార్మిక రాజ్య బీమా చట్టం మహిళా బాల కార్మికుల రక్షణ చట్టం బొగ్గు గనుల కార్మిక భవిష్యత్తు నిధి ఓనర్స్ చట్టం మహిళా కార్మికుల సంక్షేమ నిధి బొగ్గు గనుల భూగర్భ పనుల్లో మహిళల నియమాకంపై నిషేధం పునర్మీకరణ వేతనంతో కూడిన సెలవులు సామాజిక భద్రత కార్మికుల కోసం పార్టీ పెట్టిన తొలి భారత నాయకుడు అనే 1936 ఆగస్టులో అంబేద్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు

తమది కార్మిక పార్టీ అని ప్రకటించు కార్మికులందరికీ ఎన్నో హక్కులు భద్రతను కల్పించింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాబట్టి మేడే సందర్భంగా ఆయన చిత్రపటాన్ని పెట్టి కార్మికుల ప్రయోజనాలకు ఆయన చేసిన కృషి గురించి కార్మిక లోకం స్మరించుకోవాలని తగరం ముదిరాజ్ కోరారు భారతదేశంలో కార్మిక చట్టాలను రూపకల్పన చేసింది డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నాడు అంబేద్కర్ లేకుంటే నేడు ఈ దేశంలో కార్మిక చట్టాలు లేవు మేడే వేడుకల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి తన త్యాగాలను కొనియాడుదాంఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు దళిత సంఘాలు పున్నం ముత్యాలు ప్రశాంత్ శ్రీధర్ పోశం దుర్గయ్య శ్రీను మల్లేష్ నాగరాజు కోసం శేఖర్ ఆగయ్య కార్మికులు నాయకులు పాల్గొన్నారు

# రాజుపేటలో ఘనంగా మేడే వేడుకలు



మంగపేట ,మే 01(వుదయం ప్రతినిధి): మంగపేట మండలంలోని రాజుపేటలో శ్రీ హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పిండిగ నాగరాజు ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులు హనుమాన్ గుడి దగ్గర నుంచి రమణక్కపేట కిలో మీటర్ వరకు బైక్ ర్యాలీ చేసి నినాదాలు చేశారు. అనంతరం మే డే వేడుకలకు ముఖ్య అతిధిగా వచ్చిన ఉపాధ్యాయ సంఘల నాయకులు గొప్ప సమ్మరావు గిరిజన పెట్రోల్ పంపు దగ్గర ఉన్న ఖాళీ స్థలంలో జెండాను ఎగుర వేసి వివిధ రంగాలలో పని చేసే కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు అనేక మంది తమ ప్రాణాలను తృణ ప్రయంగా అర్పించి శ్రమ దోపిడీ పై విజయం సాదించి 1886 మే 1 నుంచి 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిన రోజన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎస్కె హుసేన్, ఉపాధ్యక్షులు లంగరి శ్రీను, కోశాధికారి గొల్ల శివ, చాగాల బాలు మేస్త్రి, సోషల్ మీడియా పెండకట్ల రవి, చీరల రమేష్, ఎస్కె సలీమ్, సోమా రాజు, చంటి, కృష్ణ, చెంచయ్య, సంతోష్, సతీష్, ప్రశాంత్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ ఐసెట్ -2024 దరఖాస్తుల గడువు మే 7వ తేదీ వరకు పొడిగింపు

హైదరాబాద్ మే 1 : టీఎస్ ఐసెట్ -2024 దరఖాస్తుల గడువు పొడిగించారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 30వ తేదీతో దరఖాస్తుల సమర్పణకు తుది గడువు ముగిసింది. కానీ అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు ఎలాంటి ఆలస్యం రుసుం లేకుండా మే 7వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు ఐసెట్ కన్వీనర్ ఇవాళ ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి, కాకతీయ యూనివర్సిటీ వీసీ టీ రమేశ్, కన్వీనర్గ ప్రొఫెసర్ ఎస్ నర్సింహాచారి కలిసి అధికారికంగా ప్రకటించారు.ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.550, ఇతరులు రూ.750 రుసుం చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులో ఏమైనా తప్పులు, పొరపాట్లు ఉంటే అభ్యర్థులు మే 17వ తేదీ నుంచి 20 తేదీ మధ్య మార్పులు చేసుకోవచ్చు. మే 28వ తేదీ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5వ తేదీల్లో ఐసెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆలస్యంగా ఐసెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని ప్రకారం.. జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది. జూన్ 15న ప్రాథమిక కీ, జూన్ 16 నుంచి 19 మధ్య అభ్యంతరాల స్వీకరణ, జూన్ 28వ తేదీన ఫైనల్ కీ, ఫలితాలను జూన్ 28వ తేదీన విడుదల చేయనున్నారు.

# కొండగట్టు అంజన్న దర్శనానికి బయలుదేరిన స్వాములు.



ఖానాపురం ,మే 01(వుదయం ప్రతినిధి): మండల కేంద్రం నుండి కొండగట్టు అంజన్న దర్శనానికి పాదయాత్ర చేసుకుంటూ ఆంజనేయస్వామి మాల ధరించిన స్వాములు కుసుమ రాజకుమార్ స్వామి, గుల్లపల్లి శ్రీనుస్వామి, అంజిస్వామిలు కోరుకున్న మొక్కులను తీర్చుకోవడానికి మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను ఆలయ అర్చకుడు పర్వతపు శివప్రసాద్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాముల గోత్రనామాలు చదివి శటగోపంపెట్టి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం కొండగట్టు అంజన్న దర్శనానికి స్వాములు హనుమాన్ జెండా పట్టుకొని పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వాములు తౌడోజ్ రాముస్వామి, కొత్తపల్లి వెంకటేశ్వర్లుస్వామి, వీరమల్ల శీనుస్వామి, వడ్డే వెంకటేష్ స్వామి, యకన్నస్వామి, కార్తిక్ స్వామి, అనిల్ స్వామి, మురళిస్వామి, ఈశ్వర్ స్వామి, శ్రీవసంత్ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

# సిమెంట్ బెంచీలు ఏర్పాటు ఏర్పాటు చేసిన దాతలు బిల్డర్స్ పెద్దపల్లి ప్రకాష్ నెంబర్ నరసింహ



గద్వాల ,మే 01(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాగద్వాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిగ్నల్స్ దగ్గర బస్సులు ఆపే స్థలంలో గద్వాల్ నుంచి కర్నూల్ ఐజ మహబూబ్నగర్ వనపర్తి కొల్లాపూర్ హైదరాబాద్ కివెళ్లాలన్న ఈ ప్రదేశం ప్రధాన కూడలి కావడంతో చాలామంది బస్సు ఎక్కేందుకు ఇక్కడికి వస్తుంటారు ఈక్కడ ఎండలో నిలబడాల్సిన పరిస్థితి కూర్చోవడానికి కూడా ఏమీ లేని పరిస్థితి ఉన్నది దీనిని గమనించిన ఒక్క సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు ప్రయాణికులు కూర్చోవడానికి సిమెంట్ బెంచ్ ఏర్పాటు చేయాలని తమ స్నేహితులతో కోరుకోవడంతో జరిగింది వెంటనే స్పందించి తమ స్నేహితులు ప్రయాణికులు కూర్చోవడానికి సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేసిన దాతలు ఆర్.కె బిల్డర్స్ పెద్దపల్లి ప్రకాష్ 3వ వార్డునెంబర్ నరసింహ సహాయంతో సిమెంట్ బెంచీలు ఏర్పాటుకు సహకరించిన దాతలకు సీనియర్ న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ హాస్పిటల్ ముందు సిగ్నల్స్ దగ్గర ప్రయాణికులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఈ ప్రాంతంలో ఏదైనా నీడ ఉండేందుకు షెడ్డును ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ బిఎస్. కేశవ్ స్పందించి అక్కడ సమస్యను గుర్తించి నీడ ఉండేందుకు ఏదైనా ఏర్పాటు చేయాలని సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు పట్టణ ప్రజల తరఫున కోరుకోవడం జరిగింది ఏదైనా సమస్య సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి వస్తే నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ దాతలకు తెలియపరచి దాతల సహకారంతో ఆ సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు

# మణికొండ పంచవటి కాలనీలో అగ్ని ప్రమాదం

హైదరాబాద్,మే 01(వుదయం ప్రతినిధి): మణికొండ మున్సిపాలిటీలో అగ్ని ప్రమాదం జరిగింది. పంచవటి కాలనీలో రోడ్డు పక్కనే ఉన్న గుడిసె, పాన్ షాప్ రోడ్ నెంబర్ 16లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఫిలింనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.అగ్ని ప్రమాదంలో గుడిసె, పాన్ షాపు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ఘనంగా మేడే దినోత్సవం.

మండల వ్యాప్తంగా మేడే జెండాల ఆవిష్కరణ.



ఖానాపురం ,మే 01(వుదయం ప్రతినిధి): మండల వ్యాప్తంగా కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక జెండాలను వివిధ రకాల కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలోని మండల గ్రామపంచాయతీల కార్మికుల యూనియన్ అధ్యక్షుడు ఎస్కె ఉస్మాన్ పాష ఆధ్వర్యంలో కార్మిక జెండాను కార్మికులతో కలిసి ఎగరవేశారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని వివిధ రకాల కార్మికులు ఆయా యూనియన్ల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు కార్మికులతో కలిసి మేడే జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల కార్మికుల యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాటానికి అన్ని కార్మికుల యూనియన్లు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీల కార్మికుల యూనియన్ ఉపాధ్యక్షుడు నాగేలి ఉపేందర్, కార్యదర్శి గుగులోత్ బిక్షపతి, ప్రచార కార్యదర్శి బోడ వీరన్న, మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, ఉపాధ్యక్షురాలు ఎర్ర సోమక్క, కార్మికులు రాజు, అందే విజయ్, బోడ శంకర్, కవిత, తేజావత్ రాములు, ఐలయ్య, నరసింహ, మాణిక్యం, బిక్షపతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ వారి నేతృత్వంలో ఉచిత వైద్య పరీక్ష శిబిరం.



కరకాల మే 1 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ర్ష్ట్రప్రభుత్వ కార్మిక శాఖ వారి నేతృత్వంలో సిఎస్సి హెల్త్ కేర్ అండ్ వెల్నెస్ సర్వీసెస్ వారు లేబర్ కార్డు (భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు) కలిగి ఉన్న ప్రతి ఒక్క కార్మికుడు/కార్మికురాలికి ఉచితంగా వైద్య పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది, బుధవారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ నందు అసంఘటిత కార్మికులకి 52 రకాల వివిధ వైద్య పరీక్షలు నిర్వహించేందుకుగాను రక్త మూత్ర నమూనాలు సేకరించడం జరిగింది, ఈ సందర్భంగా సిఎస్సి హెల్త్ కేర్ ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ గద్దం దయాకర్ మరియు రూరల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వద్దీ హరీష్, క్యాంప్ కోఆర్డినేటర్స్ ప్రవీణ్ నాగరాజు గార్లు మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంప్ లో భాగంగా కార్మికులందరికీ బిపి,షుగర్,కంటి, వినికిడి, గుండె మరియు ఊపిరితిత్తులు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ క్యాంపులో సేకరించినటువంటి రక్త మూత్ర నమూనాలను లాబొరేటరీ లో పరీక్షించి, కార్మికులకు సంబంధించిన హెల్త్ప్రొఫైల్ వారం రోజుల లోపల వారి ఇంటి వద్దకే తీసుకువచ్చి వివరించి వారి యొక్క ఆరోగ్య స్థితిని బట్టి తగు సూచనలు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఇలాంటి సదవకాశాన్ని లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం లీడర్ జనార్ధన్ మాట్లాడుతూ మేడే కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ వారి నేతృత్వంలో కార్మికుల కర్షకుల ఆరోగ్య సమస్యలపై ఉచిత వైద్య పరీక్షా శిబిరం నిర్వహిస్తూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సిఎస్సి హెల్త్ కేర్ ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ రూరల్ డిస్టిక్ కో ఆర్డినేటర్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుర రఘు కార్మిక పరకాల పట్టణం కు చెందిన దాదాపు 150 మంది కార్మికులు కర్షకులు కార్మికురాళ్ళు వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు.

# కలమడుగు ప్రభుత్వ పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



జన్నారం,మే1(వుదయం విలేఖరి) మండలంలోని కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని" పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టరాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడి బోర్లకుంట సాగర్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ఈ శిక్షణ శిబిరం నిర్వహిస్తామని,దీనిని కలమడుగు పరిసర ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.క్రమశిక్షణతో పాటు మానసిక ప్రశాంతతను పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రమేష్,లక్ష్మణ్,కిషన్ గౌడ్,పోచయ్య, కమలాకర్,రిజ్వాన్,రాజేందర్,గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవి చదువుల పండుగ బాల్యానికి భరోసా నిస్తామని కదిలిన యువత

(గద్వాల మే 01వుదయం ప్రతినిధి)భారత ప్రజలమైన మేము అంటూ హాలు నిండా ఉన్న యువతి యువకులు భారత రాజ్యాంగ పీఠికను చేతులు ముందుకు చాచి గర్వంగా చదువుతుంటే దేశ యువత సామాజిక స్పృహతోలేరనే వాదనలన్ని తప్పు వాదనలని అనిపించింది గద్వాల జిల్లా కె.టి. దొడ్డి గట్టు మండలాలలో బాలలకు రక్షణగా ఉంటామని ఎండాకాలంలో ప్రతి గ్రామంలో బాలలను ఆట పాటలు ఆడిస్తూ చదువులో ఆసక్తిని పెంచి మళ్ళీ తిరిగి బడికి ఆత్మ విశ్వాసంతో తరగతిలోకి మా మండలాల పిల్లలు అడుగు పెట్టాలని వేసవి చదువుల పండుగ అనే విన్నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టటానికి దాదాపు 150 మంది యువతి యువకులు తరలి వచ్చారు జిల్లా విద్యాశాఖ ఈ ఉత్సాహాన్ని చూసి ఎం. వి. ఫౌండేషన్ తీసుకున్న ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ రిసోర్స్ పర్సన్స్ బాలలకు నేర్పే మెలుకువలను శిక్షణ ఇవ్వడానికి అనుమతిచ్చారు. శిక్షణ కంటే ముందు యువతి యువకులకు కార్యక్రమ ఉద్దేశ్యాన్ని చెప్పడానికి గ్రామాలలో యువతీ యువకులకు సమావేశాలు పెట్టడం జరిగింది ఇలాంటి సమావేశాలు చాలా చూసాము ఏం ఉపయోగపడవు అన్నారు వారికి తమ గ్రామమలలో ఉన్న పిల్లల గురించి అని చెప్పడం జరిగింది పిల్లలలు చాలా మంది వివిధ రకాల పనులు చేస్తున్నారని రోజు బడికి పోతున్న పిల్లలకి తరగతికి దగ్గ చదువు రావడం లేదని ఎండా కాలంలో పిల్లలు ఎండకు తిరుగుతూ చదువుకు దూరం పనికి దగ్గర అవుతారని అంతకు ముందు నేర్చుకున్నది కూడా మరచి పోతారని ఈ పిల్లల తల్లిదండ్రులు నిరక్షరాస్యులలని వారికి ఈ పిల్లలకు చదువులో సహాయం చేయడం తెలియదని వివరించడం జరిగినదిఇలాంటి నేపథ్యం ఉన్న పిల్లల కోసం రోజుకు రెండు గంటలు స్వచ్చందంగా ఏమి ఆశించకుండా బాధ్యత తీసుకోవచ్చా అని అడిగినప్పుడు వారికున్న సందేహాలను క్లియర్ చేసినంక యూత్ స్పందించి పిల్లలకు నేర్పిస్తే బాగానే ఉంటుంది అన్నారు రోజు రెండు గంటలు అయితే చెప్పగలుగుతాము అని అన్నారు అలాగే మా గ్రామ పిల్లలకు మేము చదువుతో పాటు ఆట, పాటలు నేర్పించడం మాకు సంతోషం అన్నారు ఉదయం చెప్పుతామని కొంతమంది అన్నారు మరి కొంత మంది సాయంత్రం చెపుతాము అన్నారు ఈ విధంగా అన్ని గ్రామాల నుండి సమావేశాలు పెట్టి యూత్ ను ఒప్పించడం జరిగింది ఆశ్చర్యకరమైన విషయం ఏమిటి అంటే ఇందులో మహిళా యూత్ ఎక్కువగా ముందుకు రావడం జరిగింది ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో రోజు మీ గ్రామ సభ్యులు పదకొండు రోజుల పాలమూరు యాత్ర లో భాగంగా ఈ రెండు మండలాలలోని కొన్ని గ్రామాల యువతీ యువకులు తమ గ్రామం కోసం ఎదో ఒకటి చేయాలానే స్ఫూర్తి పొందినట్లు చెప్పారు మొత్తం వంద మంది సిద్దామయ్యారు ఇందులో 54 మంది యువకులు 66 మంది యువతులు పాల్గొన్నారు అందరు కూడా ఇంటర్ డిగ్రీ బిఈడి టిటిసిచేసిన వాళ్ళు ఉన్నారు అందరు కూడ తెలుగు గణితం మీద ప్రభుత్వ ఉపాధ్యాయులతో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ట్రైనింగ్ తర్వాత మరింత ఉత్సాహంతో అందరు పిల్లలకు నేర్పిస్తాము అన్నారు ప్రతి గ్రామానికి ఇద్దరు ముగ్గురు నలుగురు ముందుకు రావడం జరిగింది 58 గ్రామాలలో దాదాపు 100 మంది నమోదు చేసుకున్నారు రెండు మండలాలలో 4500 మంది పిల్లలకు 100 సెంటర్స్ ప్రారంభించడం జరిగింది ఈ పిల్లలు 5వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న పిల్లలు వేసవి చదువుల పండుగలో పాల్గొంటున్నారు మొదలు పెట్టి మూడు నాలుగు రోజులే అయినా యువత పిల్లలలతో మమేకమైన తీరు గ్రామస్థులను తల్లిదండ్రులను అబ్బుర పరుస్తుంది పిల్లల కేరింతలు ఆటలు పాటలు ఈలలతో గ్రామాలు బాల్యానికి భరోసా నిస్తున్న యువతి యువతులకు నీరాజనాలు పడుతున్నారు వేసవి సెలవులు అయిపోయి మళ్ళీ బడులు తెరిచే వరకు ఈ చదువుల పండుగ కొనసాగుతుంది ముగింపు సమావేశంలో గట్టు కె.టి. దొడ్డి యువతి యువకులమైన మేము బాల్యానికి భరోసా నిచ్చామని రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన మూల సూత్రాల స్ఫూర్తి అయిన సమానత్వాన్ని భావితరాలకు అందిస్తూ సమాజ ప్రజాస్వామీకరణలో తమ వంతుగా భాగ్యస్వామ్యం అయ్యామని తలెత్తుకుని గర్వంగా ఈ దేశ యువతకు సందేశం ఇస్తారనే గట్టి విశ్వాసం కలిగింది యువత తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులు మండల అధికారులు సానుకూలంగా స్పందించి అన్ని రకాల సలహాలు సూచనలు చేయడంతో యువతకు మరింత ఉత్సాహన్ని ఇచ్చింది. ఏప్రిల్ 27వ తేదీ నాటి ప్రారంభసమావేశంలో ఇంత నిబద్ధతతో ఉన్న యువతి యువకులతో ముచ్చటించే అవకాశం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందనిఎం.వి.ఫౌండేషన్ఆర్.వెంకట్ రెడ్డి జాతీయ కన్వీనర్ అన్నారు







# శ్రామిక వర్గానికి అదనపు విలువ పంపిణీ జరగాల్సిందే.. పాలడుగు నాగార్జున

– సీపీఎం సీఐటీయూల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




మర్రిగూడ, మే 01, (వుదయం ప్రతినిధి) : కార్మికులు రక్తంతోనే అదనపు లాభం పెట్టుబడుదారులకు దక్కి సంపద పోగేసుకుంటున్నారని, కార్మికులకు అదనపు విలువ పంపిణీ జరగాల్సిందేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. మేడే సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని దినం తీసుకురావడమంటే శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనని పెట్టుబడుదారులకు కొమ్ముగాయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షకుల జీవితాలతో చలగాటమాడుతుందని అన్నారు. ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ఉందనడానికి నిదర్శనం ఉపాధి హామీ పనులను మేడే కూడా నడపడం అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపినీ ఓడించాలన్నారు. ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. మర్రిగూడ మండలంలో ఇందుర్తి, శివన్నగూడెం, మర్రిగూడెం కేంద్రాలలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యుల మైల సత్తయ్య, కొట్టం యాదయ్య , పోలే పల్లి రాములు, పగిళ్ల రామచంద్రం లపంగి లింగయ్య, పిడిగల వెంకటయ్య ,లక్ష్మణ్ ,ముత్యాలు, నరేష్, ఐద్వా మండల నాయకురాలు దామెర లక్ష్మి , హేమలత, ఇందిరమ్మ, సిద్ధగొని మహేష్, పిట్టల రమేష్, సుప్పరి హనుమంతు, శ్రీరాములు, మారగోని సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి గురుకుల పాఠశాలలో నూరు శాతం ఫలితాలు

పాలేరు మే 01 ( వుదయం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం వెల్లడించిన పదో తరగతి ఫలితాల్లో నేలకొండపల్లి గురుకుల బాలికల పాఠశాల (టీఎన్డబ్ల్యూఆర్ఎస్) నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 79 మంది విద్యార్థినులకు అందరూ ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థినులను గురుకుల ప్రిన్సిపాల్ ప్రమీల అభినందించారు.

ఉపాధ్యాయుల సమష్టి కృషి, స్టూడెంట్స్ పట్టుదలతో వడిజయం సాధించినట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి రాములు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# అధికారులు ఇసుక కాంట్రాక్టర్లతో కుమ్మకయ్యారా కూలీలకు ఉపాధి కల్పించరా.?





జయశంకర్ భూపాలపల్లి మే 1(వుదయం ప్రతినిధి) అధికారులు ఇసుక కాంట్రాక్టర్లతో కుమ్మక్కై గ్రామాల కూలీలకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపడం లేదా అని కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండ్యాల మమతా మనోహర్ ఆరోపించారు బుధవారం ఆయన వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని అంబట్ పల్లి, పెద్దంపేట, పంకేన, గ్రామాలలో మ్యాన్యువల్ పద్ధతిలో నడిపి విధంగా 6 ఇసుక క్వారీలకు అనుమతి ఇచ్చిందని దానిలో భాగంగా పంకెన, పెద్దంపేట, అంబట్ పల్లి, క్వారీల కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అక్రమాలకు తెర లేపుతున్నారని ఆరోపించారు అటవీ గ్రామాలకు చెందిన గిరిజన పేద ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద గోదావరి దిగువ ప్రాంతంలో ఇసుక క్వారీలను మ్యాను వల్ పద్ధతిలో నిర్వహించేలా మంజూరు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక క్వారీలు దక్కించుకున్న గుత్తేదారులు గోదావరి ఒడ్డున డంపింగ్ చేసే విధంగా పనులు చేపట్టారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూలీలతో ఇసుకను వాహనాలలో నింపి ఒడ్డున నిలువ చేయాలని నిబంధనలు ఉండగా ఇసుక కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలైన జెసిబి లతో ఇసుకను టిప్పర్లు, ట్రాక్టర్లలో నింపి ఒడ్డున నిల్వ చేస్తున్నారని అన్నారు గత ప్రభుత్వం ప్రజలకు ఉపాధి కల్పించేలా నిబంధనలు రూపొందించి క్వారీలను మంజూరు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కూలీలకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా ఇసుక క్వారీ కాంట్రాక్టర్లు కూలీలకు ఉపాధి కల్పించకుండా అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ పర్యవేక్షించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం చూస్తుంటే ఇసుక కాంట్రాక్టర్లతో మిలాఖాతాయి ఇసుక కాంట్రాక్టర్ల అక్రమాలకు సహకరిస్తున్నారని అధికారుల తీరుపై అసహన్నం వ్యక్తం చేస్తూ ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిచో ప్రతిపక్ష హోదాలో కూలీలకు ఉపాధి కల్పించే విధంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు.

# కార్మిక హక్కుల రక్షణకై పోరాడుదాం.

-బిల్లకంటి సూర్యం







బయ్యారం ,మే 01(వుదయం ప్రతినిధి): భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బయ్యారం మండల కేంద్రంలో ఇర్సులాపురం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అరుణ పతాకాలు ఎగరవేయడం జరిగింది,సిపిఎంఎల్ మాస్ లైన్ ఆఫీస్ ముందు ఐఎఫ్టియు దిమ్మెపై కామ్రేడ్ జక్కుల యాకయ్య జండా ఆవిష్కరించగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద

కామ్రేడ్ పూజల లచ్చయ్య జండా ఆవిష్కరించగా మెయిన్ రోడ్డుపై కాచినపల్లి అమరవీరుల స్థూపం వద్ద ఐఎఫ్టియు స్థూపం పై ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం జండా ఎగరవేశారు,అనంతరం ఈ కార్యక్రమం దేశించి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ 1986 సంవత్సరంలో అమెరికా దేశంలోని చికాగో నగరంలో అధిక పని భారం కు వ్యతిరేకంగా వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించిన క్రమంలో పోలీసుల కాల్పుల్లో కార్మిక నాయకత్వం చనిపోవడంతో ఆ అమరవీరుల నెత్తుటి సాక్షిగా మే 1న మేడే నిర్వహించాలని ప్రపంచ కార్మికులు పిలుపునివ్వడం జరిగింది.ఆ పోరాటా స్ఫూర్తితో బయ్యారం మండల కేంద్రంలో జరుపుకుంటున్న 138వ మేడే స్ఫూర్తితో దేశంలో కార్మిక వర్గం సమ్మె ఎనిమిది గంటల పని హక్కులను హరిస్తున్న మోడీ ఫాసిస్టు పాలనను తిప్పి కొట్టాలని మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కోడ్స్ గా చేసి కార్మిక వర్గానికి ఎటువంటి హక్కులు లేకుండా చేస్తుందని అన్నారు. కార్మికులు కనీసం సమ్మె చేసే హక్కు కోల్పోతారని కార్మికుడు ఒక సంఘం పెట్టుకునే హక్కును కోల్పోతాడని అన్నారు. కార్మికులను కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా చేసే ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు.మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక చట్టాలు తీసుకువస్తే ఢిల్లీ నడి ఒడ్డున రైతాంగం చేసిన ఉద్యమాలకు మోడీ తలవంచక తప్పలేదని అన్నారు.నేడు దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రైవేట్ పరం చేస్తున్నారని అన్నారు.నేడు మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని చిత్తుచిత్తుగా ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ)డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ జగ్గన్న మాట్లాడుతూ ఆదానీ అంబానీలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం మధ్యతరగతి పేద రైతాంగం పై అధిక భారం మోపుతున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగం ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఈ పార్లమెంటు ఎలక్షన్లో మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ మహబూబా డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా నాయకులు పూజలు లచ్చన్న ఐఎఫ్టియు బయ్యారం బ్రాంచ్ నాయకులు గుర్రం పూర్ణ భక్తుల ధనంజయ,చిన్నం రమేష్, కృష్ణ,జానీ,కొలగాని వెంకన్న,కాశమల్ల వెంకన్న,కొమర కృష్ణ,రాసమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దగ్గుపాటి ప్రసాద్‌పై కేసు నమోదు చేయాలి

- ♦ 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్ డిమాండ్
- ♦ దగ్గుపాటి ప్రోత్సాహంతోనే జయరాం నాయుడు, అనుచరుల దాడి
- ♦ అనంతలో ప్రశాంత వాతావరణం చెడగొట్టేందుకు ప్రయత్నాలు
- ♦ రూరల్ పంచాయతీలో వైసీపీ లేకుండా చూడాలని జయరాం నాయుడు ప్రయత్నం
- ♦ గతంలోనూ వైసీపీ ప్రచార వాహనంపై దాడి
- ♦ దగ్గుపాటి చుట్టూ రౌడీ షీటర్లు, నేరచరితులే
- ♦ పోలీసులు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

అనంతపురం ,మే 01(వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ అనంతపురం అసెంబ్లీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. దగ్గుపాటి ప్రోత్సహం వల్లే అనంతపురం రూరల్ పంచాయతీలో వైసీపీ నేత నగేష్‌పై జయరాం నాయుడు, అతడి అనుచరులు హత్యకు యత్నించారని ఆరోపించారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాకే చంద్ర మాట్లాడారు. అనంతపురం నియోజకవర్గంలో రౌడీ షీటర్లను దగ్గర చేర్చుకుని ఎక్కడైతే తమ పార్టీ బలంగా ఉందో అక్కడి నేతలను తుదముట్టించాలని దగ్గుపాటి ప్రసాద్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కొత్త సంస్కృతిని దగ్గుపాటి తీసుకొచ్చారని అన్నారు. ఇందులో భాగంగానే వైసీపీ నేత గుజ్జల నగేష్‌పై జయరాం నాయుడు, అతడి అనుచరులు దాడి చేశారన్నారు. గతంలో వైసీపీలో ఉండి లబ్ది పొందిన జయరాం నాయుడు..ఇటీవల టీడీపీ చేరి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. వైసీపీ కార్యకర్తలు ఎవరూ రూరల్ పంచాయతీలో ఉండకూడదన్న లక్ష్యంతో జయరాం నాయుడు ఉన్నాడని, తాను ఏ పార్టీలోకి వెళితే అందరూ అదే పార్టీలోకి చేరాలన్న ఆలోచనతో ఉన్నాడన్నారు. ఇటీవల రూరల్ పంచాయతీలో వైసీపీ ప్రచార రథంపై కూడా దాడి చేశారని, అదేవిధంగా ఓటరు జాబితా పరిశీలిస్తున్న క్రమంలోనూ దాడులకు పాల్పడ్డారన్నారు. వైసీపీలో గుజ్జల నగేష్ బలంగా ఉన్నాడని తెలిసి అతడిని అంతం చేయడానికి ప్రయత్నించారని అన్నారు.




అనంతపురం టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్.. వైసీపీ నేత భూమిరెడ్డి ప్రసాద్‌రెడ్డి హత్య కేసులో నిందితుడని గుర్తు చేశారు. ఎంతో సామరస్యంగా, ప్రశాంతంగా ఉన్న అనంతపురంలో ఇలాంటి ఘటనలు జరగడం మంచిది కాదన్నారు. రౌడీలు, దౌర్జన్యకారులను రెచ్చగొట్టి ఇలాంటి దాడులకు దగ్గుపాటి పాల్పడుతున్నాడని తెలిపారు. జగన్‌ను చంపితే ఏమవుతుందని సాక్షాత్తూ చంద్రబాబే చెబుతన్నారని, దగ్గుపాటి వంటి లీడర్లు కూడా అదే కోవలో పయనిస్తున్నారని మండిపడ్డారు. అనంతపురం ప్రజలు ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలన్నారు. హత్యాయత్నం ఘటనపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వైసీపీ నేతలు పెన్నోబిళేసు, రిజ్వాన్, కమల్, గుజ్జల శివయ్య, గోగుల పుల్లయ్య, తిక్కయ్య, గఫార్, అంజి, ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండ ఎర్రజెండా...

**సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ..**
**సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు**

అనంతగిరి, మే 1(వుదయం ప్రతినిధి)కార్మికులకు అండ ఎర్రజెండా అని అనంతగిరి సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి, అన్నారు. అనంతగిరి మండల కేంద్రంతో పాటు, మండలంలోని శాంతినగర్ గ్రామం లో మేడే సందర్భంగా సిపిఐ, ఏఐటియుసి జెండా ఆవిష్కరణలు జరిగాయి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టుల ద్వారానే అవుతాయని ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని వారన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కేంద్రం బిజెపి అధికారంలో ఉండి పేద ప్రజల పైన అనేక భారాలు మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వారన్నారు. మేడే సందర్భంగా వివిధ గ్రామాలలో కార్మికులు పండగ దినముగా పాటిస్తూ ఊరేగింపులు ర్యాలీలు నిర్వహిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నారని రాబోయే రోజుల్లో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మికులు కదిలి రావాలని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్మిక సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు లాల్ సాహెబ్, గ్రామ కార్యదర్శి నాగభద్రం, మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు రవి, డేగ వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.



# అనంతకు నీరా'జనం'

■ఎన్నికల ప్రచారంలో వైసీపీ శ్రేణుల జోష్
■ 23వ డివిజన్‌లో హోరెత్తిన 'ఇంటింటికీ వైసీపీ'
■గజమాలతో స్వాగతం.. కీలుగుర్రాలతో కోలాహలం
■ఎద్దుల బండిపై ర్యాలీగా వెళ్లిన అనంత
■వైసీపీ మేనిఫెస్టో, అనంత అభివృద్ధిని ఇంటింటికీ వివరించిన నేతలు
■వైసీపీ నేత నగేష్‌పై హత్యాయత్నం ఘటనపై స్పందించిన అనంత
■ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎన్నికల కమిషన్‌కు వినతి
■అనంతలో ఎన్నికలపై డీఐజీ, కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించాలి
■టీడీపీ అభ్యర్థి ఓ హత్యకేసులో నిందితుడు.. ప్రజాక్షేత్రంలోనే బుద్ధిచెబుతాం



అనంతపురం, ,మే 01(వుదయం ప్రతినిధి): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో అనంత వెంకటరామిరెడ్డి దూకుడు పెంచారు. మరో 13 రోజుల్లో పోలింగ్ ఉండడంతో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంతో వైసీపీ శ్రేణులు హోరెత్తిస్తున్నారు. తాజాగా బుధవారం 23వ డివిజన్‌లో అశేష జనవాహిని మధ్య అనంత వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. కీలుగుర్రాలతో కోలాహలం ఓ వైపు.. గజమాలతో స్వాగతాలు మరోవైపు కొనసాగగా ఎద్దుల బండిపై ఎమ్మెల్యే అనంత నిలబడి ఫ్యాన్ గుర్తును చూపిస్తూ ముందుకు సాగారు. పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు తరలివచ్చి 23వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి వైసీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా అనంత వెంకటరామిరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా శంకర నారాయణను గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఐదేళ్లుగా అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులతో రూపొందించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లాడారు. "ఈ ఎన్నికలు జగన్ విశ్వసనీయతకు, చంద్రబాబు మోసానికి మధ్య జరుగుతున్నవి. గతంలో 2014లో ఇదే చంద్రబాబు, బీజేపీ, జనసేన కలిసి హామీలు ఇచ్చాయి. ఆ తర్వాత అధికారంలోకి రాగానే మేనిఫెస్టోను కూడా మాయం చేశారు. 2019లో జగన్ మేనిఫెస్టో విడుదల చేసి ఐదేళ్లలో 99 శాతం అమలు చేశారు. ఈ రోజు సాధ్యమైన హామీలను మాత్రమే మేనిఫెస్టోలో పెట్టాం. అమ్మ ఒడి పథకాన్ని రూ. 17 వేలు, రైతు భరోసాను రూ. 16 వేలకు పెంచారు. నవరత్నాలన్నీ మెరుగైన రీతిలో ఇంటింటికీ అందజేస్తాం. అనంతపురంలో క్యాన్సర్ కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. టీడీపీ, జనసేన మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం పథకం కర్ణాటక, తెలంగాణలో విఫలమైంది" అని ఎమ్మెల్యే అనంత చెప్పారు.

టీడీపీ అభ్యర్థి హత్యకేసులో నిందితుడు ...

తెలుగుదేశం పార్టీ తరఫున అనంతపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి ఓ హత్య కేసులో నిందితుడని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అనంతపురం రూరల్ పంచాయతీలో వైసీపీ నేత నగేష్‌పై హత్యాయత్నం చేసిన ఘటనపై అనంత స్పందించారు. "అనంతపురం ప్రశాంతమైన నగరం.. ఈ రోజు ఓటమి తప్పదని గ్రహించి టీడీపీ నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రూరల్ పంచాయతీలో వైసీపీ నేత నగేష్‌ను హత్య చేయడానికి ప్రయత్నించారు. కళ్లలో కారం చల్లి మారణాయుధాలతో దాడి చేశారు. చేతులు విరిగిపోయే పరిస్థితి వచ్చింది. ఇలాంటి ఘటనలు అనంతపురంలో ఎన్నడూ జరగలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఐదేళ్లుగా నగరంలో ఎంతో ప్రశాంతంగా ఉంది. మరోసారి వైసీపీ అధికారంలోకి రావడం ఖాయం. వైఎస్ జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు భయపడుతున్నారు. ఎన్నికలను ప్రశాంతంగా ఎన్నికలు జరపాలని ఎన్నికల కమిషనర్, డీఐజీ, కలెక్టర్, ఎస్పీలను కోరుతున్నాం. అనంతపురంలో వయెలెన్స్‌కు తావు లేదు. టీడీపీ అభ్యర్థి గత చరిత్ర నేరమయం. హత్య కేసులో నిందితుడు. అతడి చుట్టూ కూడా నేరచరితులు ఉన్నారు. ఇలాంటి వారికి ప్రజాస్వామ్య పద్ధతిలోనే గుణపాఠం చెప్పి అనంతపురంలో వైసీపీ జెండాను మరోసారి ఎగరేస్తాం" అని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు

# పది ఫలితాలలో డిస్నీల్యాండ్ విద్యార్థుల విజయభేరి!

■ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన డిస్నీల్యాండ్ విద్యార్థులు.!
■విద్యార్థులను అభినందించిన యజమాన్యం.!






హనుమకొండ, మే 01(వుదయం ప్రతినిధి) : హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ - టెక్నో పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో డిస్నీల్యాండ్ విద్యార్థుల విజయభేరి మోగించారు. నాలుగు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. విద్యార్థులను యజమాన్యం అభినందించారు. పరీక్షకు హాజరైన మొత్తం 122 మంది విద్యార్థులలో 10/10 జీపీఏ ర్యాంకులు సాధించిన విద్యార్థులు నలుగురు మట్ట ప్రణీత్ యాదవ్, భూమ యశ్వంత్, మిట్టపల్లి శ్రీకాంత్, జాడి భవ్య, అలాగే 6 గురు విద్యార్థులు 9.8 జిపిఏ, 10 మంది 9.7 జిపిఏ, 11 మంది 9.5 జిపిఏ, 8 మంది 9.3, 16 మంది 9.2 జిపిఏ తో 12 మంది 9.0 జిపిఏ తో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ముఖ్య సలహాదారులు డి. మల్లయ్య, డి.సదయ్య, బి.లక్ష్మీనివాసం కరస్పాండెంట్ బి. శోభారాణి, డైరెక్టర్లు డి. రాకేష్ భాను, డి. దినేష్ చందర్ హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటుగా, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, పాఠశాల యజమాన్యాని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# ఘనంగా సుందరయ్య 111వ జయంతి వేడుకలు.!



హనుమకొండ, మే 01(వుదయం ప్రతినిధి) : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ్ నగర్ లోని జిల్లా ఆఫీసులో సుందరయ్య 111జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ తరం యువతకి సుందరయ్య గారి జీవితం ఎంతో స్ఫూర్తిదాయకం%ఖఃూా %ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి%ఖఃూా% జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరై వ మా ట్లా డ ు తూ ఈ రో జు ప్రపంచవ్యాప్తంగా మే డే కార్యక్రమాన్ని కార్మికుల ఐక్యతని ,కార్మికుల, యొక్క హక్కులని, కార్మికుల యొక్క వ్యతిరేక విధానాలని గుర్తు చేసుకుంటూ కార్మికులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని నిర్వహించే "మేడే" నే కార్మికుల పండుగ దినోత్సవం గా కార్మికులు భావిస్తారు కానీ ఈరోజు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి జయంతి కార్యక్రమం కూడా భారతదేశ స్వతంత్ర పోరాటంలో 14 సంవత్సరాల బాలునిగా పాల్గొని భారతదేశం స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజలందరూ ఎలా జీవించాలి అని తన చివరి శ్వాస ఉన్నంతవరకు కమ్యూనిస్టు ఉద్యమంలో కార్మికుల, కర్షకుల శ్రామికుల, వ్యవసాయ కూలీల, రైతు కూలీల, సమస్యల కోసం కనీస వేతనం, కోసం వారి యొక్క కుల వివేక్షత అంటరానితనం నిర్మూలించ బడాలని అని అనునిత్యం తన జీవితాన్ని త్యాగం చేసి సుందర్ రామిరెడ్డి గా ఉన్న పేరును సుందరయ్య.. గా మార్చుకొని పిల్లలను కంటే ఎక్కడ స్వార్థం వస్తదో అని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన నిడా %శీ%బర నిస్వార్థ ,పరుడైన సుందరయ్య గారి గురించి ఎన్ని చెప్పినా తక్కువనే తను దళితులని మంచినీళ్ళ బావిలా దగ్గరికి రానివ్వకుండా అలాగే కూలి వేతనం సరియైన పాత్రతో ఇవ్వని పరిస్థితులు తన ఇంటి నుండే జరుగుతున్న వివక్షత రూపాలని దృష్టిలో పెట్టుకొని మొట్టమొదటగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని భారతదేశంలో నిర్మాణం చేపట్టి శ్రామికుల కోసం, కష్టజీవుల, కోసం ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ పార్లమెంటుకు సభ్యునిగా సైకిల్ మీద వెళ్లి ఎంతో మందికి ఆదర్శవంతంగా జీవించిన తన జీవితం ఇప్పుడున్న యువతకి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఉండాలని ఆయన అన్నారు అప్పుడు మాత్రమే కష్టజీవులు, కార్మికులు, ఐక్యంగా ముందుకు సాగుతారని ఈ యొక్క ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సరైన అవగాహనతో పోరాటాలని రూపకల్పన చేసి కార్మికుల హక్కులను సాధించుకోవడం కోసం సుందరయ్య గారి స్ఫూర్తితో ముందుకు సాగాలైన కోరారు ఈ యొక్క జయంతి కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ ,రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి హర్షం రామ్ కి ,జిల్లా కమిటీ సభ్యులు కోడేపాకసదానందం తదితరులు పాల్గొన్నారు.

# సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై వ్యాసరచన చేపట్టాలి!

## – ఉపకులపతి రమేష్



హనుమకొండ, మే 01(వుదయం ప్రతినిధి) : సమాజం ఆర్థికంగా, సామాజికంగా, వ్యవసాయం తదితర రంగాలలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు వ్యాస రూపంలో రచనలు చేపట్టాలని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగం అధ్యాపకుడు డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి వ్యవసాయ, విద్య ,వైద్య, సామాజిక రంగాలపై రాసిన వివిధ పత్రికలలో పచురితమైన వ్యాసాల సంపుటి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుస్తకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో నేడు నెలకొన్న అనేక రుగ్మతులను వెలికి తీసి వ్యాస రూపంలో ప్రపంచానికి తెలియజేయడానికి అధ్యాపకుడు నిరంతరం కృషి చేయాలని, ముఖ్యంగా సామాజిక శాస్త్రాల అధ్యాపకులకు సమాజం పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. సుంకరి జ్యోతి మాట్లాడుతూ సామాజిక విషయాలను ఎక్కువగా ఫోకస్ చేస్తూ ఆదిరెడ్డి రచించిన రచనలు ముందు తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. మారిన కాల పరిస్థితిలో లో విద్య వైద్య ఆర్థిక రంగాలు ఎదురవుతున్న సమస్యలు వ్యాసరచన లో పేర్కొనడం గమనించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన చేసిన డాక్టర్ ఆదిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎదురవుతున్న ముఖ్యంగా వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ రచన ప్రధానంగా ఉందన్నారు. ఏది ఏమైనా సమాజ రుగ్మతులను బయటికి తీసుకురావడం రచయితగా తన బాధ్యతను నిర్వహించినానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, సీనియర్ అధ్యాపకులు అంజన రావు, డాక్టర్. కర్ణాకర్, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ శేషు, డాక్టర్ శ్రీలత, డాక్టర్ మాధవి, డాక్టర్ రాంబాబు, డాక్టర్ సుచరిత, డాక్టర్ నాగయ్య, డాక్టర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో కాంగ్రెస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



మర్రిగూడ, మే 01, (వుదయం ప్రతినిధి) : మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య ఆధ్వర్యంలో గడప గడపకి ప్రచారం నిర్వహించారు. భువనగిరి లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని బాలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మాస నీలిమ చంద్రశేఖర్, పొనుగుంటి శేఖర్, పంతంగి సుధాకర్, వెంకటంపేట చంద్రయ్య, పగడాల పెద్ద అంజయ్య, ఎడ్ల ముత్తయ్య, సిలువేరు చంద్రయ్య, వెంకటయ్య పొనగంటి అంజయ్య, ఎండి బాబా, ఒంపు యాదయ్య, ఆలేటి జంగయ్య, పగడాల యాదయ్య, లక్ష్మయ్య, వంపు శరణ్ గ్యార యాదయ్య, పిడిగం వెంకటేష్, పల్లె మల్లేష్, గొట్టిముక్కుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 138వ మేడే స్ఫూర్తితో బిజెపిమోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక కర్షక హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం

## –ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు పిలుపు.





కొత్తగూడ మే 01 (వుదయం ప్రతినిధి ):138వ మే డే ను పురస్కరించుకొని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా కొత్తగూడ లో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు అనుబంధ కార్మిక సంఘాలైన హమాలీ, మెకానిక్, ఆటో యూనియన్ ల ఆధ్వర్యంలో కొత్తగూడ, లాడాయిగడ్డ, ఓటాయి, సాదిరెడ్డి పల్లి, పోగుళ్లపల్లి గ్రామాలల్లో మేడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కొత్తగూడ లో మేడే అరుణ పతాకాన్ని ఐఎఫ్టియు అనుబంధం మెకానిక్ యూనియన్ కొత్తగూడ అధ్యక్షులు మెకానిక్ కృష్ణ ఆవిష్కరించరు. అనంతరం తాళ్ల పెల్లి ప్రభాకర్ (రాయుడు) అధ్యక్షతన జరిగిన సభలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాద బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న హిందుత్వ పాసిజానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. చికాగో అమరవీరుల నుండి అనేక ప్రజా పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను హరించి వేస్తూ చట్ట సవరణల పేరుతో కార్మిక కర్షక పౌర ప్రజాస్వామిక హక్కులను హరించి వేస్తున్న హిందుత్వ పాసిజానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు. అన్ని వర్గాల ప్రజలందరూ ఐక్యంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని పాసిస్టు బిజెపిని దాని మిత్రపక్ష పార్టీలను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లోఓడించాలని వారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ నాయకులు సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకులు వై. యుగేందర్, ఇ. శ్రీశైలం, మల్లు రెడ్డి, పెట్రోల్ బంక్ కార్మికుడునవీన్,లావణ్య వెంకన్న, యుద్ధం. రాజు, పిట్టలదేవేందర్, సాంబయ్య, కంగాల పాపయ్య, చింతకాయల రామ్ లక్ష్మణ్, నవీన్, నారాయణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 138 వ మేడే ఉత్సవాలు



యాదాద్రి భువనగిరి / మే 1 వుదయం ప్రతినిధి : మోత్కూర్ మండలంలోని పాలడుగు, రాగిబావి, దత్తప్పగూడెం, గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 138 వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, మామిడి కృష్ణ, శాఖ కార్యదర్శులు, పిట్టల చంద్రయ్య, ఎన్నం వెంకట్ రెడ్డి, మామిడి పద్మ, గానగాని అండాలు, వెంకటమ్మ, కలమ్మ, ట్రాక్టర్ యూనియన్ నాయకులు దడిపల్లి సుదర్శన్, పబ్బు హనుమయ్య, ముకేర్ల నరేష్, ముక్కాముల దొనకొండ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నర్సాపూర్, ,మే 01(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామంలో రోడ్డు ప్రమాదంలో 20 నెలల బాలుడు మరణించగా వారి కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి, కౌడిపల్లి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం.!

## – సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

హసన్ పర్తి, మే 01(వుదయం ప్రతినిధి) : ప్రపంచంలో శ్రమ దోపిడీ లేని సమ సమాజాన్ని నిర్మించుకొనుటకు మే డే స్ఫూర్తితో ప్రజా పోరాటాలలో శ్రామిక వర్గం పాల్గొని జాతీయ ప్రజాతంత్ర విప్లవానికి దోహదపడాలని నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మోతే లింగారెడ్డి బి కే యం యు జాతీయ నాయకులు పిలుపునిచ్చారు బుధవారం రోజున హసన్పర్తి మండలంలో గ్రామ గ్రామాన ఎర్రజెండాలను ఎగురవేసి మేడే 138వ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు ప్రజా పోరాటాలలో కార్మిక వర్గం చైతన్యంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు వంగపాడు గ్రామంలో మేడే జెండాను నేదునూరి జ్యోతి ఎగురవేసి మాట్లాడినారు దోమ రాకేష్ మధు న జ్యోతి దాసు ఎర్ర నాగరాజు ఎర్ర కుమారస్వామి నేదునూరి రాజమౌళి వీరబోయిన తిరుపతి పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన అష్టా గ్రామ అమ్మాయి 10/10 జీపీఏ..



ముధోల్, మే1 (వుదయం ప్రతినిధి) పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ నేపథ్యంలో ముధోల్ మండలంలోని అష్టా గ్రామానికి చెందిన రావుల పోశెట్టి సునీత (మాజీ సర్పంచ్) దంపతుల కూతురు రావుల నవ్యశ్రీ కడెం మండలంలోని నచ్చనేల్లాపూర్ టిఎస్డబ్ల్యూఆర్జెసి గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది. అయితే మంగళవారం విడుదలైన ఫలితాల్లో 10/10 %ుాూా% సాధించి అందరి మన్ననలు ప్రశంసలు పొందుతుంది. ఈ సందర్భంగా నవ్యశ్రీ మాట్లాడుతూ.. ప్రతిరోజు స్టడీ అవర్స్ ఉదయం సాయంత్రం ఉండేవని, వాటితో పాటు కోడింగ్ అకాడెమీలో కోడింగ్ చేస్తూ ప్రత్యేక గైడెన్స్ సూచనలతో పదవ తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించానని వెల్లడించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీలో చేరికలు



యాదాద్రి భువనగిరి / ,మే 01(వుదయం ప్రతినిధి): మోత్కూర్ మున్సిపాలిటీ బుజులపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పసునూరి యాదయ్య గౌడ సంఘం అధ్యక్షులు తీగల శ్రీధర్ మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం డైరెక్టర్ పసునూరి యాదమ్మ దూదిమెట్ల తిరుపతిరెడ్డి చిప్పలపల్లి కృష్ణ తదితరులు బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య ఏనుగు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వారసత్వ పాలనకు వ్యతిరేకంగా అవినీతి లేని పరిపాలన భారతదేశాన్ని అభివృద్ధి చేసి ప్రపంచంలోనే దేశానికి గొప్ప గుర్తింపు తెచ్చిన మహానేత నరేంద్ర మోడీ పాలనను చూసి పార్టీలోకి చేరుతున్నామని వారు తెలిపారు.

# చింతగూడ రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



జన్నారం,మే 1(వుదయం ప్రతినిధి) మండలంలోని చింతగూడ గ్రామ రజక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.బుధవారం రోజున గ్రామ నాయకుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సట్ల సత్తన్న, ఉపాధ్యక్షులుగా పున్నం రాజన్న, కార్యదర్శిగా చిలిమల శేఖర్,సలహాదారుడు రాజన్న,తిరుపతి,మల్లేష్, చంద్రయ్య,లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినయ్ కుమార్, శ్రీ లక్ష్మీదేవి ఆలయ కమిటీ చైర్మన్ బీర్పూర్ మల్లేష్,వార్డ్ మెంబర్స్ పానుగంటి శ్రీనివాస్,గ్రామ పెద్దలు సుతారి లచ్చన్న,ఆరే శిరీష్ కుమార్,మంద గణేష్, అజ్మీరా బద్రీనాయాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రచారం



ముధోల్, మే 1(వుదయం ప్రతినిధి ):కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా ముధోల్ తో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీంతో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన విషయాన్ని తెలియజేస్తూ మద్దతు కోరుతున్నారు. కాంగ్రెస్ పారడ్జీ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పాతంగే,వాహజ్, గోవింద్ పటేల్,అజీజ్,గౌతమ్,దిగంబర్, కిష్టయ్య, గజేందర్, వాహజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

**నేటి గిరిజన విజయభేరిని విజయవంతం చేయండి**



వెల్దండ మే 1 (వుద యం ప్రతినిధి) నాగర్ కర్నూల్ పార్లమెంటరీ బీ ఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని, విద్యావేత్త మాజీ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ గెలిస్తే పార్లమెంట్లో సమస్యల పై గళం ఎతు తారని నేడు ఆమనగల్ పట్టణంలో లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే గిరిజన భేరికి మండలంలోని అన్ని తాండాలలో గిరిజలంతా ఏకమై కదలిరావాలని బీ ఆర్ఎస్ నేతలు మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్, నాగులు నాయక్ పిలుపునిచ్చారు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు సమావేశంలో నాయకులు అంజి నాయక్, సాధ్యనాయక్, హనుమంతు నాయక్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ,మే 01(వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణం మేడే వేడుకల్లో భాగంగా ఇందిరాగాంధీ కూడలిలో ఆటోకార్మికులు, రిక్షా కార్మికులు, వివిధ కార్మిక యూనియన్ల ఆద్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల దినోత్సవం జరుపుకున్న ఉపాధిహామీ కూలీలు





ముధోల్, మే1 (వుదయం ప్రతినిధి) శ్రమ దోపిడీని నిరసిస్తూ కార్మికుల శ్రమకు తగ్గ వేతనం లభించాలని పోరాడి సాధించిన విజయ ఫలితమే కార్మికుల దినోత్సవం (మేడే ). బుధవారం మండల కేంద్రంలో ఉపాధిహామీ కూలీలతో పని ప్రదేశం వద్ద ఈజీఎస్ సిబ్బంది మేడే ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. కార్మికుల ఐక్యత ప్రతి నిత్యం కొనసాగాలని పలువురు సూచించారు. కార్మికులు (అన్ని రంగాల్లోని)ఐక్యంగా ఉంటూ తమ సమస్యలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ఉంటేనే అది సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో సాంకేతిక సహాయకులు యోగేష్, దాస్, శ్రీ లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం



నిర్మల్ జిల్లా తనూర్ మండలం మే 01 (వుదయం విలేఖరి) మండలంలోని హిప్నెల్లి, హిప్నెల్లి తాండ, దౌలతాబాద్, కర్బాలా, జవులా బి తోండాల గ్రామాల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సుగుణక్క గారి ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ భాయ్ రాజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ప్రజలకు 2 యూనిట్ కరెంట్ ఫ్రీగా ఇస్తుంది. అలాగే మహిళలకు ఉచిత బస్సు 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా ఇలాంటి ఎన్నో పథకాలు మనకు ఉచితంగా ఇస్తుంది కావున మే 13న మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు హున్గాందే పూండ్లిక్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాషెట్టి సాగరబాయిరాజన్న, మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్, లస్మన్న, నాయకులు సదాశివ పటేల్ , రాయమల్, కైలాస్, అనిల్, సంతోష్, దత్తురాంపటేల్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 3న సిరిసిల్లలో కాంగ్రెస్ జనజాతర సభాప్రాంగణాన్ని పరిశీలించిన వెలిచాల



కరీంనగర్, మే 01,(వుదయం ప్రతినిధి):పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఈ నెల 3న సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ జన జాతర పేరతో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరు కాబోతున్నారని తెలిపారు. ఈ మేరకు ఆయన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, స్థానిక పోలీస్ అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ను పరిశీలించారు. సభ జరిగే తీరు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై చర్చించారు. ఈ సభకు భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని రాజేందర్ రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మండలంలోని దేవునూరు గ్రామంలో ఘనంగా మేడే వేడుకలు.





ధర్మసాగర్ ,మే 01(వుదయం ప్రతినిధి): ఈరోజు దేవునూరు గ్రామంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజంలోని అసమానతలకు సామాజిక రుగ్మతలకు సామాజిక వివక్షతలకు, దోపిడీకి, విముక్తి కలగాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ విప్లవోద్యమం ఒక్కటే పరిష్కార మార్గం అని, కార్మిక, కర్షక వర్గ పోరాటాలలో ధైర్యంగా ముందుండి పోరాడాలని ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండి సాజిద్, ఉపాధ్యక్షులు నాగపురి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి గాదె అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి ఎం డి యూసఫ్, కోశాధికారి మర్రిపెల్లి రాములు, ప్రచార కార్యదర్శి రాపాక రాజు కొలువుల బీరయ్య, రాజు గారి రఘు, కుమార్ సది పాష తదితరులు పాల్గొన్నారు.

# కుల, మత,ప్రాంతాలుగా, కార్మిక వార్గన్ని చీల్చే కుట్ర

**బ్రాహ్మణీయ,మనువాద,దళారి దోపిడీ పాలక వర్గాల కుట్రలను తిప్పి కోటండి**

**సిపిఐ ( యం ఎల్) సీపీ రెడ్డి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు**




రాజమండ్రి వే 1 : కుల, మత,ప్రాంతాలుగా, కార్మిక వార్గన్ని చీల్చే కుట్ర జరుగుతుందని, బ్రాహ్మణీయ,మనువాద,దళారి దోపిడీ పాలక వర్గాల కుట్రలను తిప్పి కొట్టాలని సిపిఐ ( యం ఎల్) సీపీ రెడ్డి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు.అంతర్జాతీయ శ్రామిక కర్మికా 138 వ మే డే వారోత్సవాల్లో %×ఖీఖ%( శ్రామిక స్పందన) పిలుపులో భాగంగా రాజమండ్రి లో జరిగిన కార్యక్రమం లో జరిగిన కార్మిక ర్యాలీ,బహిరంగ సభలో సిపిఐ( యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక చరిత్రలో కార్మికుల హక్కుల కోసం రక్తం చిందించి హక్కులను సాధించిన రోజే మే డే అని చికాగో నగరంలో హే మార్కెట్లో మరణించిన కార్మికులకు విప్లవ జేజేలు తెలియ జేశారు ,ప్రస్తుతం అమెరికా సామ్రాజ్య వాదం,కార్పొరేట్ కంపెనీలకు వ్యే తిరేకంగా ప్రపంచ కార్మిక వర్గం సామ్రాజ్యం వదం,కార్పొరేట్ కంపెనీల దోపిడికై మరియు సమసమాజం నిర్మాణం కోసం మీ ఎల్ టెంట్ పోరాటాలు నిర్వహించాలి అన్నారు ,ఒక్క పక్క ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా సామ్రాజ్య వాదం తన ఆయుధాల వ్యాపారం ,తృతీయ ప్రపంచాల దేశాలు తమ చెప్పు చేతుల్లో ఉంచుకునేదుకే దేశాల మధ్య అంతర్యుద్ధం కొనసాగిస్తూ లక్షల మంది అమాయక ప్రజలను ఉద్దలతో పొట్టన పెట్టుకుంటూనే ఉన్నారు ,వియత్నాం,కొరియా, ఇరాక్,లిబియా,యుగోస్లేవియా,అపగనిస్తాన్ మరో పక్కఉక్రెయిన్, రష్యా,ఇజ్రాయేల్,పాలిస్తాన్ మధ్య భయంకర ఉద్దం జరుగు తుందన్నారు.ఈ ఉద్దాలు అని ప్రపంచ పోలీసు ,ప్రపంచ మార్కెట్ తన గుప్పిట్లో ఉంచుకోవడం కోసం అమెరికా సామ్రాజ్య వాద%శీ% కొనసాగిస్తున్న ఉన్మాదం వీటికి వ్యతిరేకంగా ప్రపంచ కామ్యూనిస్ట్ లు ఐక్య ఉద్యమాలను నిర్మించాలన్నారు ,నరేంద్రమోడీ తన త్యాప దార్లు అందరూ అమెరికా సామ్రాజ్య వాద కంపిణీల కోస వే పనిచేస్తున్నారన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ కార్పొరేట్ కంపెనీలకు అమ్మివేయడం ,అపారమైన ముడిసరుకు కల్గిన అడవులను పెద్ద కంపిణీలకు దారాదత్తం చేయడంఅడవులలో ఉంటున్న ఆదివాసీలను మావోయిస్టుల పెర్ల మీద చంపి వ్యేయడం జైలో వ్యేయడ %శీ% హక్కుల కోసం పొరతున్న ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తల ను దేశద్రోహం,నక్సలైట్ కేసులు నమోదు చేసి జైల్లో నిర్భంది%శీ% చడం దారుణమని విమర్శించారు.దళితులు, ఆదివాసీలు,ముస్లిం లను రెండవ శ్రేణిపౌరులుగా చూడడం వారిపై భౌతిక దాడులు చేయడంబ్రాహ్మణీయ, మనువాద దళారి %తీం ఎవా% ,విశ్వ హిందూ, ధర్మం కోసమే అంటూ ఒకే దేశం,ఒకే ప్రజా,ఒకే రాజ్యం ,కోసం పనిచేస్తూ అన్నదమ్ముల ఉంటున్న భారత దేశ ప్రజలను కులం మతం, ప్రాంతాల పేరుతో విడగొడుతూ ,కార్మికుల కోసం 4 లేబర్ కోడ్లు,రైతులకు కనీస మద్దతుధర ఇవ్వకపోవడం బీజేపీ యొక్క దుర్మార్గం వీటన్నిటికీ విప్లవ ఉద్యమాలే శేరన్యమేఈ కార్యక్రమలో, సిపిఐ(యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ కార్యదర్శి సహదేవ్,పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సంజీవ్ ,మహిళా సంఘం నాయకులు సంపంగి పద్మ క్క సత్యం,తదితరాలు పాల్గొని ప్రసంగించారు

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు కష్టాలు ఉండవు



గుమ్మడిదల మండలంలో,మే 01(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరువు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో గుమ్మడిదల మండలం లోని మొల్లగూడెం, వీరారెడ్డి పల్లి, రాంరెడ్డిబాయి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసే సేవల కోసం ఆరు గ్యారెంటీల అమలు తీరును కాంగ్రెస్ కే ఓటు ఎందుకు వేయాలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి గాంధీ కుటుంబం ఎంతగా రుణపడిందో మెతుకు సీమను సస్యశ్యామలంగా మార్చి దేశమే గర్వించ దగిన విధంగా దేశంలోనే అత్యధిక పారిశ్రామిక వాడలను తీసుకువచ్చిన ఘనత రైతుల చేత దేశానికే అన్నం పెట్టే రైతాంగ%శీ% సృష్టించిన మెతుకు సీమ మెదక్ గడ్డ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి బహుమతి ఇవ్వాలని కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు. గడపగడపకు కాంగ్రెస్ కరపత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎఐసిసి కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, జిల్లా యువజన నాయకుడు ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, దేవుని చెరువు నర్సింలు, కానుకుంట తాజా మాజీ బేకు నీలమ్మ, ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఆర్ ఆర్ అపార్ట్మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



కరీంనగర్, మే,1(వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా కేంద్రం జ్యోతినగర్ లోని ఎస్ ఆర్ ఆర్ అపార్ట్మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వల్లపు రెడ్డి వంశీ కృష్ణ, ఉపాధ్యక్షులుగా కోట దామోదర్ రెడ్డి, కార్యదర్శిగా సింగిరెడ్డి కమలాకర్ రెడ్డి, కోశాధికారిగా గోనే హనుమంతరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ జయకృష్ణ, నాసాని వెంకటేశ్వర్లు, కె.భాస్కర రావు, రాజేశం,సుబ్బారెడ్డిలను ఎన్నుకున్నారు. ఎలక్షన్ ఆఫీసర్ గా పెద్దిరెడ్డి వ్యహరించారు. ఇటీవల మృతి చెందిన నాసాని వెంకటేశ్వర్ల సతీమణి నాసాని ఇందుమతికి సభ్యులందరూ శ్రద్ధాంజలి ఘటించి తమ సానుభూతిని ప్రకటించారు.

# శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలి..

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన కార్మికులు..**



వెంకటాపురం మే 1( వుదయం ప్రతినిధి)వెంకపురం మండల కేంద్రము లో స్థానిక వేపచెట్టు సెంటర్ నందు సి ఐ టి యుఆధ్వర్యంలో" మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం సందర్భంగా సి ఐ టి యుమండల కార్యదర్శి కట్ల. నరసింహాచారి జెండా ఆవిష్కరణ చేశారు. జరిగిన కార్యక్రమానికి సి పి ఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గ్యానం.వాసు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి. శ్రీను ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ కార్మికులు చేస్తున్న పనికి తగిన వేతనం ఇవ్వాలని, కార్మికులకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు తగిన సదుపాయాలు కల్పించాలని,ప్రతి కార్మికునికి ఆరోగ్య భద్రత కల్పించాలని, డిమాండ్ చేశారు . ఆ రోజు కార్మికులకు, అసలైన పండుగ రోజు అని, కార్మికులు ఐక్యంగా ఉండి వారి హక్కులను కాపాడు కోవడానికి అందరు పాల్గొనాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్మిక నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన అలెటీ శ్రీనివాస్ గౌడ్

మిర్యాలగూడ, ,మే 01(వుదయం ప్రతినిధి): తట్టి అన్నారం ఆర్ కె నగర్ లో జై భీమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పవన్ సాయి హాస్పిటల్ ఎండి. డా. అలెటీ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని చలివేంద్రం ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మంచి కార్యక్రమాలు నిరవహిస్తున్న జై భీమ్ సొసైటీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సందీప్, బిక్షం, మల్లేశ్, ఎం కొటేశ్వర్లు పాల్గొన్నారు.

# జగిత్యాల "ఎల్ఐసీ" లో ఎగిరిన "ఎవోఐ" జెండా

## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు




జగిత్యాల మే 1( వుదయం ప్రతినిధి):జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో బుధవారం ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలను ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎవోఐ) జగిత్యాల శాఖ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు, ఏజెంట్లకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మే డే ఉత్సవాలు కార్మికులకు, కర్షకులకు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయని పేర్కొన్నారు. జగిత్యాలలో మొట్ట మొదటి సారిగా ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు జరుపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎఓఐ ప్రధాన కార్యదర్శి రేగొండ లక్ష్మి కాంతం, కోశాధికారి మహంకాళి ప్రభాకర్, చీఫ్ అడ్వైజర్ ఏనుగు గంగారెడ్డి ల ఆధ్వర్యంలో ఏజెంట్స్ అందరూ కార్మికులకు, శ్రేయోభిలాషులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, క్లియా డివో అక్కినపెల్లి చంద్ర శేఖర్, ఉద్యోగ సంఘ నాయకులు రాం ప్రసాద్, రిటైర్డ్ ఎంఈవో జల్ద అశోక్ తదితరులు కార్మికుల దినోత్సవం గురించి ప్రసంగించారు.

ఎవోఐ నాయకులు రౌతు నర్సయ్య, టి.రాజారెడ్డి, జి.రాజేశం, పుల్కం జలపతి, ఆనంద్ రెడ్డి, పుల్లూరి ఆంజనేయులు, తాటికొండ వినయ్, నల్ల మనోహర్, రవి, సతీష్, సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే కార్మిక దినోత్సవ వేడుకలు



వెల్దండ మే 1 (వుద యం ప్రతినిధి) ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో ఆ శాఖ కార్మికులు జెండా ఎగురవేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు ఇస్తూ స్వీట్లు పంచిపెట్టారు అధ్యక్షులు బంగారి, రాజు, విజేందర్, లక్ష్మణ్, రామకృష్ణ, నాగేష్, మాధవ్ తదితరులు పాల్గొన్నారుపెద్దాపూర్ గ్రామంలోమేస్త్రి సంఘం ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలను జరుపున్నారు గ్రామ సంఘం అధ్యక్షులు పోలే కృష్ణయ్య జెండా ఎగురవేశారు, ప్రధాన కార్యదర్శి కోశాధికారి రమేష్, తో పాటు మేస్త్రి సంఘం నాయకులు పాల్గొన్నారు

# పదవ తరగతిలో ఉత్తీర్ణత

## సాధించిన విద్యార్థిని అభినందించిన డి రమేష్ బాబు



(గద్వాల మే 01వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోనిఆర్యవైశ్య ముద్దుబిడ్డ కాకతీయ హై స్కూల్ నందు అభ్యసించిన పదవ తరగతి విద్యార్థి 2024 సంవత్సరం ఫలితాలలో డి సాహితీ 10/10 సాధించిన డి శోభ వీరేష్ శెట్టి కూతురు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని పెద్దనాయనా అయినటువంటి డి రమేష్ బాబు అభినందించారు అనంతరం డి రమేష్ బాబు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలు మొదటి మెట్టుగా భావించి ఉన్నత చదువులో కూడా మంచి నైపుణ్యం ప్రదర్శించి తమ తల్లిదండ్రులకు మన ప్రాంతానికి మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు

# ఎర్రజెండాతోనే కార్మికుల హక్కులు కాపాడబడుతాయి. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

కరీంనగర్, మే 01,(వుదయం ప్రతినిధి):ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులు చట్టాలను కాపాడేది ఒక్క ఎర్ర జెండాయేనని,భారత దేశంలో కార్మిక చట్టాలను మార్చే కుట్ర చేస్తున్న బిజెపి పరిపాలనను మార్చాల్సిన సమయం ఆసన్నమైందని,అందుకు యావత్ కార్మిక లోకం సిద్ధం కావాలని కార్మికులకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.138వ మే డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని తీగలగుట్టపల్లి రైల్వే గేటు వద్ద రైల్వే హమాలీ కార్మిక సంఘం ఏఐటియుసి వారు ఏర్పాటు చేసిన ఏఐటియుసి జెండాను చాడ వెంకటరెడ్డి ఎగురవేశారు.మేడే ఉత్సవాల్లో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్మికులకు పని గంటల వేలల్లో మార్పుల కోసం కార్మికుల హక్కుల కోసం,సమ్మె హక్కు కోసం అమెరికా లోని చికాగో నగరంలో 1886 లో లక్షలాది మంది కార్మికులు సమ్మె చేసి,అనేక మంది ప్రాణతర్పణంతో మే డే ఆరంభం అయిందని,ఆ స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా కార్మిక దినోత్సవం మేడే జరుపుకుంటున్నారని,నాటి నుండి నేటి వరకు ప్రపంచ




దేశాలతో ఉన్న అన్ని వర్గాలందరూ జరుపుకునే ఏకైక పండగ మే డే అని పోరాడి సాధించుకున్న హక్కుల ద్వారా నాడు కార్మికుల జీవితాల్లో వెలుగునిండిందని, వారి వారి పోరాటస్ఫూర్తితోనే భారత దేశంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక కార్మిక సంఘాలు నడుస్తున్నాయని నేటికీ కార్మికుల హక్కులు వేతనాలు పెట్టాలని కాపాడుకోవడానికి అనేక పోరాటాలు నిర్వహిస్తున్నదని వెంకటరెడ్డి అన్నారు.బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం లోని అనేక చట్టాలను మార్చాలని తీవ్ర ప్రయత్నం చేస్తుందని ప్రధానంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులకు వారి హక్కులకు భంగం కలిగిస్తుందని వాటన్నిటినీ కాపాడుకోవడం కోసం రానున్న రోజుల్లో కార్మికులంతా ఏకమై బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక లోకానికి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు బూడిద సదాశివ రైల్వే గూడ్స్ ట్రాన్స్ పోర్ట్ హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాశెట్టి లక్ష్మయ్య,కార్యదర్శి గాండ్ల రమేష్,ఉపాధ్యక్షులు దాసరి ప్రభాకర్,డైరెక్టర్స్ గండు మహేందర్, అయితం రఘుపతి,జెట్టి రాజు,బొద్దు శంకరయ్య,గాండ్ల రవీందర్, తంగాళ్లపల్లి రాజు,కశెట్టి శ్రీనివాస్, తంగాళ్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికుల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టాలి

## – జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ మే 1 ( )బీకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, అసంఘటిత కార్మికుల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేసారు అసంఘటిత కార్మికులకు ఒక నిర్దిష్ట వయసు తర్వాత నెలా నెలా జీవిత కాలం ఫించన్ సదుపాయం కల్పించాలని అన్నారు. హైదరాబాద్లోని మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలో జై స్వరాజ్ పార్టీ కార్మిక విభాగానికి చెందిన పెయింటర్స్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్మిక, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాము పోరాటం చేయడమే కాకుండా వివిధ రకాల కార్మిక సంఘాలు చేసే పోరాటాలకు మద్దతు ఇస్తామని కాసాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్య ఉన్నా తనను సంప్రదిస్తే సహకరిస్తానని చెప్పారు. కార్మిక సమస్యలు పరిష్కరిస్తేనే సమ సమాజ నిర్మాణం వైపు అడుగులు పడతాయని జై స్వరాజ్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు గోలుకొండ రత్నం అన్నారు. తమకు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న కార్మికుల వల్ల ఉపాధి దొరకడం లేదని, స్థానికులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పెయింటర్స్ సంఘం కమిటీ అధ్యక్షుడు గూడెం బిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సుగూరు శ్రీనివాస్, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఆర్ ఎస్ జే థామస్,పెయింటర్స్ కమిటీ ముఖ్య సలహాదారు మాటూరి కృష్ణ మోహన్, కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గంధమల్ల మోహన్ బాబు, ప్రధాన కార్యదర్శి ముక్క రాజు, ఉపాధ్యక్షులు జంగ శ్రావణ్ కుమార్, అమ్మన బోయిన నర్సింహా , సంయుక్త కార్యదర్శులు సిహెచ్ సుమన్, కొన్నె యల్లయ్య, జెర్రిపోతుల అశోక్, టి. మోహన్, కోశాధికారి ఇందిరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మికుల దినోత్సవం

శాయంపేట,మే 1,(వుదయం ప్రతినిధి) శ్రమని ఆయుధంగా మలుచుకుని తమ హక్కులను సాధించుకున్న కార్మికులకు గుర్తుగా జరుపుకునే కార్మిక దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఎం సి పి ఐ (యు) ఆధ్వర్యంలో నాలికె రాజమౌళి జెండా ఎగురవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు విద్య వైద్య పరంగా ప్రభుత్వాలు ప్రత్యేక రాయితీలు కల్పించాలని అన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో నాలికె సునీల్, సూర్య ప్రకాష్,అనిల్, వినయ్, వైనాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం కృషిబి

- కార్మికులందరికీ మేడే దినోత్సవ శుభాకాంక్షలుబి
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డిబి

శాయంపేట, మే01 (వుదయం ప్రతినిధి)రాష్ట్రంలో అన్ని వర్గాల కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు మారపెల్లి రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం మేడే దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. .శ్రమ దోపిడీని ఎదురించి శ్రమ శక్తిగ గెలుపొందిన గొప్పదినం మేడే అని అభివర్ణించారు. కార్మికుల చెమట చుక్క ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఫలాలని, సంపద సృష్టికర్తలు కార్మికులే అని అభిప్రాయపడ్డారు. కార్మికులు లేని ప్రపంచాన్ని ఊహించలేమని అన్నారు. తమ కష్టంతో ప్రగతి పూర్వక సమాజ నిర్మాణానికి చేయూతనిచ్చే శ్రామికుల హక్కులను కాపాడడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కార్మికులు వివక్షతకు గురయ్యారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులను కాపాడుకుని, వారి సంక్షేమానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం కార్మికులందరికీ మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి మారేపల్లి రవీందర్ రఫీ రాజు ప్రపంచ రెడ్డి శంకర్ పైడి తదితరులు పాల్గొన్నారు

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు

## . ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి మే 3 నుంచి 8 వరకు పోలింగ్ ప్రక్రియ. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాట్ల పరిశీలన.

కరీంనగర్, మే01(వుదయం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం కరీంనగర్ లోని జ్యోతి నగర్ సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల మూడవ తేదీ నుంచి 8వ తేదీ వరకు అర్హులైన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాన్ని కరీంనగర్లోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్, మానకొండూర్, నియోజకవర్గాల్లోని అర్హులైన ఉద్యోగులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో నీడ వసతి, తాగునీరు సౌకర్యం కల్పించాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. పోలింగ్ సందర్భంగా క్యాటగిరీ వైజ్ గా పోస్టల్ బ్యాలెట్స్ ను బండల్స్ గా చుట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కౌంటింగ్ చేసే సమయంలో ఇబ్బందులు ఎదురు కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తగా తగిన ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఉద్యోగులందరికీ ఆయా నియోజకవర్గాల వారీగా అధికారులు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు తలెత్తకుండా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవో కే మహేశ్వర్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, కరీంనగర్ రూరల్, అర్బన్ తహసీల్దార్లు నవీన్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు.



జగిత్యాల మే 01 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో ఆరుగురు కార్మిక సీనియర్ సిటీజేన్లను సన్మానించారు ఈ సందర్భంగా తెలంగాణ సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో చేపట్టిన సకల జనుల సమ్మెలో సింగరేణి ఆర్టీసీ కార్మికులతో పాటు అన్ని వర్గాల కార్మికులు కర్షకులు అండగా నిలిచారన్నారు అభివృద్ధిలో కార్మిక రంగానిది కీలక పాత్ర అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన చట్టాలను వివరించారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం పెన్షనర్ల జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్ సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి ఆశోక్ రావు సత్యనారాయణ దిండిగాల విఠల్ పట్టణ అధ్యక్షులు పి సతీశ్ రాజ్ కోశాధికారి సింగం గంగాధర్ గంగం జలజ బక్కశెట్టి లక్ష్మీ మొగులోజి విజయ ఎండి ఎక్బాల్ సయ్యద్ యూసుఫ్ యాకూబ్ హుస్సేన్ డేవిడ్ సామ సత్యం రావు చిట్ల గంగాదర్ సీనియర్ సిటీజేన్స్ కార్మిక కర్షక శ్రామిక వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు

# బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలి



నారాయణపేట జిల్లా మే 01 ( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా ను బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ధనుంజయ్ టింగల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ ఫండ్ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో నారాయనపేట్ ను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి మెమోరండం ఆఫ్ అండర్స్టాండింగ్ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని కౌమారదశ బాలలను గుర్తించి బడిబయట ఉన్న బాలలను పాఠశాలలో చేర్పించడం, గ్రామస్థాయిలో బాలిక గ్రూపు లు ఏర్పరిచి వారికి శిక్షణ ఇవ్వడం వారికి బాల్యవివాహాలు, బాల కార్మికులుగా మారకుండా ఉండేవిధంగా తయారు చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు.అలాగే బాలల హక్కులు, బాలలకు సంబంధించిన అన్ని చట్టాలపై అవగాహన కల్పించి బాలవివాహాల రహిత, బాల కార్మిక రహిత జిల్లాగా నారాయణపేట జిల్లా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, బచ్పన్ బచావో బాందోళన్ స్టేట్ కోఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ కాంతామణి



జన్నారం, మే1(వుదయం ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఏఎంసి డైరెక్టర్ అన్నే కాంతామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు పర్యాయాలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా, ఒకసారి మండల మహిళా అధ్యక్షురాలిగా పార్టీలో సీనియర్ నాయకులుగా అనేక పదవులలో కొనసాగినానని,బీఆర్ఎస్ పార్టీ కోసం చాలా కష్టపడి ద్వితీయ శ్రేణి నాయకురాలుగా కొనసాగుతున్న తనకు పార్టీలో సరైన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సమాచారం ఇవ్వలేదని,బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు ప్రచారానికి కూడా సమాచారం ఇవ్వలేదని ఆవేదనతో తనకు పార్టీలో సరైన గుర్తింపు లభించడం లేదని మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నాను ప్రకటించారు. తన రాజీనామా లేఖను మండల ప్రధాన కార్యదర్శికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

# కార్మికుల కోసం , పేద ప్రజల కోసం పుట్టిన జెండా ఎర్ర జెండా.

## సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు.



ఖమ్మం వే 01 (వుదయం ప్రతినిధి)::కార్మికుల కోసం పేద ప్రజల కోసం కష్టజీవుల కోసం పుట్టిన జెండా ఎర్రజెండా అని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు మేడే సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 29వ డివిజన్, 30 డివిజన్, అభినవ్ స్కూల్ దగ్గర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాలను సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ చికాగో నగరంలో కార్మికులు 18 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని అనేక ఫ్యాక్టరీలలో సుమారు 40000 మంది కార్మికులు పోరాటం చేస్తా ఉంటే ఆ పోరాటాన్ని అణిచివేయాలని ఆ ఫ్యాక్టరీల యజమాన్యాలు తుపాకీల తూటాలకు కార్మికులు ఎంతోమంది అమరులైనారు. ఆ తుపాకీ తూటాలు తగిలి తమ దేహం నుంచి కింద రక్తం వేరులే పారుతుంటే తమ ఒంటి మీద ఉన్న చొక్కాలు తీసి ఆ రక్తపు మడుగులో ముంచి పైకెత్తి ఇదే మా కార్మికుల జెండా బడుగు బలహీన వర్గాల జెండా పేదల కష్టాల జెండా ఇదే ఎర్ర జెండా అని ఆరోజు కార్మికులు ఏదైతే ప్రతిన బూనారో ఆ రోజు నుండి కార్మికులు ప్రపంచం మొత్తంలో ఒకే నినాదంతో తమ హక్కుల కోసం పోరాడుతున్నారు ప్రపంచ కార్మికులారా ఏకంకండి మన హక్కుల కోసం పోరాడండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని ఆనాటి నుండి ఈనాటి వరకు కార్మికులలో ఒక ఐక్యత భావాన్ని తీసుకొచ్చిన జెండా ఎర్రజెండా అని అన్నారు. కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఈ బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కార్మికుల చట్టాలను నీరుగార్చే విధంగా పనిచేస్తా ఉంది ఫ్యాక్టరీలలో ఉన్న కార్మికులను బెదిరిస్తా ఉంది కాబట్టి ఈ బూర్జువా పార్టీలను ఈ మతోన్మాద పార్టీలను ఈ దేశాన్ని విచ్చనకరం చేసే పార్టీలను రాబోయే ఎన్నికలలో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని ఈ దేశానికి అవసరమేనా సెక్యులర్ పార్టీలను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్, రంగు హనుమంత చారి, పెద్దోజు ఉ పేంద్ర చారి, ఎర్ర నగేష్, మద్ది శ్రీను, రంగు పుష్పావతి, ఒడుగుల పద్మ, వనమాల కృష్ణ, ఊడుగల రవీందర్, ఊడుగుల శ్రీను, లోకేష్, ఆటో యూనియన్ నాయకులు సుధాకర్, నవీన్, శ్రీను, మంగ, నాగయ్య, బుడిగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన వైఎస్ఆర్





యాదాద్రి భువనగిరి / మోటకొండూరు ,మే 01(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో బుదవారం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉద్యమ స్ఫూర్తితో 4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యేంత వరకు పోరాడుదాం

- లేబర్ కోడ్ లతో కార్మికుల భవిష్యత్ అందకారం
- మేడే సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపు
- పలుచోట్ల అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్




యాదాద్రి భువనగిరి / ,మే 01(వుదయం ప్రతినిధి): కార్మిక వర్గం 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను తొలగించి వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లతో కార్మికుల భవిష్యత్తు అందాకారం కానున్నదని వాటి రద్దుకై కార్మికులు ఉద్యమించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున 138వ మే డే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పలుచోట్ల అరుణ పతాకావిష్కరణలు జరిగాయి. తొలుత జిల్లా ప్రభుత్వ హాస్పిటల్, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్, స్వర్ణగిరి రూట్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద, యాదగిరిగుట్ట రూట్ ఆటో యూనియన్, మోత్కూర్ రూట్ టాటా ఏస్ యూనియన్ వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఘట్కేసర్ రూట్ ఆటో యూనియన్ వద్ద ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, ఉప్పల్ రూట్ టాటా ఏస్ యూనియన్ వద్ద ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు సామల భాస్కర్ ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ అమెరికాలోని 'హే'మార్కెట్లో 1886 మే 1 న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు వారి గుండాలు పోలీసులు జరిపిన తుపాకుల కాలుపులో చనిపోయిన వారి రక్తంతో తడిసి ఎగిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు. రోజు రోజుకు కార్మిక హక్కులు దిగజారిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 138 సంవత్సరాల క్రితం ఉన్న 12 గంటల పని విధానాన్ని మళ్లీ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్నారంటే దేశం పురోదమంలో ఉందా లేక తిరోగమనంలో ఉందా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీలు మారుతున్న , యాంత్రికరణ పెరుగుతున్న కార్మికుల శ్రమను దోచుకోవటం ఇంకా పెరుగుతూనే ఉందన్నారు. అసంఘటిత రంగంలోని ఆటో, హమాలీలు, భవన నిర్మాణ, కార్మికులు చేసుకున్నంతకాలమే వారి జీవితం సజావుగా సాగుతుందని ఒకవేళ అనారోగ్యం పాలై, లేదా వయసు మీద పడిన తర్వాత వారు దుర్భరమైన జీవితాన్ని గడపాల్సి వస్తుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమూలంగా అధ్యయనం చేసి వారికోసం ఒక సంక్షేమ బోర్డుతో పాటు ఇంకా మెరుగైన చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పోరాడితే తప్ప కార్మికుల హక్కుల సాధించడం సాధ్యం కాదని కావున భవిష్యత్తు పోరాటానికై మే డే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్ లకు రద్దు చేయడానికి కావాల్సిన పోరాట రూపు కల్పన చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. కనీస వేతనం ప్రతి కార్మికునికి 26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్, నాయకులు ముంతాజ్ బేగం, బాగుల వసంత, వల్దస్ నర్సింహా, మామిండ్ల సత్యనారాయణ, గ్యానేశ్వర్, జిన్న నర్సింహా, సాయి, ఎండీ షరీఫ్, ఇస్తారమ్మ, లక్ష్మమ్మ, జగన్, గణేష్, సోమనర్సయ్య, లక్ష్మి, కృష్ణవేణి, స్వప్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

మర్రిగూడ, మే 01, (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంఛార్జి ఎంపీపీ అధ్యక్షతన నేటి ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరగనుందని ఎంపీడీవో మునయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు మరియు ఆయా శాఖలకు సంబంధించిన నివేదికలతో అధికారులు సభకు రావాలని ఆయన కోరారు.

# మే డే వేడుకల్లో పాల్గొన్న యెల్లంల సంజీవరెడ్డి



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు,మే 01(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలు

**కార్మికుల పక్షపాతి టిఆర్వికె ఎస్**

**టి ఆర్వికెఎస్ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గుండాల కృష్ణ**



ఖమ్మం మే 01 (వుదయం ప్రతినిధి):విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కార%శీ% కోసం పనిచేస్తూ టిఆర్ వికెఎస్ పనిచేస్తూ కార్మికుల పక్షపాతిగా నిలిచిందని ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గుండాల కృష్ణ పేర్కొన్నారు.మేడే దినోత్సవం సందర్భంగా నగరం లోని మమత హాస్పిటల్ సబ్ స్టేషన్ వద్ద సంఘం ఆధ్వర్యం లో బుదవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో కృష్ణ అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ గావించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు 8 గంటల పనివిదానం కోసం పోరాడి విజయం సాధించిన సందర్భంగా మేడే దినోత్సవం ను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆ స్ఫూర్తి తోనే సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్ లో నూ సమస్యల పరిష్కారం కోసం తమ సంఘంఅగ్ర భాగాన నిలుస్తుం దని వెల్లడించారు.ఈ సందర్భంగా కార్మికులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షులు బాణోత్ ఉపేందర్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యు. శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఎస్. కె.షరీఫ్ మియా, శేషగిరి రావు, రాష్ట్ర నాయకులు కొండా నరసింహ రావు,టౌన్ డివిజన్ నాయకులు గుడిసె రమేష్, కె. నాగేశ్వర రావు,ఆనంద రావు,రూరల్ డివిజన్ నాయకులు ఆర్. కోటేశ్వరరావు, ప్రభాకర్,వర ప్రసాద్ , హనుమం తరావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ యూనిట్స్ ను సత్వరమే సిద్ధం చేయండి.

**. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఈవీఎం గోదాంలో బ్యాలెట్ యూనిట్స్ తనిఖీ పర్యవేక్షణ**



కరీంనగర్,మే01(వుదయం ప్రతినిధి)కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి 28 మంది అభ్యర్థులు పోటీలో నిలిచిన నేపథ్యంలో అవసరం ఉన్నన్ని సత్వరమే బ్యాలెట్ యూనిట్స్ ను సిద్ధం చేసి ఉంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ లోని ఈవీఎం గోదాంలో చేపట్టిన బ్యాలెట్ యూనిట్స్ చెకింగ్ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ యూనిట్స్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా బ్యాలెట్ యూనిట్స్ ను తనిఖీ చేయాలని సూచించారు. ఎమరుపాటుగా ఉండకుండా జాగ్రత్తగా పరిశీలించాలని పేర్కొన్నారు. 28 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న దృష్ట్యా అదనంగా బ్యాలెట్ యూనిట్స్ అవసరం పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో వాడిన 612 బ్యాలెట్ యూనిట్స్ ను తెప్పించామని చెప్పారు. అలాగే హైదరాబాద్ ఈసీఐఎల్ నుంచి 700 బ్యాలెట్ యూనిట్స్ వచ్చాయని పేర్కొన్నారు. వీటిని సిబ్బంది పకడ్బందీగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సక్రమంగా పనిచేస్తున్నాయా. లేదా.. అని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికలకు బ్యాలెట్ యూనిట్స్ ను సిద్ధం చేసి ఉంచాలని పేర్కొన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఈవీఎంస్ నోడల్ ఆఫీసర్ కిరణ్ ప్రకాశ్, కలెక్టరేట్ సూపరిండెంట్ శ్రీవాణి, పలు అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో విజ్ఞాన్ విద్యాసంస్థల ప్రభంజనం




యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో భువనగిరి పట్టణంలో విజ్ఞాన్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2023 – 24 విద్య సంవత్సరపు పదవ తరగతి ఫలితాల్లో విజ్ఞాన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 100% ఫలితాలు సాధించి, ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి తెలిపారు. సాత్విక 9.8 హిమ వర్షిని 9.8 ఎం ప్రసన్న 9.7 ఏదునూరి వైష్ణవి 9.5 మల్లాపురం సిరి 9.5 సురుగురు హరిప్రసాద్ 9.5 కళ్లెం సుశాంత్ 9.3 పేరబోయిన భరత్ 9.3 వంగల తరుణ్ తేజ 9.3 చిలువేరు నవ్య 9.3 ఏదునూరి వైష్ణవి 9.3 వాకిటి అఖిల్ 9.3 కోరిపల్లి హన్సిక 9.2 నిర్నిమల తరుణ్ 9.2 మార్గోని అస్మిత 9.0 అబ్దుల్ ఖాదిర్ 9.0 అందే దుర్గ శ్రీ 9.0 సాధించడం జరిగిందన్నారు . ఈ మేరకు పది ఫలితాలు అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక అభినందన సభలో పాఠశాల చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి నగదు ప్రోత్సాహక బహుమతులతో పాటు మెమొంటో అందజేసి అభినందించారు.

# బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం



యాదాద్రి భువనగిరి / ,మే 01(వుదయం ప్రతినిధి): మోత్కూరు మున్సిపాలిటీ లో పలు బూతులు లో బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేశారు. బిజెపి మోత్కూర్ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య మాట్లాడుతూ... డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సమర్ధుడు అవినీతి మచ్చలేని నాయకున్ని ఎన్నికల్లో గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వంలో ఉన్నతమైన పదవి దక్కుతుందని మరోసారి గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడలని ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య జిల్లా సీనియర్ నాయకులు కొనతంనాగార్జున రెడ్డి దొంతి నరసింహారెడ్డి గౌరు శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి పాటు పట్టణ నాయకులు మోత్కూరు బ్రహ్మచారి బీసుమధు .పసునూరి యాదగిరి .నల్ల మాసిరెడ్డి .తీగల శ్రీధర్ .గంజి రాములు. కొంతం శ్రీకాంత్ రెడ్డి. పురుగుల పెద్ద కృష్ణ మధు సోమేశ్వరి. వనం అంజయ్య పురుగుల చిన్న కృష్ణ .వంగాల శ్రీను ఆది లింగయ్య. దేవర అంజయ్య.రామ్మూర్తి .గడ్డం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మే డే కార్మిక దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి / గుండాల మే 01 వుదయం ప్రతినిధి : గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా హమాలీ యూనియన్ అధ్యక్షుడు గవ్వల సంపత్ మేస్త్రీ యూనియన్ ఉపాధ్యక్షుడు మొగిలిపాక భాస్కర్ జెండా ఆవిష్కరించారు.సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గవ్వల సంపత్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులను పోరాడి సాధించిన రోజే మేడే అని, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారని. మేడే దినోత్సవ సందర్భంగా కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ ఉపాధ్యక్షుడు మచ్చ కొండల్ రెడ్డి, కోశాధికారి దాయ ఉప్పలయ్య, కార్యదర్శి వనం బక్కయ్య, సహాయ కార్యదర్శి మల్లిపెద్ది వెంకటరెడ్డి, మేస్త్రీ యూనియన్ అధ్యక్షుడు మల్లెపాక కృష్ణ, కోశాధికారి మల్లెపాక స్వామి, ప్రధాన కార్యదర్శి మల్లెపాక సురేష్, సహాయ కార్యదర్శి బెంజరి శ్రీశైలం, ఆర్గనైజేషన్ సెక్రెటరీ మొగిలిపాక వేణు, ప్రచార కార్యదర్శి పాలడుగు సోమయ్య, ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ జోగు శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్, పాలడుగు మల్లేష్, మాటూరి కాశయ్య, గుండు హరికిషన్, కూరెళ్ళ స్వామి, కారోబార్ వెంకటేశం, కొలిచెలిమి అబ్బయ్య, గుండు దామోదర్, మల్లెపాక సాయిలు హమాలి యూనియన్ మరియు మేస్త్రీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో బిజెపిని గద్దె దించాలి

**– సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు**

**– సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**



యాదాద్రి భువనగిరి / గుండాల ,మే 01(వుదయం ప్రతినిధి): మే డే స్ఫూర్తితో కేంద్రంలోని బిజెపి సర్కారును గద్దించాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం గుండాల మండల పరిధిలోని నూనెగూడెం, గుండాల, రామారం, సీతారాంపురం, పెద్ద పడిశాల, మరిపడిగ, మాసానిపల్లి బండ కొత్తపల్లి, వస్తాకొండూరు తోపాటు పలు గ్రామాల్లో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమాల్లో పాల్గొన్న సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ వందలాది సంవత్సరాలు కార్మికులు ఐకమత్యంతో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానంతో కొత్త చట్టాలను రూపొందించేదుకు కేంద్రంలోని బిజెపి సర్కారు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మేడే స్ఫూరితో టిప్పు కొట్టాలని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతరబోయిన సత్యనారాయణ, ఎండి ఖలీల్,ఎం బాలయ్య, అనంతుల పెదరామయ్య అండెం రాంరెడ్డి, మద్దెపురం మల్లయ్య, గన్న సోమిరెడ్డి, అన్నెపర్తి మొగులయ్య, మచ్చ కొండల్ రెడ్డి, నాగరాజు మరికొందరు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**నిర్వహిస్తున్న మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడ్డుపల్లి రేణుక**

**– ఉపాధి హామీ పథకాల గురించి వివరించిన మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడ్డుపల్లి రేణుక**

**– ముఖ్య అతిథి పాల్గొన్న మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఆర్కే లక్ష్మణ్**





యాదాద్రి భువనగిరి / గుండాల మే 01 వుదయం ప్రతినిధి : గుండాల మండల పరిధిలోని వెల్మజాల గురుజు బావి గ్రామాలలో బిజెపి పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన వాటిని గురించి బిజెపి పార్టీ మండల మహిళా మోర్చా మహిళా అధ్యక్షురాలు బొడ్డుపల్లి రేణుక ఇంటింటికి ప్రచార నిర్వహించారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అమలవుతున్న ఉపాధి హామీ పథకం స్మశాన వాటికలు డంపింగ్ హార్డ్ అంగన్వాడీలలో పౌష్టిక ఆహారము ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా పింఛన్లు ఇతర సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ మళ్లీ ప్రధానమంత్రి మోడీ కావాలని భువనగిరి ఎంపీ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి - వైఎస్ఆర్







యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : మే వుదయం ప్రతినిధి : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మోటకొండూరు మండల కేంద్రంలో గడప గడపకు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించిన మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్య కు తెలంగాణ మైనార్టీ సంక్షేమ సమైక్య సంపూర్ణ మద్దతు

**నరేంద్ర మోడి మతి స్థిమితం కోల్పోయి ముస్లింలపై విషం కక్కుతున్నారు**

**– మైనార్టీ సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా**



హనుమకొండ, మే 01(వుదయం ప్రతినిధి) : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కడియం కావ్య కు తెలంగాణ మైనార్టీ సంక్షేమ సమైక్య సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా తెలిపారు. బుధవారం ఎక్సైజ్ కాలనీలో కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల్ పాషా మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో యావత్ దేశమంతా కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని, ఈ గాలిలో బిజెపి కొట్టుకపోవడం ఖాయమని స్పష్టించేశారు. ప్రధాని నరేంద్ర మోడీ మతిస్థిమితం కోల్పోయి ముస్లిములపై విషం కక్కుతున్నాడని దుయ్యబట్టారు. హిందువులను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడని విమర్శించారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగాన్ని మార్చి ఎస్సి, ఓబీసీ, రిజర్వేషన్లు రద్దు చేస్తారని తెలిపారు. గత పదిహేళ్లుగా కేంద్ర హొంశాఖ మంత్రి అమీషా తెలంగాణకు వచ్చి ముస్లిం రిజర్వేషన్లు ఖతం కరిగే అంటాడని, చివరికి ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఖతం అవుతుందిని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ కడియం కావ్య కులంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆపాలని, హిందూ సాంప్రదాయ ప్రకారము బిడ్డకు తండికులమే వర్తిస్తుందని అన్నారు. ఎన్నికల్లో ముస్లింలంతా కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి మజార్ హుస్సేన్, ఎండి అబీద్ నవాజ్, నూర్జహాన్ బేగం, అప్సరి బేగం తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిని చేద్దాం



బెల్లంపల్లి, మే1 (వుదయం ప్రతినిధి)నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిని చేద్దామని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు దూడపాక భారత్, జిల్లా నాయకులు పాగిడి చిరంజీవి అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను గెలిపించాలని తాండూర్ మండలం కిష్టంపేట గ్రామ బూత్ అధ్యక్షులు రమేష్, ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారంఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలతోమాట్లాడారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసినరేంద్ర మోదీని మరోసారి ప్రధానిగా గెలిపించాలని కోరారు. పది రోజుల పాటు ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసంశ్రమించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారుఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తాండూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపీ లో కార్మికుల దినోత్సవ వేడుకలు ఘనంగా -కార్మికుల ఐక్యతే కార్మికుల బలం



రామకృష్ణాపూర్, మే 01(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ లో మేడే సందర్భంగా బుధవారం ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ ఆధ్వర్యంలో ఆర్కేపి ఏఐటీయూసీ బ్రాంచ్ ఆఫీస్, ఆర్కేపి సి హెచ్ పి , ఆర్కేపి ఓ సి , సివిల్ డిపార్ట్మెంట్, మహాలక్ష్మి ఓబి లలో ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య సిహెచ్ పి లో కార్మికుల జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని ,కార్మిక చట్టాలను కాపాడుకోవాలని ,కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ,ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.
కేంద్ర ప్రభుత్వం బొగ్గుగనుల ప్రైవేటీకరణ చేస్తుందని ,కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని , ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపి కార్మికులు సివిల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాండూరులో ఘనంగా మే డే వేడుకలు



బెల్లంపల్లి, మే1 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని ఐబీలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ బుధవారం మే డే సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హక్కుల పరిరక్షణ కోసం మే డే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి కొండు బానేశ్,బయ్య మొగిలి గోలేటి బ్రాంచి ఏఐటియుసి ఉపాధ్యక్షులు, పట్టి శంకర్ మాదారం టౌన్ సిపిఐ కార్యదర్శి, వాసాల నాగరాజు మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామ సిపిఐ కార్యదర్శి, ఇందారపు రాజేష్ తాండూర్ సిపిఐ గ్రామ కార్యదర్శి, కొడిపాక భాస్కర్ అచ్చులాపూర్ సిపిఐ గ్రామ కార్యదర్శి, మలిశెట్టి సత్యనారాయణ మాదారం టౌన్ సహాయ కార్యదర్శి, పెటే టి కృష్ణమోహన్, సముద్రాల ఆనంద్, కరవేనా కల, పుప్పాల అంజయ్య, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు,

# అథ్లెటిక్ పోటీలలో సత్తా చాటిన సింగరేణి ఆణిముత్యం



మందమర్రి మే 1 (వుదయం విలేకరి): మందమర్రి లో ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టర్ జట్టుకు ఎంపికై హాకీ పోటీల్లో తనదైన శైలిలో ఆడి సత్తా చాటి బహుమతి సాధించిన శనిగారపు క్రాంతి కిరణ్ కి బుధవారం మందమర్రి వాకర్స్ షేర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి గ్రౌండ్ లో శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి కేకే పై గనిలో బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి అథ్లెటిక్ పోటీలలో వివిధ విభాగాల్లో సత్తా చాటుతూ బహుమతులు సాధించి తను పుట్టిన మందమర్రి ఊరు పేరునీ దేశం మొత్తం చాటుతున్నారని అన్నారు. కోల్ ఇండియా లో జరగబోవు పోటీలకు కూడా ఎంపిక అయ్యారని ఇదే స్ఫూర్తితో కష్టపడుతూ మరెన్నో పథకాలు సాధిస్తూ ఉన్నత స్థితికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం.!

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**



హసన్ పర్తి, మే 01(వుదయం ప్రతినిధి) : ప్రపంచంలో శ్రమ దోపిడీ లేని సమ సమాజాన్ని నిర్మించుకొనుటకు మే డే స్ఫూర్తితో ప్రజా పోరాటాలలో శ్రామిక వర్గం పాల్గొని జాతీయ ప్రజాతంత్ర విప్లవానికి దోహదపడాలని నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మోతే లింగారెడ్డి బి కే యం యు జాతీయ నాయకులు పిలుపునిచ్చారు బుధవారం రోజున హసన్పర్తి మండలంలో గ్రామ గ్రామాన ఎర్రజెండాలను ఎగురవేసి మేడే 138వ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు ప్రజా పోరాటాలలో కార్మిక వర్గం చైతన్యంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు వంగపాడు గ్రామంలో మేడే జెండాను నేదినూరి జ్యోతి ఎగురవేసి మాట్లాడినారు దోమ రాకేష్ మధు న జ్యోతి దాసు ఎర్ర నాగరాజు ఎర్ర కుమారస్వామి నేదునూరి రాజమౌళి వీరబోయిన తిరుపతి పాల్గొన్నారు.

# మందమర్రి ఆదర్శ పాఠశాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్





మందమర్రి, మే 1 (వుదయం విలేకరి): మందమర్రి లోని ఆదర్శ పాఠశాల లో పదవ తరగతి మంగళవారం విడుదలైన ఫలితాలలో 100% ఉత్తీర్ణత తో పాటు ఇద్దరు విద్యార్థులు 10/10 జి పి ఏ సాధించి మందమర్రి మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) మంచిర్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా 10/10 జి పి ఏ సాధించిన విద్యార్థులు కె . నవదీప్, బి . రిషిత వర్మ లను జిల్లా కలెక్టర్ శ్రీ బదావత్ సంతోష్,జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యాదయ్య లు అభినందించారు,భవిష్యత్తు లో మరిన్ని విజయాలు పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరించిన బొల్లు యాదగిరి



యాదాద్రి భువనగిరి / మే 01 వుదయం ప్రతినిధి : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలోపట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, రాక కార్యదర్శి కందుకూరి నరసింహ, గుండు లక్ష్మి, సావిత్రి జహింగీర్, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి లో ఘనంగా ఎగిరిన మేడే ఎర్ర జెండాలు కార్మిక చట్టాల జోలికొస్తే మేడే స్ఫూర్తితో పాలకులను తరిమికొట్టుడే లి ఎస్ సి కె ఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు-దూలం శ్రీనివాస్





మందమర్రి, మే 1 (వుదయం విలేకరి): మందమర్రి ఏరియాలో 138వ మే డే ఉత్సవాలను కార్మికుల ఆధ్వర్యంలో కేకే టు నర్సరీ, మార్కెట్ ఏరియాలోని సిఐటియు ఆఫీసులో ఘనంగా జరుపుకోవడం జరిగింది. మే డే జెండా ఆవిష్కరణ సందర్భంగా సింగరేణి గ్రౌండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుండి, మార్కెట్ ఏరియా గుండా సిఐటియు ఆఫీసు వద్దకు పెద్ద ఎత్తున ర్యాలీగా, నినాదాలతో వెళ్లి అనంతరం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ ఎస్ సి కె ఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ. చికాగో అమరవీరుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, వారి వారసత్వాన్ని కొనసాగించే విధంగా నేటి కార్మిక వర్గం కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలతో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి 14 నుంచి 16 గంటల పని విధానం, చేసే పనికి పని భద్రత లేకపోవడం, చేసిన పనికి సరైన వేతనాలు ఇవ్వకపోవడం, కనీస సౌకర్యాలు కల్పించకపోవడం లాంటి అనేక సమస్యలను ఎదిరించడానికి, బానిసత్వం నుండి బయటపడడానికి చేసిన మహత్తర పోరాటమే మే డే. ఆనాటి కార్మిక వర్గం అనేక అనేక నిర్బంధాలను ఎదుర్కొని, రక్తాలను చిందిస్తే వచ్చినవే కార్మికుల హక్కులు. అంతటి ప్రాధాన్యత ఉన్న కార్మిక చట్టాలను నేటి పాలకులు తుంగలో తొక్కి, మల్టీ కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని బానిసలను చేసే విధంగా లేబర్ కోడ్ లను తీసుకురావడం జరుగుతుంది. కార్మిక చట్టాల జోలికి వస్తున్న పాలకులకు ఈ కార్మిక వర్గం తగిన గుణపాఠం చెప్పే విధంగా ఐక్య ఉద్యమాలను నిర్మించి, ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్తే కళావతి, అనసూయ, కవిత, గందం రవి, పెద్దలచ్చన్న, రాజేంద్ర ప్రసాద్, తిరుపతి, ఓదెలు, సంపత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను ఓడించండి-సి ఐ టి యూ





మందమర్రి, మే 1 (వుదయం విలేకరి: మందమర్రి లో బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏరియాలోని జెండాలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ 8 గంటల పని కొరకై లక్షలాదిమంది కార్మికులు చికాగోలోని హే మార్కెట్లో పాలకుల దాహానికి అమరులైన కార్మికుల పోరాట స్ఫూర్తితో 8 గంటల పని విధానాన్ని సాధించుకోగలిగింది కార్మిక వర్గం. అలాంటి 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మిక వర్గ రక్తాన్ని పెట్టుబడిదారులకు దోచిపెట్టేందుకు చట్టాలు చేస్తూ ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటు పెట్టుబడిదారులకు కారు చౌకగా కట్టబెడుతూ కార్మిక వర్గాన్ని దెబ్బతీస్తున్న వచ్చే నెల 13న జరగనున్న ఎన్నికల్లో బిజెపి లాంటి కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని మే డే సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కార్మికులకు సమ్మె హక్కును లేకుండా చేస్తూ కనీస వేతనాన్ని తగ్గిస్తూ కార్మిక వర్గాన్ని దెబ్బతీస్తూ మతోన్మాద రాజకీయాలతో కార్మికులను విచ్ఛిన్నం చేస్తూ భక్తి భావంలో ముంచుతూ కార్మిక చట్టాన్ని మార్చి చట్టబద్ధత తయారుచేసి కార్మిక వర్గ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నదని అలాంటి మతోన్మాద రాజకీయాల్లో పాలకుల ఉచ్చులో చిక్కుకోకుండా మనమంతా ఒకే కులం కులం అదే శ్రామికులం అంటూ కార్మిక వర్గం ఐక్యతను చాటుతూ కార్మిక వ్యతిరేక చట్టాలు చేసిన పాలకులకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి కార్యదర్శి అల్లి.రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి, అబ్బోజీ.రమణ, వడ్లకొండ.ఐలయ్య సీనియర్ నాయకులు అలవాల.సంజీవ్ ఆర్గనైజర్ భేతి.భరత్ వివిధ గనుల పిట్ సెక్రటరీలు బుద్దె.సురేష్, జడల.ప్రవీణ్, సంకె.వెంకటేష్, ఆరిఫ్, లింగాల.రమేష్, దెబ్బటి.తిరుపతి, జోరుక.వెంకటేష్, కలువల శ్రీనివాస్, కోడిమల్ల.శ్రీనివాస్ ధనిశెట్టి.సురేష్, విద్యాసాగర్, పంబాల.హనుమంతు, శివకుమార్ నామాని.సురేష్, నాగరాజు, జీవన్, కుమార్, మహేష్ లు పాల్గొన్నారు.

## ఎన్ఎంసి లో ఘనంగా మే డే వేడుకలు...



కుత్బుల్లాపూర్, మే 1,(వుదయం ప్రతినిధి ),138వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) వేడుకలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా నిజాంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి కార్మిక సోదరసోదరీమణులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు అని, అన్ని రంగాల్లో కార్మికులు ఎనలేని సేవలను అందిస్తున్నారని, ఎన్నో సేవలను అందిస్తున్న కార్మికులందరికి వందనాలు తెలుపుతూ మరోమారు కార్మిక సోదరసోదరీమణులకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ఏఐటీయూసీ సభ్యులు పాలబిందేల శ్రీనివాస్, రాములు, ఆశి యాదయ్య, దుర్గయ్య, వెంకన్న, రాజయ్య, కృష్ణ, యాదమ్మ, అమృత, లక్ష్మి, సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలి...

### : మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మే 1,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ప్రగతినగర్ తిరుమల హిల్స్ శేషాద్రి అపార్ట్మెంట్స్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె పట్నం మనీషా రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు ఎల్లపుడూ సేవ చేసే వ్యక్తి సునీతమ్మ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, సునితమ్మ గెలుపునకు అందరూ కృషి చేయగలరని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, 22వ డివిజన్ అధ్యక్షులు వాసు, ఎన్ఎంసీ కాంగ్రెస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ గిరిజకుమారి, జనరల్ సెక్రెటరీ యశోద, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు:

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్




జగిత్యాల మే 1( వుదయం ప్రతినిధి):జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (మే 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ అన్నారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



నిజాంసాగర్, మే 01(వుదయం ప్రతినిది): నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను నిజాంసాగర్ ఎంపీడీవో గంగాధర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వందరోజుల పని దినాలు కల్పించాలని, జాబ్ కార్డుల కొరకు దరఖాస్తు చేస్తున్న కూలీలకు వెంటనే జాబ్ కార్డులను అందించే చర్యలు చేపట్టాలని, కూలీలకు మంచినీరు సరఫరా చేయాలని స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న హరితహారం నర్సరీని ఆయన పరిశీలించి నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని, రానున్న హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు నీళ్లు ఉన్నా చర్యలు చేపట్టాలని స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

కాసిపేట మే 1 మే డే ( వుదయం విలేకరి) పల్లె.. పట్టణం.. నగరం ఏదైనా నువ్వే వాటి అభివృద్ధికి శ్రమ దాతవు.. పరిశ్రమ.. పంట భూమి.. భూగర్భ గనులు.. ఇటుక బట్టి.. ఎక్కడైనా నువ్వే శ్రమ శక్తివి.. అంతటా నువ్వే% అన్నింటా నువ్వే.. నీవు చిందించే చెమట చుక్కలకు వెలకట్టే షరాబు లేడు.. నీవు లేనిదే ప్రపంచ గమనం లేదు.. 'ప్రపంచ కార్మికులరా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప..' అని ఎలుగెత్తి చాటాడు కార్ల్‌మార్క్స్. ఈ నినాదం నాడు పోరు నినాదమై ప్రపంచ కార్మికులను ఆకర్షించింది. ఇదే స్ఫూర్తితో 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు శ్రమశక్తికి తగిన గుర్తింపు, పనికి తగిన వేతనం, పనిగంటల తగ్గింపు డిమాండ్‌తో పారిశ్రామికవేత్తల. పై తిరగబడ్డారు. రోజుకు 18 గంటలు, 16 గంటలు పని చేయలేమని, బానిసత్వంతో బతకలేమని నినదించారు. ఈ పోరాటంలో నాటి బూర్జువా వర్గం కొందరు వందలాది మంది కార్మికులను పొట్టనపెట్టుకున్నది. ఈ పోరాటం తర్వాతే ప్రపంచ కార్మికులు రోజుకు 8 గంటల హక్కును సాధించుకున్నారు. నాటి అమరుల త్యాగానికి ప్రతీక 'మే డే'. బుధవారం 'ప్రపంచ కార్మికుల దినోత్సవం' సందర్భంగా

కాసిపేట మండలంలో ఘనంగా 138 అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించారు కార్మిక దినోత్సవం నీ వివిధ సంఘాల నాయకులు కార్మిక సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు మండల కేంద్రంలో భవన కార్మిక సంఘం సిపిఐ పార్టీ ల ఆధ్వర్యంలో జిల్లా జిల్లా భావన కార్మిక నాయకులు జాడి పోషం సిపిఐ కార్యదర్శి దగ్గం మల్లేష్ ఎర్రజెండా ను ఎగురవేశారు కాసిపేట వన్ టూ గనులపై ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి ఐ టి య ల ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీలు ఎర్రజెండా ను ఎగురవేశారు దేవాపూర్ లో ఓరియంట్ సిమెంట్ గేట్ ముందు సిపిఐ మండల కార్యదర్శి సర్వేషాం సిపిఐ జిల్లా కార్యదర్శి సంకే రవి ఎర్రజెండా ను ఎగురవేశారు దేవాపూర్ పంచాయతీ కార్యాలయంలో ముందు సిఐటియుసి అనుబంధ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది నారాయణ ఎర్రజెండా ఎగురవేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు. ప్రస్తుతం నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలను సైతం అంబానీ, అధానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంఘాలు పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక లోకానికి ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని

చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మికులంతా హక్కుల కోసం పోరాడాలని సూచించారు. అమరులైన కార్మికులకు నివాళులర్పించారు.

## బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బిసిలకు ద్రోహం చేశాయి.... కాంగ్రెస్ ఓబీసీ ఛైర్మన్ వంగ గిరివర్ధన్ గౌడ్...



అచ్చంపేట2024 మే01 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా....వెనుకబడిన వర్గాల సంక్షేమానికి బీజేపీ, బీఆర్ఎస్ చేసిందేమీ లేదని, ఆ రెండు పార్టీలు బీసీలకు ద్రోహం చేశాయని కాంగ్రెస్ ఓబీసీ జిల్లా ఛైర్మన్ వంగ గిరివర్ధన్‌గౌడ్ ఆరోపించారు. బుధవారం అచ్చంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించడంతో బీసీ ప్రజాప్రతినిధులు ఎంతోమంది వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని కోల్పోయారన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణలో, భారతదేశంలో కుల గణనను నిర్వహిస్తామని హామీ ఇచ్చారని, తెలంగాణలో అధికారం చేపట్టిన తర్వాత కుల గణన చేపడుతున్నారన్నారు. బీసీ జనాభా ఉన్న తెలంగాణలో బీసీలకు కుల గణన అత్యంత ప్రయోజనకరమన్నారు. బీసీల అభివృద్ధి బీజేపీ వ్యతిరేకిస్తోందన్నారు. కుల గణనను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఓబీసీలకు కేంద్ర మంత్రిత్వ శాఖ లేదని ప్రత్యేక మంత్రిత్వ శాఖ డిమాండ్‌ను బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదని అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ బీసీల కోసం ఏమీ చేయలేద అన్నారు. అన్ని బీసీ కులాలకు బీసీ ఫెడరేషన్లు ఏర్పాటు చేయడంలో బీఆర్ఎస్ విఫలమైందన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే దేశ వ్యాప్తంగా కులగణన జరుగుతుందని, ఓబీసీలందరూ కాంగ్రెస్‌కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

### కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి... సిపిఎం మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్..



అచ్చంపేట 2024 మే01 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... ప్రపంచవ్యాప్తంగా 138 సంవత్సరాల క్రితం పెట్టుబడిదారులు పాలకవర్గాల దోపిడీ దాడులు అణిచివేతలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటే ఆ హక్కులను కాలరాస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు ఓడించి బుద్ధి చెప్తారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మూడవత్ శంకర్ నాయక్ మేడే సందర్భంగా ఉన్నారు.

బుధవారం బల్మూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జెండాను గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, సిఐటియు కార్మిక సంఘం జెండాను శంకర్ నాయక్ మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ... 1886 మే 1న అమెరికా, చికాగో నగరంలోని హేమా మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికుల ప్రదర్శన పై ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులపై విచక్షణ రైతంగా కాల్పులు జరిపి కార్మికుల ప్రాణాలు బలిగొన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికుల తమ హక్కుల రక్షణకై పోరాటంలో తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించారు మేడే చరిత్ర మొత్తం రక్త తర్పణంతో లెక్కించిందని మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం అని శ్రామిక వర్గ విజయానికి చిహ్నం అని వారు అన్నారు. ఈ ప్రతిఘటన వల్లనే ఎనిమిది గంటల పని దినం చట్టబద్ధం చేయబడిందని గుర్తు చేశారు. ఇవాల్టి కార్మికుల దుస్థితిని పాలకవర్గాలు నియంతృత్తో పోకడను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి నిరంకుశ ధోరణులు పునరావృత్తం అవుతాయని వారు అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి మోడీ సర్కారు గత పది సంవత్సరాలుగా హరించి వేస్తుందని అన్నారు.

మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు బూటకపు వాగ్దానాలతో పార్లమెంటు ఎన్నికలు నానా తంటాలు పడుతున్నదని ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు చేసి 12 గంటలు పని దినాన్ని ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేయాల్సి చూస్తుందని పని భారం పనిగంటలు పెరుగుదల స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్లకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కార్మిక చట్టాలను సవరణ చేసిందని వారు గుర్తు చేశారు. కొన్ని చట్టాలను రద్దు చేసిందని ఏ హక్కులు లేని స్వతంత్ర ఉద్యమ కాలంలోనే కార్మిక వర్గం తెల్లదొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టి భేరాసారాల హక్కును సమ్మె హక్కును ప్రతినిత్యం హక్కులను నాలుగు లేబర్ కోర్సుగా పేరుతో రద్దు చేసిందని ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయుడవే బిజెపి వెూడీ ప్రభుత్వం పనిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాతంత్ర మౌలిక విలువలను మెట్టు పెట్టాలని చూస్తున్నాయని మతవిద్వే శాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్నాయని మతోన్మాదా కార్పొరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల మత ప్రాంతీయ వైశ్యామ్యాలు దురహంకార ధోరణులు పెరుగుతున్నాయని ఇవి కార్మిక వర్గ ఐక్యతకు విశాల కార్యక్రమం ఉద్యమ ప్రయోజనాలకు అత్యంత ప్రమాదకరమని వారు గుర్తు చేశారు. చరిత్రకు మసిబూసి మారేడు కాయ చేయడంలో బీజేపీ ది అందవేసిన చేయి అని పెట్టుబడిదారీ యజమానుల వారికి జి హుజూర్ అనే పాలకులు వేడే ప్రాథమికను తగ్గించడానికి పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం కార్మిక చట్టాలు హక్కులను రక్షించుకోవాలి. కార్మిక వర్గా ఐక్యతను మరింత బలం పరచాలని మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి. కార్మిక వ్యతిరేక కార్పొరేట్ మతోన్మాద బీజేపీ పార్టీని 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాల్సిన బాధ్యత కూడా కార్మిక కర్షక వర్గానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు లాల్ మహ్మద్, ఆంజనేయులు, బాబర్, భారిమం, మాసయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్, యూనియన్ నాయకులు కొండయ్య, నిరంజన్, ఈశ్వర్, ముస్తఫా కార్మికులు కర్షకులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా

## నా ఇష్టం అంటున్న మలయాళ బ్యూటీ!



ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు. మోహనన్ కుమార్తె మాళవికమోహనన్.మలయాళ చిత్రం 'పట్టం పోలే' (2013)తో తెరంగేట్రం చేశారు. విక్రమ్‌తో కలిసి నటించిన పాన్ ఇండియా చిత్రమే 'తంగలాన్. 'పేట', 'మాస్టర్', 'మారన్' వంటి డబ్బింగ్ చిత్రాలతో టాలీవుడ్ ఆడియన్స్‌ను పలకరించిన ఆమె నేరుగా తెలుగులో నటిస్తున్న చిత్రం 'రాజాసాబ్'.ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్నారు.నటనకు కాస్త బ్రేక్ ఇచ్చి, సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించాలని ప్లాన్ చేసుకుంటున్న నటి మాళవిక మోహనన్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం తంగలాన్ లో నటిస్తుంది.ఎప్పటికప్పుడు హాట్ హాట్ లుక్స్‌తో నెటిజన్లను కట్టిపడేస్తుంటుంది.మాళవిక మోహనన్ ప్రస్తుతం తెలుగులో ప్రభాస్-మారుతి కాంబోలో వస్తున్న హార్రర్ కామెడీ ప్రాజెక్ట్ రాజాసాబ్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.సోషల్ మీడియా వేదికగా నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు తనదైన స్టైల్లో ఆన్సర్ ఇచ్చింది. తాజాగా ఈ భామ అస్క్ మాళవిక సెషన్‌లో పాల్గొంది. ఈ సందర్భంగా ఫాలోవర్లు, అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చింది. మీకు ఎలాంటి డ్రీమ్ రోల్‌లో నటించాలని ఉందని ఓ నెటిజన్ అడిగాడు. దీనికి మాళవిక స్పందిస్తూ.. నేను గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటించాలనుకుంటున్నా. ఓ యువతిని కూల్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. నిజమేనా..? ఇప్పుడు నేను యాక్షన్ సీక్వెన్సుల్లో ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నా.

## ఫ్యాన్స్‌ని ఊరిస్తున్న మరో అప్‌డేట్!

హరిహర వీరమల్లు సినిమాకు మొదట్లో ఎంత హైప్ వచ్చిందో అంతే వేగంగా అంచనాలను ఈ సినిమా తగ్గించేసుకుంది. సినిమా దర్శకుడు క్రిష్ ఎలాగైనా ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్ లో క్లిక్కయ్యేలా చేయాలని చాలా గట్టిగానే ప్రయత్నాలు చేశాడు. కానీ షూటింగ్ మాత్రం చాలాసార్లు వాయిదా పడుతూ వస్తోంది.ఒకవైపు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బాగా బిజీగా ఉండడం అలాగే స్క్రిప్ట్ విషయంలో కూడా హఠాత్తుగా మార్పులు చేయడం వలన ఈ సినిమాకు చాలా సార్లు బ్రేకులు పడ్డాయి. ఒకానొక టైంలో మూవీ ఆగిపోయిందని డైరెక్టర్ క్రిష్ చేతులెత్తేశాడని వార్తలు వచ్చాయి. కానీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూడా నిర్మాత రత్నం మాత్రం అసలు ఈ మూవీని వదలడం లేదు. కచ్చితంగా సినిమాను గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అని ఇప్పటికీ ప్రయత్నం చేస్తూ ఉన్నాడు.ఇక పవన్ కళ్యాణ్కళ్యాణ్ ఎన్నికల తరువాత ఈ సినిమాపై ఫుల్ ఫోకస్ పెట్టే అవకాశం ఉంది.అసలు ఎవరు ఈ సినిమా గురించి మర్చిపోకుండా చేయాలి అని నిర్మాత సోషల్ మీడియాలో ఏదో ఒక విధంగా ఈ మూవీ గురించి హడావుడి చేస్తూనే ఉన్నారు. ఇక డైరెక్టర్ ఈ సినిమా నుంచి తప్పుకున్నారా అనే సందేహాలు అయితే చాలాసార్లు వినిపించాయి. ఎందుకంటే అతను హఠాత్తుగా హీరోయిన్ అనుష్కతో కొత్త సినిమా స్టార్ట్ చేయడంతో హరిహర వీరమల్లు సినిమా మరో డైరెక్టర్ చేతిలోకి వెళ్లిపోతుందేమో అనే విధంగా గాసిప్స్ వినిపంచాయి.అయితే ఇందులో ఏమాత్రం నిజం లేదని నిర్మాత రత్నం అప్పట్లోనే ఒక క్లారిటీ ఇచ్చాడు.



## పుష్పరాజ్ గడ్డం అట్టా సవరిస్తుంటే బాక్సాఫీస్ దద్దరిల్లే..

'పుష్ప పుష్ప పుష్ప పుష్పరాజ్..' అంటూ.. 'పుష్ప-2 ది రూల్' మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ విడులైంది. ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం 'పుష్ప-2 ది రూల్' 'పుష్ప ది రైజ్'తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే కాకుండా.. నేషనల్ అవార్డ్‌ని సైతం సొంతం చేసుకుని టాలీవుడ్ సత్తా ఏంటో చూపించారు. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయ్యారు. ఇప్పుడందరి చూపు 'పుష్ప'కు సీక్వెల్‌గా రాబోతోన్న 'పుష్ప 2 ది రూల్' పైనే ఉందంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. ఎందుకంటే ఈ సినిమా నుంచి వస్తోన్న ఒక్కో అప్‌డేట్ అలా వైరల్ అవుతోంది మరి. మేకర్స్ చెప్పిన విధంగానే బుధవారం సాయంత్రం 5.గంటల 4 నిమిషాలకు 'పుష్ప 2: ది రూల్' చిత్రం నుంచి సౌత్ ఇండియా సెన్సేషన్ దేవిశ్రీప్రసాద్ సంగీత సారథ్యంలో ఈ చిత్రంలోని మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను ఆరు భాషల్లో (తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ) విడుదల చేసి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఈ వీడియోలో పుష్పరాజ్ తన యాటిట్యూడ్‌ను కంటిన్యూ చేస్తూ.. ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తీసుకు వచ్చేలా ఉంది. అదేవిధంగా గ్యాన్స్ స్టెప్స్ కూడా అదిరిపేయేలా ఉన్నాయి. ఈ పాటను తెలుగు, తమిళ భాషల్లో అజీజ్ నకాష్ దీపక్ మ్యూజిబ్లూ ఆలపించగా కన్నడలో విజయ్ ప్రకాశ్ మళయాలంలో రంజిత్ గోవింద్ హిందీలో అజీజ్ నకాష్ మికా సింగ్ బెంగాలీలో తిమిర్ బిశ్వాస్ పాడారు. ఈ పాటకు తెలుగులో



## నాకు ఇండస్ట్రీలో సరైన గుర్తింపు రాలేదు

టాలీవుడ్ సినీ ప్రేక్షకులకు ఇలియానా గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. దేవదాస్ అనే సినిమాతో హీరోయిన్గా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. అతి తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. సన్నజాజిలాంటి తన నడుముంపు అందాలతో తెలుగు ప్రేక్షకులందరికీ కూడా ఫిదా చేసేసింది. తన కొంటె చూపులతో ఎంతోమంది మనసులను కొల్లగొట్టింది ఈ ముద్దుగుమ్మ . తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్సులు దక్కించుకొని ఎన్నో సూపర్ హిట్లను ఖాతాలో వేసుకుంది. ఇండస్ట్రీలో దాదాపు దశాబ్ద కాలం పాటు స్టార్ హీరోయిన్గా హవా నడిపించింది. కానీ ఆ తర్వాత కాలంలో మాత్రం ఈ అమ్మడికి ఒక్కసారిగా అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో బాలీవుడ్ లో పాగా వేయాలని అనుకుంది. అక్కడ అవకాశాలు తలుపు తట్టాయి. కానీ ఎందుకో అక్కడ అదృష్టం కలిసి రాలేదు. దీంతో అమర్ అక్బర్ ఆంటోనీ సినిమాతో తెలుగులోకి మళ్ళీ రీఎంట్రీ ఇచ్చిన ప్రేక్షకుల నుంచి మాత్రం ఆదరణ కరువైంది. ఎందుకంటే సన్నజాజిలా ఉన్న ఈ ముద్దుగుమ్మ.. బొండు మల్లెల మారింది. దీంతో బొద్దుగా మారిన ఇలియానాను ఆదరించలేకపోయారు తెలుగు ప్రేక్షకులు. ఇక తర్వాత లవ్ బ్రేకప్ తో డిప్రెషన్ లోకి వెళ్లిపోవడం.. పెళ్లి కాకుండానే బిడ్డకు జన్మనివ్వడం ఇలా తరచూ వార్తల్లోనే నిలుస్తూ వస్తుంది వచ్చింది ఇలియానా. ఇటీవలే తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇండస్ట్రీలో తనకు రావలసిన గుర్తింపు రాలేదని.. అందుకు కారణం కూడా తెలియదు అంటూ హీరోయిన్ ఇలియానా అన్నారు.



# నిప్పుల వాన!



దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా వేడిగాలులతో పాటు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. భానుడి చండ్ర నిప్పులకు గత రికార్డులు సైతం బద్దలవుతున్నాయి. ఇప్పటికే 1921 తర్వాత అంటే 103 ఏళ్ల తర్వాత ఏప్రిల్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు (44 డిగ్రీలు) నమోదయ్యాయి. ఈ మధ్యకాలంలో ఎన్నడూ ఏప్రిల్ నెలలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవలేదు. అయితే, మే నెలలోనూ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగానే నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

ఈశాన్య, వాయువ్య, మధ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా మిగతా అన్నీ ప్రాంతాల్లోనూ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని పేర్కొంది. దక్షిణ రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, విదర్భ, మరత్వాడా, గుజరాత్‌లలో మే నెలలో ఐదు నుంచి ఎనిమిది రోజుల వరకు వడగాలులు కొనసాగుతాయని అంచనా వేసింది. తూర్పు, ఈశాన్య భారతదేశంలో ఏప్రిల్‌లో సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత (22 డిగ్రీల సెల్సియస్) 1901 తర్వాత అత్యధికంగా నమోదయిందని వాతావరణ శాఖ తెలిపింది. తుఫానులు సగటు కంటే తక్కువగా ఉండడమే ఇందుకు కారణమని పేర్కొంది. దక్షిణ ద్వీపకల్ప భారతంలో ఏప్రిల్‌లో సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత (31 డిగ్రీల సెల్సియస్) 1901 నుంచి రెండోసారి అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సందర్భంగా ఐఎండీ చీఫ్ మృతుంజయ్ మహాపాత్ర మాట్లాడుతూ దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో 1980 నుంచి సాధారణ గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. 2016 తర్వాత ఈ ఏప్రిల్‌లో ఒడిశాలో అత్యధికంగా వడగాలులు (16 రోజులు) రికార్డయ్యాయి.

**తెలంగాణలో నిప్పుల వాన..!**

తెలంగాణలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం నుంచే ఎండలు మండుతుండడంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఎండలకు తోడు వడగాలులు వీస్తుండడంతో ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా జైనాలో 46.2, నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో 46.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

అల్లీపూర్ (జగిత్యాల) 46.1, కొత్తగట్టు (కరీంనగర్) 46, కోల్వాయి (జగిత్యాల) 46, వీణవంక 46, దూల్‌మిట్ట (సిద్దిపేట) 45.9, వెల్గటూరు (జగిత్యాల) 45.9, తెల్దేవరపల్లె 45.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ వివరించింది. ఇదిలా ఉండగా.. రాగల ఐదురోజుల పాటు రాష్ట్రంలో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 2న కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో దీర్ఘకాల వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. 3న నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక వడగాలులు వీస్తాయని పేర్కొంది. 4న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# రైతుబంధు సొమ్ము వెనక్కి

-మొదటి పేజి తరువాయి

పూర్తిస్థాయిలో రైతుబంధు సొమ్ము అందలేదన్న ఆరోపణలు ఉన్నాయి. రైతుబంధు సొమ్ము వెనక్కి వచ్చినట్టు లెక్కలు తీసిన వ్యవసాయశాఖ అధికారులు, వాటిని ఇంకా పూర్తిస్థాయిలో సరిదిద్దలేదు. తిరిగి రైతుబంధు చెల్లింపులు చేయకపోవడంపైనా విమర్శలు ఉన్నాయి.

**అధికారుల తప్పుల వల్లే ఈ పరిస్థితి...**

' వ్యవసాయశాఖ అధికారుల తప్పుల వల్లే ఈ పరిస్థితి నెలకొందన్న ఆరోపణలు ఉన్నాయి.

ఇంటిపేర్లు, రైతుల పేర్లు తప్పుగా రాయడం, బ్యాంకు ఖాతాల నంబర్లు సరిచూసుకోకుండా నంబర్లలో తప్పులు దొర్లడం వంటి కారణాల వల్ల రైతుల ఖాతాలకు వేసిన డబ్బులు వెనక్కి వస్తున్నాయి.

ఒక్క అక్షరం తప్పుగా వచ్చినా కూడా బ్యాంకులు తిరిగి వెనక్కి వేస్తున్నాయి.

కొందరు రైతుల బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ కావడం, ఖాతాదారులు డిఫాల్టర్‌గా మారడం, కొందరి ఖాతాలు క్లోజ్ అవ్వడం, రుణాలు రెన్యువల్ చేసుకోవడంతో పాత ఖాతాలు పోయి కొత్త ఖాతాలు రావడం, పాత ఖాతాల వివరాలే వ్యవసాయశాఖ వద్ద ఉండటం తదితర కారణాలు కూడా రైతుబంధు సొమ్ము తిరిగి వెనక్కి రావడానికి కారణంగా ఉంటుందని ఒక వ్యవసాయ ఉన్నతాధికారి తెలిపారు.

' వ్యవసాయశాఖకు రైతులు ఫిర్యాదు చేస్తున్నా, పూర్తిస్థాయిలో స్పందించడం లేదన్న విమర్శలొస్తున్నాయి.

' సాంకేతిక సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

' బ్యాంకులతో వ్యవసాయ శాఖ సమన్వయం చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**యాసంగిలో ఐదెకరాలకే రైతుబంధు పరిమితం...**

రైతుభరోసా పథకం వచ్చే వానాకాలం నుంచి ప్రారంభిస్తామని, అప్పటివరకు గత రైతుబంధు మార్గదర్శకాలనే అమలు చేస్తామని కాంగ్రెస్ సర్కారు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. రైతుబంధు మార్గదర్శకాల ప్రకారం భూమి విస్తీర్ణంతో సంబంధం లేకుండా రైతులందరికీ రైతుబంధు సొమ్ము వేయాలి. కానీ ఇప్పటివరకు ఐదు ఎకరాలున్న రైతులకు మాత్రమే రైతుబంధు సొమ్ము అందజేసినట్టు వ్యవసాయశాఖ వర్గాలు చెబుతున్నాయి. కాగా, కొందరు రైతులు మాత్రం ఐదెకరాల వరకే ఉన్నా తమకు అందలేదంటున్నారు. దీనిపై కొంత గందరగోళం నెలకొంది. గత వానాకాలం సీజన్ లెక్కల ప్రకారం రైతుబంధు సొమ్ము తీసుకున్న రైతులు 68.99 లక్షలు ఉన్నారు. ఈ యాసంగి సీజన్‌లోనూ అంతే మంది రైతులకు సొమ్ము విడుదల చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొంది. ఆ ప్రకారం 1.52 కోట్ల ఎకరాలకు రూ. 7,625 కోట్లు విడుదల చేయాలి. ఇప్పటివరకు ఐదెకరాల వరకున్న రైతులకు మాత్రమే రూ. 5,202 కోట్ల రైతుబంధు సాయం అందిందని వ్యవసాయ వర్గాలు తెలిపాయి.

# పోలీసు నోటీసులకు సీఎం రేవంత్ రిప్లై

**ఢిల్లీ:** తనపై కేసులు పెట్టడానికి తెలంగాణలో పోలీసులు లేరా? ఢిల్లీ పోలీసులు అయితే కేంద్రం అధీనంలో ఉంటారు కాబట్టి అక్కడి పోలీసులకు కంప్లైంట్ ఇచ్చి నోటీసులు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా ఫేక్ వీడియోపై ఆయన బుధవారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ... బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని హెచ్చరించారు. ఇండియా కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బలహీనవర్గాలకు అండగా ఉండేది ఇండియా కూటమి మాత్రమే అన్నారు. ఎన్నికల ప్రచారంలో తనను అడ్డుకోవాలని బీజేపీ చూస్తోందన్నారు. రిజర్వేషన్లపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలనువక్రీకరించారని, ఫేక్ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేశారనే ఆరోపణలతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. తాజాగా ఆ నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి తరఫున న్యాయవాది సౌమ్య గుప్త వివరణ ఇచ్చారు.

"కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫేక్ వీడియో షేర్ చేయడానికి నాకు సంబంధం లేదు. ఐఎన్‌సి తెలంగాణ ట్విటర్ ఖాతాకి నేను ఓనర్ కాదు. ఆ ఖాతాను నేను నిర్వహించడం లేదు. నేను కేవలం రెండు ట్విటర్ ఖాతాలను (సీఎంఓ తెలంగాణా, నా వ్యక్తిగత ఖాతా) మాత్రమే వినియోగిస్తున్నాను" అని న్యాయవాది సౌమ్య గుప్త ద్వారా ఢిల్లీ పోలీసులకు రేవంత్‌రెడ్డి సమాధానం పంపారు. రేవంత్ రెడ్డి సమాధానాన్ని ఢిల్లీ పోలీసులకు ఆయన తరపు న్యాయవాది సౌమ్య గుప్త అందజేసినట్లు తెలిపారు.

మరోవైపు.. ఢిల్లీ పోలీసులు కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ గీతా ఫోన్ సీజ్ చేశారు. తెలంగాణలోని



సికింద్రాబాద్ శాంతినగర్‌కు చెందిన గీతకి ఢిల్లీ పోలీసులు సీఆర్‌పీసీ 41ఏ నోటీసు ఇచ్చారు. ఈ నెల 5వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసులు పంపారు.

తెలంగాణలో ఇటీవల ఓ సభలో పాల్గొని అమిత్ షా ప్రసంగిస్తూ.. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగవిరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు చెందిన ఆ హక్కులను వారికే కల్పిస్తామని చెప్పారు. అమిత్ షా మాటలను కొంతమంది వక్రీకరించారు. రిజర్వేషన్లు అన్నింటినీ పూర్తిగా రద్దు చేస్తామని అమిత్ షా అన్నట్లుగా వీడియోను ఎడిట్ చేశారని బీజేపీ ఆరోపణలు చేసింది.

మరోవైపు.. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ ఓ ప్రచార సభలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఆరోపించారు. అమిత్ షా వీడియోను వక్రీకరించి సోషల్ మీడియాలో వైరల్ చేశారని బీజేపీ ఇచ్చిన ఫిర్యాదుతో ఢిల్లీ పోలీసు కేసు నమోదు చేసుకోని సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మరికొందరికి వివరణ ఇవ్వాలని నోటీసులు పంపారు.

**ఇది నాపై దాడి మాత్రమే కాదు....**

రాజ్యాంగాన్ని మార్చాలా? వద్దా? అనేదే ఈ ఎన్నికల్లో చర్చనీయాంశమన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని... రిజర్వేషన్లు తొలగించాలనేది బీజేపీ నిర్ణయమని ఆరోపించారు. తనకు నోటీసులు ఇవ్వడం అంటే తనపై దాడిగా భావించడం లేదన్నారు. ఇది తెలంగాణపై, దళితులు, గిరిజనులపై దాడి అన్నారు. ప్రశ్నిస్తే లోపల వేస్తానని అమిత్ షా అంటున్నారని... ఇలాంటి సమయంలో మీరు ఎటువైపు నిలబడతారో ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు. రిజర్వేషన్లపై ఏం మాట్లాడాలో... ఏం చెప్పాలో కిషన్ రెడ్డికి అర్థం కావడం లేదన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ నాడు దేశాన్ని ఆక్రమించినట్లు, ఇప్పుడు అంబానీ, అదానీలు బయలుదేరారని ఆరోపించారు. వారిద్దరికి మోదీ అండగా నిలిచారన్నారు. కేంద్రంలో 30 లక్షల ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం నవరత్న కంపెనీలను అమ్మేసిందని... దాంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అని ఎద్దేవా చేశారు. ఆయన సీఎం అయ్యాక తన సామాజికవర్గాన్ని బీసీలలో కలిపారన్నారు. అందుకే ఆయనకు బీసీలపై ప్రేమ లేదన్నారు.

# కేసీఆర్ కార్మిక పక్షపాతి.. కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక పక్షపాతి అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులకు అండగా నిలిచినట్టే.. భవిష్యత్‌లోనూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిరుద్యోగులను కేసీఆర్ మంచిగా చూసుకున్నాడు. 20,455 వీఆర్‌ఏలను క్రమబద్ధీకరించాం. 25 వేల ఔట్ సోర్సింగ్ విద్యుత్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాం. 5 వేల మంది పీపీఎస్ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని అమలు చేసింది కేసీఆర్. 3,974 మంది సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా నియమించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశారు. సింగరేణి లాభాల్లో 20 శాతం వాటా కార్మికులకు ఉండేది. కానీ కేసీఆర్ వచ్చిన తర్వాత లాభాల్లో 32 శాతం వాటా ఇచ్చారు. అంతేకాకుండా అంగన్‌వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు, సెర్ప్ ఉద్యోగులకు, జీహెచ్ఎంసీలో పారిశుద్ధ్య కార్మికులకు కేసీఆర్ జీతాలు పెంచారని కేటీఆర్ గుర్తు చేశారు. ఇదే మోదీ రైతుల ఆదాయం డబుల్ చేస్తాన్నాడు. కానీ చేయలేదు. ప్రపంచ కుబేరుల జాబితాలో 2014లో 609వ స్థానంలో ఉన్న అదానీ ఇప్పుడు 2వ స్థానానికి ఎగబాకిండు. ఆయన సంపద లక్షల రెట్లు పెరిగింది. దీనికి కారణం మోదీనే. కార్పొరేట్లను పట్టించుకున్నడు కానీ కార్మికులకు మోదీ, ఆయన ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఏం చేశారో చెప్పే దమ్ము కూడా ఆ నేతలకు లేదు. గట్టిగా మాట్లాడితే జై శ్రీరాం అంటరు. దేవుడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం తగదు. శ్రీరాముడు అందరివాడు. లంగలకు, దొంగలకుఓట్లు వేయమని శ్రీరాముడు చెప్పలేదు. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ప్రజల తరపున పోరాటం చేస్తాం. ఎంపీ ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించాం. ఈ ఎన్నికల్లో 12 సీట్లు గెలిపిస్తే రాబోయే సంవత్సర కాలంలో తెలంగాణ రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారని, మళ్లీ తెలంగాణలో గులాబీ జెండా ఎగరబోతదని కేటీఆర్ అన్నారు.

## కేసీఆర్‌కు ఈసీ షాక్...

-మొదటి పేజి తరువాయి



ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేయడంతో ఎన్నికల సంఘం స్పందించింది. ఈ నిర్ణయంతో బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు అంటే ఎల్లుండి రాత్రి 8 గంటల వరకు ఆయన ప్రచారంపై నిషేధం వర్తిస్తుంది దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు కేసీఆర్ ప్రసంగంపై ఈసీకి ఫిర్యాదు చేశారు. ఈ ప్రసంగానికి సంబంధించిన వీడియో, ఆడియో క్లిప్‌లను ఈసీకి అందజేశారు. ఆధారాలన్నింటినీ పరిశీలించిన ఎన్నికల కమిషన్.. కేసీఆర్ ప్రచార కార్యక్రమాలకు బ్యాన్ విధించింది. 48 గంటల పాటు ప్రచారం చేయడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేసింది. ఇవాళ రాత్రి 8.00 గంటల నుంచి 48 గంటల పాటు కేసీఆర్ ప్రచార కార్యక్రమాలపై నిషేధం విధించింది ఈసీ.

## కాంగ్రెస్ కార్యకర్తల కోసం నా ప్రాణాలైన ఇస్తా.



-మొదటి పేజి తరువాయి

తెలిపారు. నీటి కరువుకు కారణం బీఆర్ఎస్ పార్టీనే అని ఆరోపించారు. 2004లో 33 కిలోమీటర్ల ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తే కేసీఆర్ ఆ ప్రాజెక్టును పక్కన పెట్టేశారని విమర్శించారు. మూడేళ్లలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో రెండు వందల ఎకరాల్లో పది వేల ఇల్లు కడుతామన్నారు. కేటీఆర్, కేసీఆర్ మానసిక పరిస్థితి దిగజారి పోయిందని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసిలో వేసినట్టే అని అన్నారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతుందని, రాహుల్ ప్రధాని అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఆగష్టు పదిహేనులోపు రైతు రుణమాఫీ చేయకపోతే దేనికైనా సిద్ధమే అని సవాల్ విసిరారు. అగ్గిపెట్టె రావు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## మాలో తెలంగాణ పౌరుషం ఉంది..

-మొదటి పేజి తరువాయి

పెట్టినోళ్ళను అధికారంలో లేకుండా చేశాం. ఒక ప్రధానిగా నరేంద్ర మోదీ కనబడితే నమస్కరిస్తా. గుజరాత్ వాడిగా తెలంగాణకు వస్తున్నాడు. తెలంగాణకు వచ్చిన వాటిని రద్దు చేసిన వ్యక్తి మోదీ. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటే రిజర్వేషన్ రద్దు చేయడమేనా? మెట్రో రైలుకి అనుమతులు ఇవ్వాలని అడిగితే స్పందనలేదు. నీటి కేటాయింపులు అడిగితే స్పందించలేదు. తెలంగాణ ఏర్పాటును అగౌరపరిచిన వ్యక్తి నరేంద్ర మోదీ. ఆయన తన స్థాయిని మరచి ప్రవర్తిస్తున్నాడు. దళితులు,గిరిజనులు ఇంకా చితికి పోవాలా. గుజరాత్ నురిచి వచ్చి తెలంగాణలో పెత్తనం ఏంటి? గుజరాత్ అహంకారానికి, తెలంగాణ అత్మగౌరవానికి జరుగుతున్న పోరాటం.మనకి విభేదాలు ఉన్న ఊరుకానొడు వస్తే తరిమికొట్టాలి. రేవంత్ రెడ్డిని జైలులో వెయడానికేనా ప్రధాన మంత్రి ఉద్దేశమా. తెలంగాణ పౌరుషం మాలో ఉంది...భయపడేది లేదు. నిజాం,రజాకార్లకు పట్టిన గతే బిజెపికి పట్టింది. పదవులకే వన్నె తెచ్చిన వ్యక్తి జీవన్ రెడ్డి. పదవులను అడ్డం పెట్టుకొని జీవన్ రెడ్డి ఎప్పుడూ అక్రమంగా సంపాదించలేదు. నిజామాబాదు ప్రాంతం వారికి అండగా నిలబడడానికే జీవన్ రెడ్డి ఇక్కడి నుంచి పోటి చేస్తున్నారు. కొడంగల్ ఓటమి నాకు లాభం తెస్తే, జీవన్ రెడ్డికి జగిత్యాల ఓటమి లాభం చేకూర్చుంది' అని రేవంత్ పేర్కొన్నారు. రాజ్యాంగం రద్దుకు బీజేపీ చేస్తున్న కుట్రను సాయంత్రం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడిస్తానని తెలిపారు.

## మారిన సమీకరణలు.. కోట ఎవరిదో?

**ఎమ్మెల్యేలందరూ కాంగ్రెస్ వారే**

**సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్న కాంగ్రెస్**

**హ్యాట్రిక్ కోసం గులాబీ పార్టీ ప్రయత్నం**

**బోణీ కొట్టేందుకు కమలం కసరత్తు**

**మహబూబాబాద్‌పై ఎవరి ధీమా వారిదే**

**భద్రాచలం :** మానుకోటలో రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎసలు మహబూబాబాద్ సీటును ఎలాగైనా తమ ఖాతాలో వేసుకోవాలని గట్టిగా పోరాడుతున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరింటిని కాంగ్రెస్ దక్కించుకుంది. భద్రాచలంలో మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయం సాధించారు. అయితే ఆయన కూడా ఇటీవల కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో రాజకీయ సమీకరణలు మారిపోయాయి. తన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ పార్టీ శతవిధాల పోరాడుతుండగా ఒక్కసారి కూడా విజయం సాధించని బీజేపీ ఈ ఎన్నికల్లో గెలిచి బోణీ కొట్టాలని భావిస్తోంది. ఇది ఎస్టీ రిజర్వుడు స్థానం. 2009లో ఆవిర్భవించగా తొలిసారి కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన పోరిక బలరాం నాయక్ 68,795 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించగా కేంద్రంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2014లో రెండోసారి జరిగిన ఎన్నికల్లో ఆయనకు 2,85,577 ఓట్లు వచ్చినప్పటికీ పరాజయం పాలయ్యారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున మూడోసారి పోటీచేయగా 3,15,446 ఓట్లు పోలైనప్పటికీ ఓడిపోయారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి రావడంతో ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం సాధించి తీరాలని ఆ పార్టీ నాయకులు వ్యూహాలు రచిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వారే ఉండటం తమకు కలిసి వచ్చే అంశంగా ఆ పార్టీ నాయకత్వం భావిస్తోంది. అలాగే అన్ని సెగ్మెంట్ల పరిధిలో వివిధ కారణాలతో పార్టీని వీడిన నాయకులతోపాటు బీఆర్ఎసలో ప్రభావం చూపే నాయకులు హస్తం గూటికి చేరేలా చర్యలు చేపట్టారు. ఈ విషయంలో ఇప్పటికే సత్ఫలితాలు సాధించామని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, బీఆర్ఎస్ పాలనలో అధికార, నిధుల దుర్వినియోగంపై విస్తృతంగా ప్రచారం చేస్తే బలరాం విజయం నల్లేరుపై నడకేనని ఆ పార్టీ విశ్వసిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నియోజకవర్గ బాధ్యుడిగా వ్యవహరిస్తున్న తుమ్మల నాగేశ్వరరావుల వ్యూహరచనతోపాటు రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రజాపాలన సాగుతోందని, ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించలని గులాబీ పార్టీ నేతలు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి అజ్మీరా సీతారాం నాయక్, మాలోతు కవితలు విజయం సాధించారు. ఈ క్రమంలో సిట్టింగ్ ఎంపీ మాలోతు కవితను మరోసారి బరిలో నిలపడంతో ఎలాగైనా హ్యాట్రిక్ నమోదు చేయాలని ఆ పార్టీ నాయకులు గట్టిగా కృషి చేస్తున్నారు. 2014లో టీఆర్ఎస్ అభ్యర్థి సీతారాం నాయక్ 34,992 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 2019లో 1,46,663 ఓట్ల ఆధిక్యంతో మాలోతు కవిత విజేతగా నిలిచారు. మానుకోట పరిధిలోని భద్రాచలం అసెంబ్లీ స్థానంలో మొన్నటి ఎన్నికల్లో తమ పార్టీ నుంచి గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇటీవల కాంగ్రెసలో చేరడంతో ఆ పార్టీ నాయకులు కొంత నిరుత్సాహానికి గురయ్యారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.